ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౪. { యువనామసంవత్సరము. జ్యేష్ఠాషాఢమాసములు. } సంచిక ౨.

పోతనస్తుతి.

కవితాకోకిల—రావిపాటి లక్ష్మీనారాయణగారు- గురజాల.

సీ. కమనీయకనకాబ్జగత భృంగరుతి ముత్తాభ్రంకషామరనదీస్వనముకంటె
బాలామ్రనవపల్లవంబులఁ దిని పాడు శారికాపంచమస్వరముకంటె
హస్తవీణాధ్వని కనుగుణంబుగ మ్రోయు వాణిమంజీరరవంబుకంటెఁ
బద్మజోదరదివ్యపాదాంబుజాసక్తనారదమధురగానంబుకంటె
హృద్యమై పామరులకైన నింపొనర్చు, శబ్దవైచిత్రములఁ గల్గి సరళశైలి
శ్రీమదాంధ్రభాగవతంబు చెప్పితౌర, పూతచారిత్ర ! బమ్మెర పోతరాజ.
సీ. కొండప్రక్కలనుండి ఘోరవేగముతో దుముకుసెలయేళ్ళ చప్పుళ్ళకంటె
విద్యుత్ద్యుతులు ప్రతిబింబింపఁ బురివిప్పి క్రీడసేసెడునెమ్మికేకకంటెఁ
దనయులు శైశవదశనుఁ దెలియక కుల్కుచుఁ బల్కు చిలుకపలుకులకంటెఁ
గమ్రతటాకభంగమ్ములం దూఁగెడు పక్షుల కలకలధ్వనులకంటె
హృద్యమై,సులభమధురమృదుపదముల,భావగర్భితముగను స్వాభావికముగ
శ్రీమదాంధ్రభాగవతంబు సెప్పితౌర, పూతచారిత్ర బమ్మెరపోతరాజ.
సీ. తాటాకు వహియింపఁ దగునీభుజముల నేగతినాఁగలి వహింపఁగలిగితయ్య
గంటంబు పట్టంగఁ గలనీకరముల నేగతిఁ బగ్గములఁ బట్టఁగలిగితయ్య

కవితతి శాసింపఁగలవాణిచేత నేఁగతి నెడ్ల నదలింపఁగలిగితయ్య
యూహా ప్రపంచాన నుండు నీవెట్లు కంచెలవెంటఁ గ్రుమ్మరఁగలిగితయ్య
భక్తిరసము నీవాగ్విచి శక్తివలన, భంగమంది పొంగుచు హర్ష బాష్పరూప
మొంది భక్తులఁదోఁగించు చుండుఁగాదె, పూతచారిత్ర బమ్మెరపోతరాజ.

సీ. ఈపూఁటకే గ్రాస మిసుమంత లేదు పిల్లలకైన నని సతిపలుకుచుండ
నార్ద్రివచ్చెరు పరమాత్మ వర్షంబు లేదాయెనే యని దిగు లలముచుండఁ
గన్నకొడుకుకోరు కాయలఁగొనఁగ లేమిని లేమికై మది మిడుకుచుండ
నరకృతివైముఖ్యవరదీక్షతో మహాదారిద్ర్యమెంతయుఁ బోరుచుండ
నెట్టువ్రాయంగఁజాలితి విట్టికవిత ?, నెన్నికష్టంబులను నైన నెదురుకొనుచు
దీక్షతోఁ బనిసేయుటే ధీరగుణము, పూతచారిత్ర బమ్మెరపోతరాజ.

సీ. రాసలీలాభివర్ణన నీభరతశాస్త్రపాటవజ్ఞానంబు బయలుపఱచు
నద్వితీయము ద్వితీయస్కంధ మది నీకు వేదాంతవిద్యను వెల్లడించు
సత్యభామాయుద్ధసంఘటనల్ నీకు కల్పనాచాతురీగరిమఁ దెల్పు
మఱియు సప్తమదశమస్కంధములు నీకు సహజకవితను నిశ్శంకఁజాటుఁ
జదువఁజదువఁగా మఱిమఱి చదువ బుద్ధి,పుట్టు; నాఁకలిదప్పులు పుట్టఁబోవు
ఎన్నియో గంట లెట్టులో యిట్టె పోవుఁ, బూతచారిత్ర బమ్మెరపోతరాజ.

గ్రామ్యవాదవిమర్శనము.

—: జయంతి రామయ్యపంతులుగారు, బి.ఏ., బి.ఎల్. :—

గ్రంథములయందు నేఁటివఱకు నుపయోగింపఁబడుచున్న సలక్షణాంధ్రభాష కడుఁ బ్రాచీన మగుటచే నేఁటియాంధ్రులకు దురవగాహముగా నున్నదనియును, నాభాషను విడిచిపెట్టి యక్షరాస్యు లగు నాంధ్రులు పరస్పరసంభాషణమునందు వాడుచున్న వ్యావహారికభాషయందే యిఁక ముందు గ్రంథములను రచియింపవలయు ననియు, నట్లు చేసినఁగాని గ్రంథములు సామాన్యజనులకు సుబోధములుగా నుండ వనియు నొకవాద మిటీవలఁ బుట్టినది. ఈవాదము నవలంబించువా రంగీకరించెడి వ్యావహారికభాష వ్యాకరణశాస్త్రదృష్టిచే గ్రామ్య మగును గాన నీవాదము గ్రామ్యవాద మననొప్పు.

ఈవాద మించుమించుగా నిరువదియైదుసంవత్సరముల క్రిందటఁ బుట్టినది. తొలుత నీవాదమును బ్రతిపాదించినవారిలో విశాఖపట్టణవాస్తవ్యు లగు పి. టి. శ్రీనివాసయ్యంగారును, విజయనగరనివాసులయిన గురుజాడ అప్పారావుగారును, పర్లాకిమిడిలోనుండు గిడుగు వేంకటరామమూర్తిగారును ముఖ్యులుగా నుండిరి. వీరిలో రామమూర్తిగారు నేఁడుగూడ నీవాదమును వ్యాపింపఁజేయుటకై యత్నము చేయుచునే యున్నారు. తక్కిన యిద్దఱును దివంగతులయినారు. ఈనూతనవాదు లల్పసంఖ్యాకు లయ్యు నప్పుడు పాఠశాలాపరీక్షాధికారి (Inspector of Schools) గా నుండిన యేట్సు (Mr. Yates) మహాశయుని సాహాయ్యమును సంపాదించి వ్యావహారికాంధ్రభాష కాధునికాంధ్ర మని పేరుపెట్టి యది యాధునికాంగ్లభాషవంటి దని విద్యాశాఖాధికారి (Director of Public Instruction) గారికి నచ్చఁజెప్పి మాధ్యమికపాఠశాలోత్తమపరీక్ష (Secondary School Leaving Certificate Examination) కుఁ బోవు విద్యార్థు లాంధ్రభాషావ్యాసములు గ్రాంథికభాషలోఁగాని యాధునికభాషలోఁగాని రచియింపవచ్చు ననియుత్తరువును జేయించిరి. ఈయుత్తరువు పుట్టినవార్త క్రమక్రమముగా నాంధ్రలోకమున వ్యాపించి యాందోళనమును గలుగఁజేసినది. భాషాభిమాను లెల్లరు నాంధ్రసాహిత్యపరిషత్తును బురస్కరించుకొని బహువిధములఁ బ్రతిఘటింపఁ దుద కాయుత్తరువు రద్దయినది. ఈకాలమందే మదరాసు

విశ్వకళాపరిషత్తువారు (Madras University) పరిషత్పరీక్షలకు వచ్చు విద్యార్థులు వ్యాసము లెట్టి భాషలో రచియింపవలయు నను విషయమును నిర్ణయించుట కొకవిద్వత్సంఘము నేర్పఱిచిరి. ఆసంఘములో గ్రాంథికవాదులు గ్రామ్యవాదులును గూడ నుండిరి. తుద కాసంఘమువారియభిప్రాయము ననుసరించి వ్యాసరచనము గ్రాంథికభాషలోనే చేయువలయు నని విశ్వకళాపరిషత్తువారును దీర్మానించిరి. ఈవిధముగా రెండుచోటులయందును గ్రామ్యవాదము నిరాకృతమై గ్రాంథికవాదమే నిలిచినది.

కాని యిటీవల మద్రాసు విశ్వకళాపరిషత్తులోనేమి యాంధ్రవిశ్వకళాపరిషత్తులోనేమి గ్రామ్యవాదులుకొందఱు పరీక్షకులుగాను బఠనీయగ్రంథనిర్ణాయకులుగాను బ్రవేశించుచుండుటచే నీవాదము తిరిగి తలయెత్తుట కవకాశము కలుగునేమో యని యనుమానింపఁ దగి యున్నది. ఇంతియకాక భావకవు లనుపేర నిప్పుడు బయలుదేఱుచున్న నూతనకవితాప్రవర్తకులలోఁ గొంద ఱీగ్రామ్యభాషనే వాడుచున్నారు. ఈరెండువాదములలోను జేరక తటస్థముగా నున్నవారిలో గ్రాంథికగ్రామ్యభాషలకుఁ గలభేద మెట్టిదో తెలియనివారు కొంద ఱుండవచ్చును. కావున నీరెండుభాషల స్వరూపమును వానికిఁ గల భేదమును వివరింపవలసి యున్నది.

ముందుగా భాష యనఁగా నేమిటి యనువిషయ మాలోచింతము. భాష యనఁగా మనుజులు తమతమభావముల నితరులకుఁ దెలుపుటకు ముఖ్యసాధన మని చెప్పనొప్పును. వివిక్తదేశమం దొక్కఁడే నరుఁ డుండినచో వానికి భాషతోఁ బనిలేదు; కాని, పలువురు మనుష్యు లొక్కచోట సంఘముగాఁగూడి యున్నప్పుడు పరస్పరభావప్రకటన మావశ్యకమగును. అట్టి ప్రకటనమునకుఁ దగిన సర్వజనసామాన్యసాధన మొకటి యుండవలయును. అట్టిసాధనము కాలక్రమమున బయలుదేఱును. కొంతవఱకు జనుల ముఖవికారములే వారిభావములఁ దెల్పును. ఇదియు నొకవిధ మయినభాష యని చెప్పవచ్చును. కాని, యీభాషకు వ్యాప్తి మిక్కిలి సంకుచిత మైనది. జనుల తాత్కాలికానందదుఃఖములుమాత్రము స్థూలరూపముగా ముఖవికారముల వలనఁ దెలియును గాని యాభావములసూక్ష్మాంశములనుగాని యితరభావములనుగాని వ్యక్తపఱుచుట కాభాష చాలదు. కరచరణాద్యవయవవిక్షేప మంతకంటె మేలు. దీని మూలమునఁ బెక్కుభావములు వ్యక్తపఱుపవచ్చును. మూఁగవాండ్రభాషయిదియే.

భాషాస్వరూపము.

అభినయశాస్త్రమునకు మూలముకూడ నిదియే. ఇదియైనను సమగ్రము కాదు. సూక్ష్మభావముల వ్యక్తపఱుచుట కిది చాలదు. మిక్కిలి సమీపమం దున్నవారితోఁడను మాత్రమే సంజ్ఞలతో మాటలాడుట కనువగును. జనులబుద్ధి వికసించిన కొలఁది నీభాష చాలక వాగ్రూపక మగుభాష యుత్పన్నమై క్రమక్రముగా వృద్ధినొందినది. సర్వభావములను సూక్ష్మాంశములతోఁ గూడ నీభాషామూలముగా వ్యక్తపఱుపవచ్చును. కాని, యుచ్చరింపఁబడినతోడనే మాటలు నశించును. వానియర్థము వాసనారూపముగ విన్నవారి మనస్సుల నంటి యుండును. కాలాంతరమం దీయర్థమును స్మరించుకొనవలసివచ్చినపుడు స్మృతి దుర్బలమైనచో నాయర్థ మున్నది యున్నట్లుగాఁ దలంపునకు రాదు. ఈలోపమును నివారించుటకును దూరదేశమునం దున్నవారికిఁ గూడ భావములఁ దెలుపుటకును లిపి

లిపి. కల్పింపఁబడినది. మానవసంఘములు ప్రబలి వారియూహలు, బుద్ధిబలము, వ్యవహారములు హెచ్చినకొలంది లిపి యావశ్యక మగును. ఈలిపి తొలుత నుత్తరప్రత్యుత్తరములు, పద్దులు, లెక్కలు మొదలగు చిన్నచిన్న పనుల కుపయోగింపఁబడి క్రమక్రమముగా గ్రంథరచన కుపయోగించును. విడిపద్యములు, చిన్నచిన్న కావ్యములు, లిఖితములుగాక కేవలవాగ్రూపమున నుండవచ్చును, గాని, కావ్యములు ఖిలము గాకుండ శాశ్వతముగా నుండవలయు నన్నచో వానిని లిఖించి యుంపవలయును. కనుక నే వాఙ్మయము గలభాష లన్నింటిలోను లిపి యుండుట చూచుచున్నారము. కోదు (కుయి) సవర మొదలగు నాటవికభాషలకు లిపి లేదు. దక్షిణకర్ణాటమండలమందు వాడుకలో నున్న తులుభాష యాటవికభాష కాకున్నను దానిలోఁ గూడ లిపి లేదు. ఈభాషలలో వాఙ్మయమును లేదు. లిపి లేని భాషలలో వాఙ్మయము పుట్టుటకుఁ గాని యభివృద్ధి నొందుటకుఁ గాని యవకాశ మంతగా నుండదు. లిపి సమగ్రముగా నుండవలయు నన్నచో వేలువేలు ధ్వనులకెల్ల వేలువేలుచిహ్నము లుండవలయును. ఒక్కధ్వనికిఁ బెక్కక్షరములు గాని పెక్కుధ్వనుల కొక్కటే యక్షరము గాని యున్నచో నాలిపి సంపూర్ణమైనది కాకపోవును. ఈపద్ధతినిబట్టిచూడ సంస్కృతలిపియుఁ దెనుఁగు లిపియు నించుమించుగా సంపూర్ణములే యనవచ్చును. ఆంగ్లేయద్రావిడభాషలలిపి యసమగ్రమని చెప్పకతప్పదు. కావుననే యీభాషలయందు వ్రాఁత యుచ్చారణానుసారముగా నుండుటకు వీలులేదు. కొన్నిశబ్దములలో వ్రాఁత యొకవిధముగను బలుకుబడి వేఱొక్కవిధముగను నుండును. తెనుఁగున నీవ్యత్యాస మంతగా లేదు.

వాఙ్మయావిర్భావము.

జనులలోఁ దెలివితేటలు వ్యవహారధర్మములు విద్యలు వికసించినకొలఁది వాఙ్మయము క్రమక్రమముగా నేర్పడును. అట్టి జనులకు వాఙ్మయము లేనిదే లోకవ్యవహారము చక్కగా నడువను. కావుననే నాగరికు లనుపేరుపొందిన జనులభాషలలో నెల్ల గ్రంథసంచయ ముండుట చూచుచున్నారము. లిపిగలభాష లన్నింటిలోఁ గొంచెమో యధికమో వాఙ్మయము గలదు.

భాషావికృతి :—కేవలవాగ్రూపభాషాస్వరూపము స్థిరముగా నుండక కాలానుసారముగా వికృతులను జెందుచుండును. ఒకపురుషుఁ డొకమాట నుచ్చరించిన వెంటనే యామాట నశించిపోవును. వేఱొకసారి యాతఁడే యామాటనే యుచ్చరింపవలసినపు డాయుచ్చారణము సరిగాఁ బూర్వమువలెనే రాదు. ప్రాజ్ఞులైనను సామాన్యవ్యవహారవిషయములలో నొకరితో నొకరు మాటలాడుకొనునప్పు డలసతచే వర్ణోచ్చారణము శిథిల మై శబ్దముల రూపము క్రమక్రమముగా మాఱుట యనుభవసిద్ధము. విద్యావిహీనులమాట వేఱె చెప్పనేల. ఈయలసతచేత శబ్దములలోవర్ణలోపవర్ణవ్యత్యాసములుగలిగి కొంతకాలమున కాశబ్దములు మాఱిపోవును. నదీప్రవాహములోఁ బడి కొట్టుకొని పోవురాలు క్రమక్రమముగా నఱిఁగిపోయి చిన్నవయినటులు శబ్దములును జనులనోళ్లఁబడి యఱిఁగిపోయి హ్రస్వరూపములఁ దాల్చును. ఇది సర్వదేశభాషాసమానధర్మము.

వికృతులు హెచ్చినకొలఁది భాషలో నంతర్భేదము లేర్పడి యొక్కొక్క ప్రదేశమందలిభాష యొక్కొక్కవిధముగా నుండును. వీనిని ప్రాదేశికభాష (diolects) లనవచ్చును. ప్రదేశభేదములను బట్టియే కాక జనులవిద్యాతారతమ్యమును బట్టియు వృత్తులను బట్టియుఁ గూడ భాషాభేదము లేర్పడును. ప్రతిభాషయందును నిట్టి భేదములు గలవు.

మన తెనుఁగుభాషలో గంజాముమండలములోని యేచ యొకవిధముగా నుండును. విశాఖపట్టణప్రాంతమందలియేచ దానికంటెఁ గొంతవిలక్షణము. గోదావరి కృష్ణామండలముల లోనిభాష యేకవిధ మని భావింపవచ్చును. గుంటూరు నెల్లూరుమండలములభాష వేఱు. కడప కర్నూలు మండలములభాష వీనియన్నింటికంటె విలక్షణము. కర్ణాటభాషాసంపర్కముచే బళ్లారిప్రాంతమందును మైసూరుదేశమునందును దెనుఁగు మాఱినది. ఆప్రకారమే చిత్తూరు మండలమందును నరవదేశమందును ద్రావిడభాషాసంపర్కముచేతఁ గొంత వికారము గలిగినది.

మఱియు- బ్రాహ్మణులు మొదలగు విద్యావంతులు మాటలాడు భాష వేఱు. విద్యాగంధములేని కేవల పామరజనులు మాటలాడు భాష వేఱు. వివిధములైన యేచలతో మాటలాడు జను లొక్క చోటఁ గూడి ప్రత్యక్షముగా మాటలాడుకొనునప్పు డొకరిమాట యొకరికిఁ దెలియకపోదుగాని లిఖితరూపముగా నున్నపు డొక ప్రదేశమువారియేచ వేఱొక ప్రదేశములో నుండువారికి స్పష్టము గాక నట్టుచు నుండును.

తద్భవశబ్దోత్పత్తిక్రమము :—ఏకభాషలోనిశబ్దములే యిట్లు మాఱుచుండ నొకభాషలోనిశబ్దములు వేఱొకభాషలోనికిఁ జేరునప్పు డు వానియుచ్చారణము మాఱు నని వేఱె చెప్ప నక్కఱ లేదు గదా! సంస్కృతశబ్దములు కొన్ని తెనుఁగులోనికి వచ్చినపు డవి మాఱి రూపాంతరముం దాల్చినవి. అట్టిశబ్దములకు వైకృతము లనియుఁ దద్భవము లనియుఁ బేరు. సాధారణముగా నీశబ్దములు తొలుతఁ బ్రాకృతభాషలలోఁ జేరి యందుఁ గొన్నిమార్పులను బొంది పిదపఁ దెనుఁగులోనికి వచ్చి మఱికొన్ని వికృతులను బొందినవి. సంస్కృతములో నున్న కొన్ని యక్షరములకు సరియైనయక్షరములు ప్రాకృతములందును దెనుఁగునందును లేకపోవుటచే నాశబ్దము లీభాషలోఁ జేరినయప్పుడు వాని యుచ్చారణము మాఱవలసివచ్చినది. పిదపఁ గొందఱుకవు లచ్చ తెనుఁగు గ్రంథములను రచియించుచుఁ బెక్కుసంస్కృతశబ్దములకు వికృతులు కల్పించి తమగ్రంథములయందు వాడిరి. ఆంధ్రమునఁ దద్భవశబ్దములు పుట్టినరీతి యిది.

తత్సమశబ్దములు:—మొదటినుండియు సంస్కృతభాషాపాండిత్యము గలవారె తెనుఁగుకవిత్వము చెప్పుచుండుటచేతను వారురచియించినగ్రంథములు బహుళముగా సంస్కృతగ్రంథముల కనువాదము లగుటచేతను భావప్రకటనమునకుఁ గేవల దేశ్య తద్భవపదములు చాలక యాకవు లనేకసంస్కృతపదముల నాంధ్రవిభక్తిప్రత్యయములఁ జేర్చుటతప్ప మఱియేమార్పును జేయకయే యున్నవి యున్నట్లు వాడిరి. అవియే తత్సమశబ్దములు. తెనుఁగువాఙ్మయమునం దీశబ్దము లత్యధికముగా నున్నవి.

గ్రాంథికభాషాస్వరూపము:—భాషకు లిపి యేర్పడిన పిమ్మట మార్పులు కొంతవఱకుఁ దగ్గును. వట్టినోటిమాటలు మాఱిపోవునంతగా వ్రాఁత కెక్కినమాటలు మాఱవు. లిఖితరూపము లగు పదములు వ్రాసినప్పు డెట్లుండునో కాలాంతరమునందు నట్లే యుండును. కాని యుచ్చారణానుసారముగా వ్రాయఁబడినశబ్ద

ముల రూపము లాయాకాలములయందలి యుచ్చారణ ననుసరించి మాఱుచునే యుండును. బహుజనసన్మానార్హ్హము లగుగ్రంథములు పుట్టినపిదప నాగ్రంథము లయందుఁ బ్రయుక్తమైనభాష తరువాతికవుల కాదర్శప్రాయ మగును. ఆభాషయే సలక్షణభాష యనియు నంతకంటె విలక్షణమైనభాష గ్రంథరచనకుఁ దగ దని యు భావింతురు. ఈసంప్రదాయము వాఙ్మయము గల సర్వభాషలయందును గలదు. అది యుక్తమే. జనులు వాఙ్మయమువలని ఫలమును సంపూర్ణముగాఁ బొందవలయు నన్న నాయాగ్రంథములు పుట్టినప్రదేశమందును, తత్కాలమందును మాత్రమే కాక ప్రదేశాంతరములయందును గాలాంతరమందును గల జనులు గూడఁ జదివి యర్థము చేసికొనఁ దగినట్టివిగా నుండవలయును. నియమితము స్థిరము నగుభాషయందు రచియింపఁబడినప్పుడే గ్రంథముల కట్టి యోగ్యత కలు గును. కావుననే వ్యావహారికభాష మాఱుచున్నను గ్రాంథికభాష నిలుకడఁ జెంది యుండుట చూచుచున్నారము. అట్లు కానిచో నించుమించుగా నెప్పటివాఙ్మయ మప్పుడే ఖిలమయి పోవలసివచ్చును.

ఇట్లనుటచే గ్రాంథికగ్రామ్యభాషల కన్యోన్యసంబంధము లే దని యూ హింపఁగూడదు. రెంటికి నొకవిధమైన సాహచర్యసంబంధము గలదు. వడఁబో సిన నిర్మలజలప్రవాహము వంటిది గ్రాంథికభాష. తత్తత్ప్రదేశములయందలి కల్మ షములతోఁ గూడినవాననీరు వచ్చి పడుచుండుటచేఁ గలుషమైననీటిజాలువంటిది గ్రామ్యభాష. ఈరెండు నొకటికొకటి యనతిదూరముననే ప్రవహించుచుండు టచే వీని కొకవిధమైన సాహచర్యసంబంధము గలదు. అప్పుడప్పుడు గ్రాంథికభా షలోని కొన్ని శబ్దములు, రూపములు, వాడుకభాషలోఁ జేరుటయు-వాడుకభా షలోని మాటలు కొంచెముగనో యధికముగనో సంస్కారముం బొంది గ్రాంథిక భాషలోఁ బ్రవేశించుటయుఁ గలదు. ఈభాషలు రెంటికి జన్మస్థాన మొక్కటియే యైనను వాని తదనంతరచరిత్రమును వర్తమానరూపములు భిన్నములు.

ఆంధ్రగ్రాంథికభాష ప్రథమావస్థ :—సర్వభాషాసామాన్య మగు నీచర్చ తెనుఁగున కెంతవఱకు సరిపోవునో చూతము. ఆంధ్రదేశమందు వాడుకభాష బహువిధములుగా నున్న దని చెప్పి యుంటిని. గ్రాంథికభాష ప్రవాహన్యాయ మున నేకాకారముగా నున్నది. మనకుఁ దెలిసినంతవఱకు నన్నయభట్టారకరచిత భారతభాగమే ప్రథమాంధ్రగ్రంథము. అంతకుఁ బూర్వము కవిత్వమే లే దని చెప్ప వలనుపడదు. మధ్యాక్కరపద్యములతో నున్న యుద్ధమల్లుని బెజవాడ

శాసనమును, తరువోజపద్యములతో నున్న గుణగవిజయాదిత్యునినాఁటి ధర్మవర శాసనమును లభించినవి. ఇట్టికవితలు మఱికొన్ని యుండిన నుండవచ్చును. భట్టారకుని కవిత్వము సర్వాంగసుందర మై సంస్కృతములో వాల్మీకిరామాయణము వలెఁ దెలుఁగులో నాదర్శప్రాయ మై యున్నది. భాషాలక్షణమే కాక ఛందోలక్షణముసైత మానాఁటికే స్థిరపడి యున్నది. ఇది యంతయు భట్టారకుఁడే కల్పించినాఁ డనుట సమంజసము కాదు. కృత్యాదియందు నన్నయభట్టారకుఁడే—

"సారమతిం గవీంద్రులు ప్రసన్నకథాకవితార్థయుక్తిలో నారసి మేలునాన్"

అని చెప్పుటచేత నాకాలమం దితరాంధ్రకవు లుండి రని తేలుచున్నది. వారందఱిలో భిన్నమై సర్వజనసంభావ్య మైన రీతి నుద్గ్రంథము రచించుటచే నన్నయ ప్రథమాంధ్రకవిగాఁ బరిగణింపఁబడుచున్నాఁడు. గ్రాంథికభాషాలక్షణమును నన్నయభట్టు కల్పించినాఁ డనుకొనుట యుచితము కాదు. ఆనాఁడు వేఁగీదేశరాజధాని యైన రాజమహేంద్రనగరప్రాంతమందు సలక్షణముగా గ్రహింపఁబడి యుండిన భాషనే యాకవి యనుసరించెను గాని తాను క్రొత్తభాషను సృజింపలేదు.

ప్రాచీనవ్యావహారికభాషాస్వరూపము:—ఈవ్యాసమున కనుబంధముగా నైదు ప్రాచీనశిలాశాసనములప్రతుల నిచ్చినాఁడను. వానిలో మొదటి మూఁడుశాసనములు గోదావరీ మండలములో ద్రాక్షారామగ్రామమందు శ్రీ భీమేశ్వరాలయములో నున్నవి. ఇవి యిదివఱలో South Indian Inscriptions Vol. IV అనుపుస్తకమందుఁ బ్రకటింపఁబడి యున్నవి. ఆపుస్తకములోని పాఠమునే భేదమేమియు లేకుండ ననుబంధములోఁ గనఁబఱిచినాఁడను. నాల్గవశాసనము నైదవ శాసనమును గుంటూరుమండలమున, తెనాలితాలూకా వలివేరుగ్రామమందు శ్రీ స్వయంభూదేవుని యాలయములో నున్నవి. మూలపాఠమును సరిగా నెత్తి వ్రాసినాఁడను. ఈశాసనము లన్నియు రాజరాజనరేంద్రునికాలమందుఁ బుట్టినవి యని యూహింపవచ్చును. వీనిలో వ్రాఁతతప్పు లనఁదగిన పదముల విడిచినచో నీశాసనములలోని భాషలక్షణ మించుమించుగా నన్నయభట్టారకుని భాషాలక్షణమునకు సరిపోవును. ఈసామ్యము రాజమహేంద్రవరమునకు సమీపదేశమందున్న మొదటిమూఁడుశాసనములయందుకంటెను నించుక దూరదేశమందున్న నాలుగైదుశాసనములందె యధికముగాఁ గనుపట్టుచున్నది. ఇది చిత్రము. అక్షరాస్యులగు జనులందఱు వచ్చి చదువుకొనుటకై యేర్పడిన గద్యశాసనము లాయాకాలములందు

వాడుకలోనున్న శిష్టవ్యవహారభాషయందే రచింపఁబడి యుండు నని యూహించుట యుచితము. కావున శాసనభాష యానాఁటి శిష్టవ్యవహారభాష యనియు దానికిని నన్నయభట్టారకప్రయుక్తగ్రాంథికభాషకు నంతర మంతగా లే దనియునుఁ దేలుచున్నది. ఇది వింత కాదు. గ్రాంథికభాష ప్రథమావస్థయందు శిష్టవ్యవహారభాషానిర్విశేషముగానె యుండును. పిదప రానురాను వ్యావహారికభాష మాఱుచుండుటచేతను గ్రాంథికభాష యంతగా మాఱకుండుటచేతను గొంతకాల మగునప్పటికి గ్రాంథికగ్రామ్యభాషల కంతర మధిక మగును.

నన్నయభట్టారకునికాలము గ్రాంథికభాషకుఁ బ్రారంభదశ యని చెప్ప వచ్చును. అంతకుముందే యాభాష యుత్పన్నమై జనాదరమును బొంది యుండెను గాని భట్టారకుఁడు దానికి మెఱుఁగుపెట్టి భారతమువంటి యుద్గ్రంథము రచించుటకుఁ జాలినదానినిగా నొనర్చెను. కావుననే తిక్కనసోమయాజి యామహాకవికి విద్యాదయితుఁ డనుబిరుదము సమర్పించెను.

నన్నయభట్టారకుఁడు, తిక్కనసోమయాజి, వీరిభాషలస్వరూపము :— 'వాగనుశాసనుఁ డిట్లు సృజించిన గ్రాంథికాంధ్రప్రపంచము మహాసీమస్థితికిఁ గుండలీంద్రుండు మూలమై నిలిచెను'. నన్నయభట్టారకుఁడు కని తన కొప్పగించిన భాషాశిశువును సోమయాజి యోజోదాయక మగు నాహార మిడి పెంచి విద్యాబుద్ధులు గఱపి ప్రౌఢం గావించెను. భట్టారకుని భాష ప్రసన్నముగ నుండును. అతఁడు సంస్కృతశబ్దము లధికముగా వాడెడి యభ్యాసము కలవాఁడు. అట్లు వాడినను సంస్కృతశబ్దప్రయోగము సందర్భోచితముగా నున్నట్లు కనఁబడును, గాని, ప్రౌఢిఁ జూపుటకయి పనిపట్టి మాఱుమూలపదములం దెచ్చి పెట్టినట్లు కనఁబడదు. పరిణతప్రజ్ఞుఁడగు కవికిఁ గాని యిట్టి నేర్పుండదు.

తిక్కన సోమయాజికిఁ దెనుఁగు పదము లుపయోగించుటయం దాసక్తి మెండు. సాధారణముగాఁ దెనుఁగుశబ్దములే యాతని మదికిఁ దట్టును, తెనుఁగుమాటలు దొరకనప్పుడే సంస్కృతశబ్దములను వాడును. ఉదారభావములను గూడఁ దేటతెనుఁగు మాటలలో నీతఁ డిముడ్పఁగలఁడు. ఇదిగోఁ జూడుఁడు-

క. తనకుం దా నెర వనినను, విను బంధులు సతమె యన్వివేకంబున నే
పనులపయిఁ జేయుస్తలి, నరువగ వొంద దది కారణముగ నరేంద్రా!

క. నరనాథ సుఖము దుఃఖముఁ, బరువడి మెయిఁ బొరయుఁగాక పన్నుగ నరునిం
బొరయునె యం దొక్కటి యవి, పొరసిన వల దూఁద మోదమును ఖేదంబుల్.

క. ఇది నాయది యను నూఁత, న్నది నెయ్యది పట్టుకొల్పినను వాసితమై
తుదిఁ జేటు నొంది వానికి, నది శోకము నావహించు నత్యంతంబుగా.

శాంతిపర్వము ౪ వ యాశ్వాసము.

భట్టారకుఁడును సోమయాజియు విద్వద్వర్యులు. కవిశిఖామణులు. వారికి శైలిలో మాత్రము భేద మున్నది. వా రిరువురలో నెవ్వ రెక్కువ యెవ్వరు తక్కువ యని తారతమ్యము నిరూపింపయత్నించుట హరిహరులతారతమ్యమునిర్ణయించు యత్నమువలె వ్యర్థము.

భట్టారకుని ప్రయోగములకంటె భిన్నము లయిన ప్రయోగములు కొన్ని సోమయాజి కవిత్వమం దగపడుచున్నయవి.

ఒక్కాఁడు, ఒక్కఁడు మొదలగు రూపములు గల యీశబ్దము భట్టారకుని కవిత్వమందు, 'ఒక్కటి' యను నర్థమం దమహదర్థకముగానె కనుపట్టుచున్నది. మహదర్థక ప్రయోగములు కొన్నికొన్ని యచ్చుప్రతులలోన నున్నవి గాని యవి యిటీవలి వారు కల్పించిన ప్రక్షిప్తపాఠము లని యెంచఁ దగి యున్నవి. సోమయాజి కవిత్వమం దీశబ్దము 'ఒక పురుషుఁడు' అను నర్థమందు మహదర్థక పుంలింగ రూపముగాఁ గూడ నగపడుచున్నది. ఒక్కఁడుశబ్దమునకుఁ బ్రథమేతర విభక్తి ప్రత్యయములు పరమగునప్పుడు వచ్చు ఒక్కటి యను రూపము, అమహదర్థకముగా సోమయాజి కవిత్వమం దగపడుచున్నది. ఈ ప్రయోగము భట్టారకుని కవిత్వమందుఁ గానరాదు. ఇప్పుడు వాడుకలోనున్న వచ్చుచున్నాఁడు, పోవుచున్నాఁడు, ఇత్యాదిక్రియారూపములు సోమయాజి కవిత్వమునం దున్నయవి. భట్టారకుని కవిత్వమందు వీనికిఁ బూర్వరూపము లయిన వచ్చుచున్నవాఁడు, పోవుచున్నవాఁడు- అను రూపములే కనఁబడుచున్నవి. ఇట్టి ప్రయోగభేదములు మఱికొన్నిటిని గూడఁ జూపవచ్చును. తెనుఁగుపదములు, పలుకుబడులు నధికముగా వాడుటలోఁ దిక్కన సోమయాజి గుంటూరు నెల్లూరు ప్రాంతములందు వాడుకలోనున్న వ్యావహారికరూపములఁ గొన్నింటిని గ్రహించెను. ఆ ప్రకారమే నన్నెచోడుఁడు, కేతన, యిటీవల శ్రీనాథుఁడు, నాచనసోముఁడు - ఇత్యాదికవులు కొందఱు తమతమకాలములందు వాడుకలో నున్న వ్యావహారికరూపములఁ గొన్నింటిని దమగ్రంథములయం దుపయోగించిరి. తదనంతరము పుట్టిన గ్రంథములలోఁ గూడఁ గొన్ని వ్యావహారికశబ్దములు ప్రవేశించినవి.

గ్రాంథికభాష మాఱకుండుటకుఁ గారణము:—

అయినను, గ్రాంథికభాషాప్రవాహము నియమసహితమై సుస్థిరములైన కూలముల నడుమనే ప్రవహించును గాని గ్రామ్యభాషవలె గంగవెఱ్ఱు లెత్తి దారి తప్పిపోదు. గ్రాంథికభాషను వాఙ్మయ మనునది దృఢశృంఖలవంటిది. ఈ భాష గ్రంథములయందే యుండును. గ్రంథము లన్నిదేశముల నెల్లకాలముల జనుల కర్థమగుచున నుండవలయును. గ్రాంథికభాష నియమహీనమై తఱచు మాఱినయెడల గ్రంథరచన కుపయోగింపదు. భాష మార్పవలయునన్నఁ బాత కలోక మనుమతింపవలసి యుండును. ఒక మండలములోనివారి కిష్టమైనమార్పు మఱియొక మండలమువారి కిష్టము కాదు. నిన్నటిగ్రంథము నేటివారికి దుర్గ్రాహ్య మగును. కాఁబట్టి కొన్ని చిన్నమార్పు లేవియైన నప్పటప్పటికిఁ గలుగుచున్నను భాషస్వరూపము మాఱదు.

నియమము లున్నంగాని లోకవ్యవహారము చక్కగా నడువదు; నియమము లేర్పడిన పిమ్మట వానిని యథేచ్ఛముగా మార్చుట సులభముగాదు. బహుజనసమ్మతిమీఁదఁగాని మార్పులు చెల్లవు. ధర్మశాస్త్రమునుండి యొక్కయుదాహరణము:—సపిండు లగువా రొకరినొకరు వివాహమాడఁగూడ దని సామాన్య శాస్త్రము. దీనికి భిన్నముగా నాంధ్రులలో మేనఱికము, అనఁగాఁ, బురుషుఁడు మేనమామ కూఁతును బెండ్లియాడు నాచారము, కలదు. ఇది శాస్త్రవిరుద్ధమయినను శిష్టాచారముగా నీదేశమందు స్థిరపడి యున్నది. ఈయాచారము సామాన్యశాస్త్రమున కపవాదముగ నున్నది, కాని, యాశాస్త్రమును రద్దుచేయఁజాలదు. అలాగుననే వ్యావహారికభాషలోనుండి యప్పు డప్పు డొకమాట గ్రాంథికభాషలోఁ జేరుచు వచ్చినను గ్రాంథికభాష మొత్తముమీఁద వ్యావహారికభాషలకంటె విశిష్టమై స్థిరముగా నుండును.

ఈసంప్రదాయము సర్వభాషాసామాన్యము. గ్రామ్యవాదు లుత్కృష్టప్రమాణముగా గ్రహించెడి యాంగ్లేయభాష విషయమయి, లౌన్సుబరీ (Mr. Lounsbury) యను విద్వాంసుఁడు వ్రాసిన విషయము నీక్రింద సంగ్రహించి వ్రాయుచున్నాఁడ నది గమనింపుఁడు.

"ఆంగ్లభాషలో వాఙ్మయ మనఁదగిన గ్రంథసముచ్చయము సృష్టి, మధ్యమాంగ్లయుగము (Middle English period) నందుఁ బ్రారంభ మైనది. రచనాపద్ధతికిఁ బ్రమాణము లనఁదగిన గ్రంథములు భావిగ్రాంథికభాషకు నియమ

ములఁ గల్పింపక మానవు. ఇట్టికారణము చేతనే యాంగ్లభాష 14 వ శతాబ్దాంతమునుండి నేఁటివఱకు నియమవిశిష్టమై వృద్ధిఁ జెందినది. లక్షణమందును శబ్దసముచ్చయమందును గూడ దానిలో మార్పులు కలుగుచునే యున్నవి. అట్లు మాఱకున్నచో నది జీవద్భాషయే కాకపోవలసి వచ్చును. కాని యట్టి మార్పులు యథేచ్ఛముగాఁ గాక నియమితములై కలుగును. అవి భాషలో స్థిరపడుటకుఁ జిరకాలము—కొన్ని విషయములలోఁ బెక్కువత్సరములు పట్టును. వాఙ్మయము పెరిఁగి వ్యాపించినకొలఁది గ్రాంథికభాష మాఱుట తగ్గిపోవుచుండును. మధ్యమాంగ్లయుగ ప్రారంభము మొదలు నేఁటివఱకుఁ గడచిన యైదువందల సంవత్సరములలోఁ గలిగిన మార్పులకంటె నంతకుఁ బూర్వము రెండువందల సంవత్సరములలోఁ గలిగిన మార్పు లత్యధికముగా నున్నవి. సంఖ్యలో నీరెంటికిని సామ్యమే లేదు. ఇటీవలఁ గలిగిన మార్పులు చాలవఱకు వర్ణక్రమము (Orthography) నందే యున్నవి."[1]

ఆవిద్వాంసుఁడే గ్రాంథికభాష భావిస్థితిని గుఱించి వ్రాయుచు "గతించిన మూఁడువందల సంవత్సరములలో నాంగ్లేయ(గ్రాంథిక)భాష ధరియించి యున్నరూపము భావికాలమందు నశించిన నశింపవచ్చును గాని యింతకుఁ బూర్వ మెన్నఁడును గలిగి యుండనట్టి యుపద్రవములు కలిగినంగాని నశింపదు." అనిచెప్పెను.

ఏభాషయందైనను వాఙ్మయము వృద్ధినొందినకొలఁది నావాఙ్మయమందుఁ బ్రయుక్తమైనభాష రూపము స్థిరపడి యేకాకారముగా నుండుననియు వ్యావహారికభాషాసంపర్కమునుబట్టి కొన్నికొన్ని చిన్నమార్పులు విరళముగాఁ గలుగ వచ్చునుగాని పెద్దపెద్దమార్పులు కలుగక మొత్తము మీఁద గ్రాంథికభాష యేకాకారముగా నుండు ననియు నీచర్చవలనఁ దేలుచున్నది. ఇది సర్వభాషాసమానధర్మము.

సశేషము.

1. History of the English language pp. 140-41.

గ్రంథస్వీకారము.

(1) శ్రీరామవిజయము - కళ్యాణకాండము.

ఇది కాకినాడవాస్తవ్యులును సుప్రసిద్ధసంస్కృతపండితులు నగు బ్ర॥ శ్రీ॥ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారిచే రచియింపఁబడిన శ్రీరామవిజయ మనుమహాగ్రంథమున రెండవభాగము. వాల్మీకిరచిత మగు శ్రీమద్రామాయణమునందలి బాలకాండములోని కథ యిందు వర్ణితము. అందు లేనట్టి యుఁ గథాసందర్భమునకు ముఖ్యమైనట్టి యుఁ బెక్కుపాఖ్యానము లిందుఁ జేర్పఁబడినవి. బాలకాండమందలికథకు మనోజ్ఞతనుఁ జేకూర్పఁగోరి శ్రీశాస్త్రిగారు వాల్మీకిమహర్షి పూర్వచరితమును, గుహునిచరితమును, వేదవతిచరితమును జేర్చియున్నారు. వీరికి శ్రీమద్రామాయణమునందు విశేషగౌరవమును బరిచయమును గలదు. 49 వ పుటయందు వీరు వాల్మీకిని గూర్చి వ్రాసిన విషయములలో నతిశయోక్తి యిసుమంతయును లేదు. కాళిదాసుఁ డాదిగాఁ బూర్వకవు లందఱును రామాయణసారము నాస్వాదించి యందలి యపూర్వకల్పనాదివిషయముల గ్రహియించి తమతమ గ్రంథముల రచించియున్నారు. ఈగ్రంథమునందలి శైలి నాతికఠిన మై మృదుమధుర మై యున్నది. వర్ణితవిషయములు నీతిబోధకములై యార్యమతసంప్రదాయాదికముల వివరించుచున్నవి. నేఁటివిద్యావిధానమునందుఁ గాని ప్రకటింపఁబడు గ్రంథములందుఁ గాని నీతికిని హైందవమతమునకును దగినస్థాన మీయఁబడుట లేదు. నేఁటి కవులును బ్రాచీనమతధర్మముల నుజ్జగించి పాశ్చాత్యరీతిని గథలను, నాటకములను రచింపుచున్నారు. అట్టిసందర్భమున వలయుస్థలములఁ బ్రాచీనధర్మముల విపులీకరించి పాఠకులకు నీతిబోధకముగ శ్రీశాస్త్రిగారీగ్రంథమును రచించుట సహృదయుల కానందదాయకము-పాయసవిభాగఘట్టమునందు, నహల్యావృత్తాంతమునందును శ్రీమద్రామాయణమునందలి కథాభాగము మార్పఁబడినది. మూలాతిరిక్త మగుస్థలముల యందును, నూతనముగఁ జేర్చిన యుపాఖ్యానములవిషయమునను దా మెచ్చటినుండి వానినిఁ గైకొనిరో యేల మార్పు గావింపఁబడినదో శ్రీశాస్త్రిగారు దెలిపియుండినచో బాగుగనుండును. సీతాకళ్యాణఘట్టమునందలి చిత్రలేఖనవృత్తాంతము వాల్మీకిగ్రంథమునఁ గానరాదు. ప్రతియాంధ్రుఁడు నీగ్రంథమునుఁ జదివి యందలిరసమును గ్రోలి యానందింపవలయును. ముద్రణస్ఖాలిత్యములు పెక్కులు గలవు. ముందుభాగములనైన నిర్దుష్టముగఁ బ్రకటింతురు గాక.

ఈకళ్యాణకాండమును శ్రీశాస్త్రిగారు, మండలప్రధానవైద్యాధికారమునుండి విశ్రాంతిని గైకొని కాకినాడలోనున్న మ. రా. శ్రీ ఉంగరాల సీతారామస్వామినాయుఁడుగారికి వారికుమారుని కళ్యాణసందర్భమునఁ గృతినొసంగిరి.

వెల రు 1-0.0 గ్రంథకర్తగారియొద్ద దొరకును.

---

(2) చిత్తోడుపతనము:—శ్రీ కోటమర్తి చినరఘుపతిరావుగారిచే రచియింపఁబడి సరస్వతీగ్రంథమాలయందు 38 వ కుసుమముగఁ బ్రకటింపఁబడినది. గ్రంథకర్తగారిదివఱలో-ప్రతాపసింహ, సుయోధనవిజయము, మున్నగునాటకములు రచించియున్నవారు. ఈనాటకము రాజస్థానమున సుప్రసిద్ధమగు చిత్తోడుదుర్గపతనమును గూర్చి వ్రాయఁబడినది. విషాదాంతము. వీరరసప్రధానము. చిత్తూరు రాణా యగు నుదయసింహుఁడు పలాయితుఁ డగుటచే ఖేల్వాసంస్థానాధీశ్వరుఁ డగు పుట్టాసింహుఁడు చిత్తూరు దుర్గమునుఁ జేరి యక్బరుతో యుద్ధమొనర్చి నిహతుఁడగును. ఈనాటకము రజపుత్రశౌర్యము నుట్టిపడఁజేయు సంభాషణములతోడను గూడియున్నది. మీరాబాయి తనపుత్రుఁడగు పుట్టాసింహు నెగతాళి యొనర్చినవాక్యములు (అంక. ౧ రంగ. ౨) లకు దగిన కారణము గానరాదు. హద్దును మీఱినవి.

గ్రంథకర్తగారీనాటకమును సమవాకార మని (సమవకార మని కూఁడ గలదు.) వ్రాసియున్నారు. వీరరసప్రధానమగుటచే నట్లు వ్రాసియుందురు. మిగిలిన లక్షణములు సరిపడవు. రజపుత్రవీరుల దేశభక్తియు, వారిదేశారాధనదీక్షయును, నద్భుతముగ వర్ణింపఁబడినవి-భర్తృసందర్శనమును బడయకయే వివాహ మయినది మొదలు చిత్తోడుదుర్గరక్షణ మొనర్చిన రాణాబాయి వృత్తాంతము స్మరణీయము. పుత్రుని చిత్తోడుదుర్గరక్షణమునకుఁ బుఱికొల్పి తాను స్వయముగ యుద్ధమొనర్ప నేగిన మీరాబాయియును, వృద్ధురాలయ్యును గృపాణమునుఁ జేబూనిన రాణీకర్ణావతీదేవియును బ్రశంసాపాత్రములు- ఈముట్టడియందు మొగలుసార్వభౌముఁ డగు నక్బరు పుట్టాసింహునియొక్కయు, జయమల్లునియొక్కయు శౌర్యసాహసముల మెచ్చుకొనెననియు, యుద్ధానంతరము వీరి శిలావిగ్రహములు దుర్గద్వారమున నిరువైపుల నాతనిచేఁ జేర్పఁబడెననియు రాజస్థానచరిత్రమును వ్రాసిన టాడ్ (Tod) గారు వ్రాసియున్నారు. దీనివెల రు 0—12—0.

---

(3) క్షత్త్రియకులగోత్త్రప్రకాశిక— బ్ర॥ దువ్వూరి జగన్నాథశర్మగారిచే బ్రకాశితము. ఇం దష్టావింశోత్తరశతక్షత్త్రియరత్నమాల- శ్రీమాన్ మహామహోపాధ్యాయ పరవస్తు వేంకటరంగాచార్యులయ్యవార్లంగారు రచించిన సీసమాలిక గలదు. 128 క్షత్త్రియుల యింటిపేరులీయఁబడినవి. క్షత్త్రియచారిత్త్రకసారస్వతము, అచ్చిరాజుగారికథ, క్షత్త్రియాన్వయమంజూష మొదలగునవికలవు. ఈ గ్రంథములో శర్మగారు రేయే గోత్త్రములకుఁ జేరినయింటిపేర్లవా రెవ్వరెవ్వరో లిఖించియున్నారు. వీరిలో 17 ఇంటిపేర్లవారికి సారస్వతచరిత్రము గలదని బహుగ్రంథములను బరిశీలించి యెవ్వరెవ్వ రేయే గ్రంథములలో వర్ణింపఁబడిరో యాయాగ్రంథముల నింకఁ దెల్పిరి. కొందఱు సారస్వతసంబంధము లేమిం జేసి పితృపితామహులను గోత్త్రములను మఱచినవా రున్నా రని తెలుపుచున్నారు. క్షత్త్రియాన్వయ మంజూష యనునొక్క సీసమాలికయే. కవియెవ్వరోగాని, క్షత్త్రియుల కీపుస్తకము చాలవఱకు నుపకరించును. వెల యెనిమిది యణాలు. విజయనగరములో గ్రంథకర్తగారియొద్ద దొరకును.

---

(4) శ్రీభక్తమందారశతకము—కూచిమంచి జగన్నాథ(జగ్గ)కవిరచియించినది. ఈ జగ్గకవిగారు తిమ్మకవిగారి తమ్ముఁడే. ఆంధ్రలోకము వీరినిరువుర నెఱుంగకుండదు. ఈకవిరచియించిన సుభద్రాపరిణయము, చంద్రరేఖావిలాపమును లోక మెఱుఁగును. సోమదేవరాజీయమును రచియించిన దీయనయే కాని చాలమంది యెఱుఁగరు. రాధాకృష్ణద్విపదయు, జానకీపరిణయమును, వెలువడలేదు. ఈభక్తమందారశతకమును గవివంశస్థులలోఁ గవి కించుమించెనిమిదితరముల క్రిందివారగు శ్రీరామమూర్తిగారు ప్రకటించిరి. ఈకవి తనకు "రంగతిమ్మ భూమండలేశ్వరవర్యార్పితబేబదల్ బిరుదము"గలదని కడపటి 101 పద్యములోఁ దెల్పియున్నాఁడు. జగ్గకవికాలము 1700-1760 అని కవులచరిత్రము తేల్చినది. పెద్దాపురము సంస్థానచరిత్రము 1714-1734 అని వ్రాయుచున్నది. ఈ శతకములోని కొన్నిపద్యములు పూర్వుల శ్లోకములకును బద్యములకును రూపాంతరములు. మచ్చు-

మ. సిరులెంతేనియు నిక్కువం బనుచు దుశ్శీలుల్ తదిన్నమ్మి ని
ర్భరగర్వంబున మీఁదుచూతు రహహా భావంబులో నెంచినం
గరికర్ణాంతము లంబుబుద్బుదతతుల్ ఖద్యోతకీటప్రభల్
మరుదగ్రార్పితదీపమాలికలు రామా భక్తమందారమా.

ఈ శ్రీరామమూర్తిగారే యిపు డముద్రితాంధ్రగీర్వాణగ్రంథమాలను స్థాపించిరి. ఆగ్రంథమాలలో నిది మొదటిది. వెల 0-4-0 పెద్దాపురము తా॥ గొద్దనాపల్లిలో దొరకును.

ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యములు.

[23 సంపుటము 5 సంచిక శేషము.]

ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు, ఎం. ఏ.

"శ్లో. చతుర్ముఖః శ్రీపతిచన్ద్రశేఖరా షడాననో దాశరథి ర్హలాయుధః
భృగ్వాత్మజః శ్రీతనుజాజ జాహ్నవీసుతా దశైతే క్రమశోఽత్ర వర్ణితాః."

ఈబహుళార్థక కావ్యముల క్లిష్టత్వము శ్రవ్యకావ్యములలోనేకాక, దృశ్య కావ్యములలోఁ గూడ వ్యాపించినది. బహుళార్థకనాటకముగూడ నొకటి కల దని తెలియుచున్నది.[10]

ప్రదర్శింపవలసిన నాటకములలోఁ గూడ నిట్టికావ్యముల క్లిష్టత్వము వ్యాపించుట శోచనీయమే యైనను, ఇట్టిద్వ్యర్థినాటకమును రచించిన కవిప్రజ్ఞను గొందఱు ప్రశంసించుచున్నారు. ఇట్టి ద్వ్యర్థినాటకమును శ్రవ్యదృశ్యకావ్య మనవచ్చును. ప్రదర్శించుట కననుకూలమై ప్రౌఢకావ్యములకంటెఁ బ్రౌఢతరమైన భట్టమురారి "యనర్ఘరాఘవము"నే, కొందఱు కావ్యనాటక మని నిరసించుచుండఁ, బైద్వ్యర్థినాటకముం గూర్చి చెప్పవలసినదేమి?

—: విలోమకావ్యములు. :—

ఇట విలోమకావ్యములం గూర్చి కూడ నించుక చెప్పవలసి యున్నది.[11] విలోమకావ్యముల ద్వ్యర్థికావ్యము లనియు ననవచ్చును. కాని సామాన్యద్వ్యర్థి

10. 'A modern Skt. drama constructed on a similar principle' has been alluded to in Scherman's "Orientalishe Bibliographie," Vol. IX. 1896; P. 258; No. 460.] Vide Macdonell's 'History of Skt. Lit.' P. 447.

11. పాశ్చాత్యసారస్వతములలోఁ గూడ బంధకవిత విలోమకవితలు కానవచ్చెడిని: 'బెరిడేల్ కీత్' పండితుఁ డిట్లు వ్రాయుచున్నాఁడు.

"No doubt, we hear in the Alexandrian age, as in later Roman poetry (Cf. Martial II. 86.) of such things as Sotadean verses to be read backwards, of Simmias making poems, technopaignia, in the form of an axe, or a nightingale's egg, of Dosiadas's similar feat with an altar and so on. It may be that these tricks arose from the practice of writng inscriptions on swords and leaves." [H. Skt. Lit., P. 127]

The same scholar writes again on P. 139 of the same book "L. H. Gray has noted a western parallel in the elegy of Leon of Medina on his teacher Moses Bassola, which can be read either as Italian or as Hebrew."

కావ్యములకంటెను నిందు విలోమనియమ మొక్కటి విశేషముగా నున్నది. విలోమ కావ్యములు 'గతప్రత్యాగతకావ్యము' లనియుఁ 'బ్రతిలోమకావ్యము' లనియు ననఁబడును. [ఉదా: వేంకటాధ్వరి 'యాదవరాఘవీయము.']

I 'కోసల-భోసలీయము[12]'— శేషాచలపతి (17 వ శతాబ్ది.)

ఇం దాఱుసర్గములలో-తంజావూరుమహారాష్ట్రప్రభు వగు 'సహాజీ' [క్రీ. శ. 1618-1711] రాజ్యపాలనవృత్తాంతమును, రామాయణకథయును వర్ణింపఁబడినవి. ఈకావ్యము తరువాత వివరింపఁబడు సంధ్యాకరనందికృత 'రామచరితము'ను, అనంతసూరికృత 'హరిశ్చంద్రోదయము'ను దలపించుచున్నది.

II ద్విసంధానము: ఆచార్యదండి [6 వ శతాబ్ది.]

భోజుఁడు 'శృంగారప్రకాశము'లో [IX దోషహానగుణప్రకాశము] దండిదియో, ధనంజయునిదియో 'ద్విసంధానము'ను బేర్కొని, యొకశ్లోకము నుదాహరించెను.[13] "దండినో ధనఞ్జయస్య వా ద్విసన్ధానమ్:

"శ్లో. ఉదారమహిమారామః ప్రజానాం హర్షవర్ధనః
ధర్మప్రభవ ఇత్యాసీత్ ఖ్యాతో భరతపూర్వజః."

ఈశ్లోకము ధనంజయుని 'ద్విసన్ధానము'లోఁ గానరాదు. కావున నిది లుప్తప్రాయ మనఁదగు దండికృతిలోని దనియు, నీశ్లోకమునుబట్టి యీకావ్యమునందలి యితివృత్తము రాఘవపాండవీయకథయే యనియు నూహింపఁదగును.

III ద్విసంధానము:[14] నైఘంటుకధనంజయుఁడు.

భోజునిచేఁ బేర్కొనఁబడుటచే నీతఁడు భోజునికంటెఁ [క్రీ. శ. 1005-1062] బ్రాచీనుఁడు. ముంజుని [క్రీ. శ. 975-95] సభ నలంకరించిన దశరూపకధనంజయుఁడు బ్రాహ్మణుఁడు, విష్ణుకుమారుఁడు. నైఘంటుకధనంజయుఁ డన్ననో జైనుఁడు, శ్రీదేవీవాసుదేవులపుత్త్రుఁడు;[15] కావున దశరూపకధనంజయునికంటెఁ భిన్నుఁడు. ఇతఁడు క్రీ. శ. 750-800 నడుమ విలసిల్లియుండె ననుటకు హేతువులను గొంతకాలము క్రిందట మఱియొక పత్త్రికలోఁ బ్రచురించిన నావ్యాసమునఁ జూపి

12. Tanjore Catalogue—Vol. VII. 3275.

13. శ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి 'ఆంధ్రకావ్యాదర్శనము'నకు- పండిత మానవల్లి రామకృష్ణకవిగారి పీఠిక.

14. కావ్యమాల, 49 సంఖ్య. 1895. బొంబాయి.

15. చూ. XVIII సర్గ.146 శ్లో.

యున్నాఁడను.[16] కాని నాఁటినాయభిప్రాయమును బిమ్మట సవరించుకొనియున్నాఁడను. కాశీనాథ బాపూ పాఠకపండితుఁడు[17] కన్నడములోని కొన్ని శాసనములు, గ్రంథములలోని ప్రమాణములంబట్టి యీతనికి శ్రుతకీర్తియను నుపనామము గలదనియు నీతఁడు క్రీ. శ. 1123-40 నడుమ 'ద్విసంధానమహాకావ్యము'ను రచించి యుండుననియు వ్రాసియున్నాఁడు. ఈయభిప్రాయములనే 'వింటర్ నిట్జ్'[18] పండితుఁడును, 'కీత్'[19] పండితుఁడును దమతమ వాఙ్మయచరిత్రములలోఁ గ్రోడీకరించుకొనియున్నారు. 'డఫ్' పండితుఁడు కూడ ధనంజయుఁడును శ్రుతకీర్తి త్రైవిద్యుఁడు నభిన్ను లనియు, ధనంజయుఁడు క్రీ. శ. 1130 సం॥ర ప్రాంతముల జీవించియుండె ననియు వ్రాసియున్నాఁడు.[20] కాని యీవాదముల నన్నిటిని ఖండించి, ఆచార్య ఏ. వేంకటసుబ్బయ్యగారు, ధనంజయుఁడును శ్రుతకీర్తియు భిన్ను లనియును, ధనంజయుఁడు, క్రీ. శ. 960-1000 నడుమ 'ద్విసంధానము'ను రచించియుండు ననియు, శ్రుతకీర్తి త్రైవిద్యుఁడు గతప్రత్యాగతపద్ధతి నొక 'రాఘవపాండవీయము'ను రచించెననియు వ్రాసియున్నారు.[21] ధనంజయుని కాలమును గూర్చి వీరివాదము సమంజసముగానే చూపట్టుచున్నది; ఏల యన, క్రీ. శ. 1005 సంవత్సరమున సింహాసనము నెక్కి క్రీ. శ. 1054 ప్రాంతములనో, లేక ('కీత్' పండితుని యభిప్రాయము ననుసరించి) క్రీ. శ. 1032 లోనో స్వర్గస్థుఁడైన భోజుఁడు ధనంజయుని బేర్కొనియున్నాఁడు: భోజుని కాలముననే [అనఁగా క్రీ. శ. 1005-1054] ధనంజయుఁడును నాతని 'ద్విసంధానము'ను బ్రసిద్ధినంది యుండవలయును. కావున ధనంజయునికాలమును గూర్చి భిన్నమార్గముల ననుసరించి వడసిన వేంకటసుబ్బయ్యగారి నిర్ణయమును నానిర్ణయమును సరిపోవుచున్నవి. కవిరాజసూరి ధనంజయుల పౌర్వాపర్యవిషయము గూడ వివాదగ్రస్తమైయే యున్నది. ఈవివాదము తరువాత వ్రాయఁబోవు కవిరాజసూరిచరిత్రభాగమునఁ గనఁదగును. ఈతని 'ద్విసంధానము'నకు

16. 'Journal of the Andhra Historical Rasearch Society'—Vol. II. Parts 3 and 4; Pp. 181-84.

17. Dr. K. B. Pathak: 'J. B. B. R. A. S.'—XXI. 1 ff.

18. Dr. M. Winternitz: 'History of-Indian Literature (In German)- Vol. III. P. 75.

19. Dr. A. B. keith: 'A History of Sanskrit Literature'- P. 137. (1928)

20. M. Duff: 'Chronology of India.'

21. Dr. A. Venkata Subbiah, (M. A., B. L., Ph. D.,): 'J. B. B. R. A. S.'-(New Series)- Vol. III. pp. 134-47.—(1927.)

‘రాఘవపాండవీయ’ మని నామాంతరము గలదు. ఇందు 18 సర్గములును, 1105 శ్లోకములును గలవు. ఇతనికవితాసరణి కర్కశముగా నున్నను ధారావాహికము గానే యుండును. సామాన్యముగాఁ బ్రతిశ్లోకమునందును- శబ్దాలంకారమో, అర్థాలంకారమో, చిత్రకవితయో, ఏదియో-యొకవిశేషము గానవచ్చుచుండును. లోకోక్తులవంటి సూక్తులును, అర్థాంతరన్యాసములును బ్రచురముగా నిందు గోచరించును. త్ర్యర్థక, చతురర్థక, పఞ్చార్థకశ్లోకములును బంధకవితయు, నేకాక్షర, ద్వ్యక్షర, నిరోష్ఠ్య, గతప్రత్యాగతాదినియమములతోఁ గూడిన శ్లోకములు నీ కావ్యమునఁ గలవు. కాళిదాసకవి తనకవితాప్రజ్ఞను మేధాసంపదను బాగుగా గుర్తించినట్లు కానరాదు. కాని తమధిషణాపాటవమును, బాండితీప్రౌఢిని, గవితాప్రాశస్త్యమును గుర్తించిన భవభూతి, బిల్హణుఁడు, భట్టమురారి, వేదాంతదేశికులు, జగన్నాథపండితరాయలు, వేంకటాధ్వరికవులవలె ధనంజయుఁడును దనప్రజ్ఞను దాను గుర్తెఱిఁగియున్నాఁడు. వాల్మీకి, వ్యాసుఁడు, దండి- ఈముగ్గురే ధనంజయునిమతమునఁ గవిశబ్దమునకుఁ దగినవారు. వ్యాసవాల్మీకులప్రజ్ఞ తనలో మూర్తీభవించిన దని యీతనిదృఢవిశ్వాసము. అకలంకుని ‘న్యాయశాస్త్రము,’ పూజ్యపాదుని (దేవనంది) ‘వ్యాకరణము’ను దన ‘ద్విసంధానము’ను నపశ్చిమమును, నిర్దుష్టము నగు‘రత్నత్రయ మ’ని యీతనిమతము.[22] ఆనందవర్ధనుని, రత్నాకరుని ధనంజయుఁడు ప్రశంసించినట్లును, సోమదేవుఁడును, జల్హణుఁడును ధనంజయుని స్తోత్రము చేసినట్లును- డాక్టర్ మాడభూషి కృష్ణమాచార్యులవారు[23] ప్రకృతము ముద్రణములోనున్న తమ ‘సంస్కృతవాఙ్మయచరిత్ర’ములో వ్రాసియున్నారు. వర్ధమానుఁడు (క్రీ. శ. 1140)—‘గణరత్నమహోదధి’లో ధనంజయుని ‘రాఘవపాండవీయము’ను బ్రమాణీకరించుకొని యున్నాఁడు. కొందఱు సంస్కృతకవులు తమకావ్యముల కాద్యంతములనుఁ గాని, యంతమునఁ గాని యొకానొకపదమును జిహ్నముగా నుంచుకొనుట యాచారముగాఁ జూపట్టుచున్నది. ఇట్లు తమపేరును గాని, యందలి తొలియక్షరములఁ గాని, తమకాశ్రయుఁ డైన ప్రభువుపేరు

---

22. ‘శ్లో. ప్రమాణ మకలఙ్కస్య పూజ్యపాదస్య లక్షణమ్
ద్విసన్ధానకవేః కావ్యం రత్నత్రయ మపశ్చిమమ్.’ ధనంజయనిఘంటువు. II. స.

23. Dr. M. Krishnamacharya, (M. A., M. L., Ph. D.,): ‘A History of the Classical Period of Sanskrit Literature’-II Revised & Improved edition-now in print.

గాని, లక్ష్మీపర్యాయపదములను గాని, యిట్లనేకవిధములుగాఁ గావ్యచిహ్నముల ననుబంధించుచుండిరి. ఉదాహరణము.

1.	అగస్త్యుఁడు- 'నలకీర్తికౌముది'-	లక్ష్మీశబ్దాఙ్కము.
2.	అభయదేవుఁడు- 'జయంతవిజయము'—	'శ్రీ'
3.	అరుణగిరినాథుఁడు- (డిండిమకవిసార్వభౌముఁడు) } 'డిమము'—	'రామ'
4.	'అవంతిసుందరీకథాసారము'—	'ఆనంద'
5.	కవిరాజసూరి- 'రాఘవపాండవీయము'—	'కామదేవ'
6.	కృష్ణలీలాశుకుఁడు- 'శ్రీచిహ్నకావ్యము'— (లేక గోవిందాభిషేకము- గోపికాభిషేకము.)	'శ్రీ'
7.	జినరత్నసూరి- 'నిర్వాణలీలావతి'—	'జిన'
8.	త్రివిక్రమకవి- 'నలచంపువు'—	'హరిచరణసరోజ'
9.	ధనంజయుఁడు- 'ద్విసంధానము'—	'ధనంజయ'
10.	పంచశిఖకవి- 'శూద్రకకథ'—	'ఆనంద'
11.	ప్రవరసేనుఁడు- 'సేతుబంధము'—	'అనురాగ'
12.	భారవి- 'కిరాతార్జునీయము'—	'శ్రీ' శబ్దాది, 'లక్ష్మీ' శబ్దాంతము.
13.	మంఖుఁడు- 'శ్రీకంఠచరితము'—	'కణ్ఠకార'
14.	మాఘుఁడు- 'శిశుపాలవధ'—	'శ్రీ' శబ్దాది, 'శ్రీ' శబ్దాంతము.
15.	రత్నాకరుఁడు- 'హరవిజయము'—	'రత్న'
16.	విజ్జిక (విజయాంక)— ? —	'విజయ'
17.	విద్యామాధవకవి- 'పార్వతీరుక్మిణీయము'	'శ్రీ' శబ్దాది; 'సంపదానంద' చిహ్నము.
18.	సోఢలుఁడు- 'ఉదయసుందరీకథ'—	'సారస్వతశ్రీ'
19.	శ్రీహర్షుఁడు- 'నైషధీయచరితము'—	'ఆనంద'

ధనంజయుని యితర కృతులలో రెండుసర్గములు గల 'నామమాల'[24] లేక 'ధనంజయనిఘంటువు' అను నొకకోశము లభించుచున్నది. 'ద్విసంధానము'నకు

---

24. వావిళ్ళవారిచే మద్రాసులోఁ దెలుఁగుటీకతోడను బదసూచికతోడను ముద్రితము. బొంబాయిలోఁ గూడ నిది ముద్రింపఁబడె నఁట.

వినయచంద్రాంతేవాసి యగునేమిచంద్రుఁడు రచించిన 'శశకౌముది' యనుప్రాచీన టీక యొకటి కలదు. ఇది విపులముగా నుండుటచే నిందలిసారమును సంగ్రహించి జయపురమహారాజసంస్కృతపాఠశాలలోఁ బండితుఁడగు దాధీచకుద్దాలోపనామక బదరీనాథపండితుఁడు 'కావ్యమాల' లో నీకావ్యమును వ్యాఖ్యతోఁ బ్రచురించియున్నాఁడు.

IV 'పార్వతీరుక్మిణీయము'[25] విద్యామాధవకవి. (12 వ శతాబ్ది).

ఈవిద్వత్కవి కన్నడదేశములోని గుణవతిగ్రామవాసి; నారాయణసూరికిఁ గుమారుఁడు. చాళుక్యరాజవంశమునందలి సోమేశ్వరున కాశ్రితుఁడు. ఈప్రభువునకు 'భూలోకమల్ల, సర్వజ్ఞ' బిరుదములు గలవనియును, నీతఁడు శతాధ్యాయములు గల 'మానసోల్లాసము' [లేక-'అభిలషితార్థచింతామణి'] అను బృహద్గ్రంథమును రచించె ననియు, నీతఁడు క్రీ. శ. 1126-1138 ప్రాంతముల విలసిల్లిన తృతీయసోమేశ్వరుఁడే యనియు, డాక్టర్, కృష్ణమాచార్యులవారు తమ 'సంస్కృత వాఙ్మయచరిత్ర'ములో వ్రాసియున్నారు. కాని యిది సమంజసముగాఁ జూపట్టదు. విద్యామాధవకవి తాను రచియించిన 'విద్యామాధవీయ'[26]మను భారవివ్యాఖ్యలో ననేకగ్రంథములను, దత్కర్తలను బ్రమాణీకరించుకొని యున్నాఁడు. ఈగ్రంథములలోఁ గొంచెము నవీనము వరదరాజపండితుని 'తార్కికరక్ష'.[27] ఇది క్రీ. శ. 1150 ప్రాంతముల రచియింపఁబడెను. కావున విద్యామాధవుఁడు క్రీ. శ. 1150 కంటెఁ బ్రాక్తనుఁడు కాఁజాలఁడు. అందువలనఁ గ్రీ. శ. 1182-89 వఱకురాజ్యపాలనమొనరించిన నాల్గవసోమేశ్వరుఁడే యీతని కాశ్రయుఁ డని చెప్పఁదగును. చాళుక్యప్రభువులకుఁ గులదైవము విష్ణువు. కాని యీప్రభువులకు శైవ, జైన, బౌద్ధాది మతములపై ద్వేషభావ మెంతమాత్రమును లేదు. అందువలననే శైవమతస్థుఁడగువిద్యామాధవకవి యీప్రభువున కాశ్రితుఁడుగా నుండఁగల్గెను.

ఈకవికృతులుమూఁడు—1. పార్వతీరుక్మిణీయము[28] 2. భారవికృతమగు 'కిరాతార్జునీయము'నకు వ్యాఖ్య 3. ముహూర్తదర్పణము.[29]

---

25. 'Descriptive Catalogue of Sanskrit MSS'(Madras O. MSS. Library) Vol. XX. No. 11606.

26. 'D. C. S. MSS.'- Vol. XX. No. 7778; Now in course of publication along with another commentary by Devarajayajvan- in the 'Calcutta Oriental Journal'—Vols. I & II.

27. 'కలకత్తా ప్రాచ్యసాహిత్యపత్త్రిక, లోఁ బ్రకటింపఁబడినప్రతి, 59 పుట.

28. 'D. C. S. MSS.'—Vol. XX. No. 11606.

29. ముద్రితము. [Bibliotheca Sanskrita. No. 63].

పార్వతీరుక్మిణీయము:—ఇందు 9 సర్గములు గలవు. దీనినామమును బట్టియే యిందు శివపార్వతీపరిణయమును, శ్రీకృష్ణరుక్మిణీవివాహమును వర్ణింపఁబడినట్లు తెలియుచున్నది. కవియే యీకావ్యమునుగూర్చి 'శ్రీశబ్దాదిః సంపదానంద చిహ్నః' మ్మని[30] వ్రాసికొని యున్నాఁడు. సుబంధుఁడు, భట్టబాణుఁడు, కవిరాజును మాత్రమే వక్రోక్తిమార్గనిపుణు లని కవిరాజు[31] చెప్పుకొని యుండఁగా విద్యామాధవుఁ డీకవిత్రయమునకుఁ దననామమును గూడఁ జేర్చి యీనలుగురే పుడమియందు వక్రోక్తిప్రచుర మగు కవితానిర్మాణమునందు దక్షు లనియు, నిఁక నైదవవాఁడు లేనేలేఁ డనియుఁ జెప్పుకొనియున్నాఁడు.[32] కవిరాజు మొదలగు కొందఱు కవులవలె నీతఁడును దనకవితాప్రజ్ఞయం దధికవిశ్వాసము గలవాఁడు. కవిరాజును నీతఁడును సమకాలికులై, కవిరాజుకంటె నీతఁ డించుక చిన్నవాఁడు కావోపు. ఇతఁడు వేదములను, సకలశాస్త్రములను వ్యాసంగము చేసినమహావిద్వాంసుఁడు. ఇతఁడు భారవి మొదలగు ననేకగ్రంథములకు వ్యాఖ్యలు నిర్మించినట్లు తెలియుచున్నది.

'విద్యామాధవీయము' - [భారవివ్యాఖ్య]:—ఈకవి శైవుఁ డగుటవలన, శివచరితసుధాపరిషిక్త మగుకిరాతార్జునీయమునకుఁ దాను వ్యాఖ్య నిర్మించుచుంటిని గాని, విద్యాభిమానమువలనఁ గాదని చెప్పుకొనియున్నాఁడు[33] ఈవ్యాఖ్యాప్రారంభమునను, 'పార్వతీరుక్మిణీయ' ప్రారంభమునను శివస్తుతినే యీతఁ డొనరిం

30. 'ఇత్థం నామ్నా పార్వతీరుక్మిణీయే హృద్యే విద్యామాధవీయేఽత్ర సర్గః
శ్రీశబ్దాదిః సంపదానన్దమూర్ధ్నా స్పష్టార్థోఽభూ దాదిమోఽయం సమాప్తః'
[ప్రథమసర్గాంతమున]
ఇహ సుమహతికావ్యే పార్వతీరుక్మిణీయే శుభమవసితరాజ(త్) సంపదానన్దచిహ్నమ్
నవమ మనవమార్థం సర్గమాధత్త సుశ్రీపదముఖ మితి విద్యామాధవః పండితేన్ద్రః'
[కావ్యాంతమున].

31. 'సుబన్ధు ర్బాణభట్టశ్చ కవిరాజ ఇతి త్రయః
వక్రోక్తిమార్గనిపుణా శ్చతుర్థో విద్యతే న వా'
[రాఘవపాండవీయము. I స. 41 శ్లో.]

32. 'బాణః సుబన్ధుః కవిరాజసంజ్ఞః విద్యామహామాధవపండిత శ్చ
వక్రోక్తిదక్షాః కవయః పృథివ్యాం చత్వార ఏతే నహి పఞ్చమోఽస్తి.'
[D. C. S. MSS. Vol. XX. P. 7779.]—కృత్యాది.

33. 'దుర్వృత్తాకీర్తనోత్సాహితకలుషధరాం భారతీం భారవీయ
వ్యాఖ్యావ్యాజతోఽహం శివచరితకథాపాథసాం పాయ(వ)యిష్యే
' ఇత్థం బుద్ధ్యా యతిష్యే విరచయితు మిద న్నైవ విద్యాభిమానాత్ **'

చెను.[34] భారవివ్యాఖ్యానములో నీతఁ డనేకకృతులను, గృతికర్తలను బేర్కొనియు న్నాఁడు. అందుఁ బ్రధానములు-(1) భోజుఁడు. (2) 'సరస్వతీకంఠాభరణము.' (3) 'కావ్యప్రకాశము' [1075-1100 క్రీ. శ.] వరదరాజకృత 'తార్కికరక్ష.'

V 'యాదవరాఘవీయము'[35]—నరహరికవి.

ఈకృతిని, దన్నిర్మాతను గుఱించిన వివరములు ప్రకృతము నాకేమియు లభింపలేదు. కాలాంతరమున నావివరములు ప్రకటింపఁబడును.

VI 'రాఘవనైషధీయము'[36]—హరదత్తసూరి.

ఇతఁడు గర్గగోత్రజుఁడు; జయశంకరునికుమారుఁడు;[37] కన్నడదేశమునం దలి గుణవతీపట్టణసమీపమున నున్ననీలాలయగ్రామవాసి. పతంజలిమహాభాష్య ము, ఛందస్సు, సాహిత్యాలంకారముల నీతఁడు చక్కనిపండితుఁడు.[38] ఈకావ్య మున రెండుసర్గములు, 148 శ్లోకములును గలవు. తన కావ్య మితరులకు దుర్బో ధముగా నుండు నని కవియే దీనికి వ్యాఖ్య రచించియున్నాఁడు. ఈవ్యాఖ్యలో భట్టోజీదీక్షితుని [17 వ శతాబ్ది] 'సిద్ధాంతకౌముది'ని 'ప్రౌఢమనోరమ'ను నుదా హరించుకొనియెను;[39] మఱియు భట్టమల్ల, కేశవ, రామకృష్ణ, రభస, యాదవుల నిఘంటువులఁ బేర్కొనియున్నాఁడు. కావున నీతఁడు క్రీ. శ. 18 శతాబ్దిలో విల సిల్లియుండె ననఁదగును. గ్రంథనామమును బట్టియే యిందు రామచరిత్రయు, నలచరిత్రయు వర్ణింపఁబడినట్లు తెలియుచున్నది. 'సిద్ధాంతకౌముది' యం దుదా హరింపఁబడి, 'కాశికావృత్తి'కిఁ 'బదమంజరీవ్యాఖ్య' రచియించిన హరదత్తుఁడును, 'ఉజ్జ్వలా' [ఆపస్తంబీయవ్యాఖ్య] కారుఁ డగుహరదత్తుఁడును, 'మంత్రప్రశ్న భాష్యము'ను రచించిన హరదత్తుఁడును బ్రకృతగ్రంథకర్తకంటె భిన్నులు.

34. 'ఆద్యావానన్దినా నిత్య మాశ్లిష్టావిష్టదాయినా
దివ్యౌ తౌ సగుతౌ వన్దే దమ్పతీ జగతాంపతీ.
దేవో మే సగుణః కరోతు భగవా నిష్టార్థసిద్ధిం శివః.'—(భారవివ్యాఖ్యాపీఠిక.)
'జగత్త్రియం బిభ్ర దుపాత్తసత్త్వో వృషేణ గచ్ఛన్ సుఖబోధమూర్తిః
తనా దధానోఽనుపమశ్రియం తాం శివాం శివం వో విదధాతు దేవః.'
పార్వతీరుక్మిణీయపీఠిక.

35. మైసూరుప్రాచ్యలిఖితగ్రంథాలయపట్టిక, 253-5 పు.

36. కావ్యమాల, 57 సంఖ్య, ద్వితీయావృత్తి. 1926. బొంబాయి.

37. చూ. కావ్యాంతశ్లోకము.

38. చూ. II. స. 22 శ్లో.

39. చూ. 62 పుట.

బహుశాస్త్రవైదుష్యమే కాక యీ హరదత్తునకు వ్యాకరణశాస్త్రమునఁ గూలంకష మగుపాండిత్యము గలదు. రాజశేఖరుఁడు కావ్యమీమాంసయందు నుడివినట్లు కావ్యకవి, శాస్త్రకవులలో, హరదత్తుఁ డీరెండవతెగకుఁ జెందినవాఁ డనవచ్చును. అందువలన నీతనికృతి శబ్దశాస్త్రసంప్రదాయప్రచురమై బహుక్లిష్టముగా నుండును. కావ్యదృష్టిచే నీగ్రంథ మంత యుత్తమ మైనది కాకపోయినను వ్యాఖ్యానమునందు వ్యాకరణవిశేషములు, శాస్త్రీయసంప్రదాయములు మిక్కిలి సామర్థ్యముతోఁ జర్చింపఁబడియుండుటచే దీనిని నిరసింపఁదగదు. శబ్దశ్లేషప్రచుర మగునీకృతి, మాఘుని 'శిశుపాలవధము,' మురారి 'అనర్ఘరాఘవము'లవలెనే శబ్దశాస్త్రమున జితశ్రము లగువారికిఁ గాని సుగమముగా నుండదు.

VII. రాఘవపాండవీయము[1]—కవిరాజసూరి.[2]

ఇతఁడు గౌతమగోత్రజుఁడు; తల్లి చంద్రముఖి, తండ్రి కీర్తినారాయణుఁడు, ఇతఁడు వనవాసిలో రాజ్యపాలన మొనరించిన కాదంబప్రభువులయొద్ద సేనానాయకుఁడు; ఇతనికుమారుఁ డగుకవిరాజు కాదంబవంశమునందలి వీరకామదేవుని యాస్థానకవీశ్వరుఁడు. ఈ వీరకామదేవుఁడు మహామండలేశ్వరుఁ డై, హానగల్లు, (Hangal), వనవాసి (Banavasi), పులిగెరె (Puligere) మండలములను బాలించెను. ఇతఁడు పశ్చిమచాళుక్యప్రభువులలో నివాఁడగు నాలుగవసోమేశ్వరునికి సామంతప్రభు వై, శకవత్సరము 1104 (క్రీ. శ. 1182-83) ప్రాంతములందు రాజ్యము నేలెను. హానగల్లునగరమును హొయ్సాల ప్రభు వగు రెండవవీరబల్లాలుఁడు ముట్టడించి, తుదకుఁ, గాదంబుల నోడించి వారిరాజ్యము నాక్రమించెను. పిమ్మట గాదంబులచరిత్ర తెలియవచ్చుటలేదు. కాదంబవంశమునకు మూలకంద మగు ప్రభువు త్రినేత్రుఁ డనియు, నీతఁడు శివభక్తితత్పరుఁ డనియు, జయంతిపురమున నీతఁడు శివప్రతిష్ఠ నొనరించి, అహిచ్ఛత్రపురమునుండి- 32 గోత్రములవారిని- 12000 బ్రాహ్మణులను దీసికొనివచ్చి, వారికి స్థాణుగూఢపురాగ్రహారమున స్థిర

---

1. అ) కావ్యమాల- 62 సంఖ్య. (1897-బొంబాయి), శశధరునివ్యాఖ్యతో.
   ఆ) వ్యాఖ్యతో- గోపాలనారాయణకంపెనీ- బొంబాయి.
   ఇ) ప్రేమచంద్రతర్కవాగీశుని 'కపాటవిపాటికా' వ్యాఖ్యతో- కలకత్తా. 1885.
2. కవినిగుఱించిన వివరము లాతని 'పారిజాతహరణము'న లభించుచున్నవి.

వాస మేర్పఱిచె ననియు జనశ్రుతివలనఁ దెలియుచున్నది.[1] నేఁటికిని ఉత్తరకనరా జిల్లాకు జయంతీక్షేత్ర మని పేరున్నది; మధ్యదేశమునుండి బ్రాహ్మణాగమముఁ గవిరాజు పేర్కొనియున్నాఁడు. కావునఁ గవిరాజుచేఁ బ్రస్తుతింపఁబడిన కామదేవుఁడు వనవాసిలోఁ బాలించిన కాదంబవంశీయుఁడే యని నిర్ణయింపఁగూడును. దుర్గసింహుఁడు(కన్నడకవి)తనపంచతంత్రము[2]లో ననేకసంస్కృతకవులను స్తుతించియున్నాఁడు; ఇతఁడు మఱియొక 'రాఘవపాండవీయము' ను రచించిన జైనకవియగు ధనంజయుఁడు తక్కఁ దక్కినకవులందఱును బ్రాహ్మణులే. కవిరాజును, రాఘవపాండవీయమును దుర్గసింహుఁ డెఱిఁగియున్నచో, నీతఁడు ధనంజయునకు బదులుగాఁ గవిరాజునే పేర్కొనియుండును. దుర్గసింహుఁడు చాళుక్యరాజగు రెండవజగదేకమల్లుని [శక. 1061-1072]యొద్ద సాంధివిగ్రహికుఁడు; కావున మనకవిరాజు శక. 1072 సంవత్సరమునకంటె నర్వాచీనుఁడై యుండును. అందువలనఁ గవిరాజు [శక. 1104 ప్రాంతముల] క్రీ. శ. 12 వ శతాబ్దమునుత్తరార్ధమున జీవించియుండు నని నిర్ణయింపఁదగును.[3]

కవిరాజధనంజయుల పౌర్వాపర్యము:—కవిరాజుకృతిని జూచి యే ధనంజయుఁడు 'ద్విసంధానము'ను రచించె నని ఆచార్యభండార్కర్,[4] డాక్టర్ మెక్‌డానెల్[5] పండితులయభిప్రాయము; కాని పాఠకపండితుఁడు[6]ను, కీత్ పండితుఁడు[7]ను, వేంకటసుబ్బయ్యగారు[8]ను ధనంజయుని కావ్యమే ప్రాక్తన మని వ్రాసియున్నారు. ఇతర ప్రమాణములమాట యటుండ- రాజశేఖరకవి కారోపింపఁబడి, జల్హణాదిసంగృహీత మగు 'సూక్తిముక్తావళి'లోను, 'సుభాషితహారావళి'లోను

1. 'ఆనేతా మధ్యదేశా త్ప్రికవననిదుషాం సోమపాం బ్రాహ్మణానామ్' అని రాఘవపాండవీయమునఁ [I స. 25 శ్లో.] గలదు. దీనినిబట్టి యిందఱుబ్రాహ్మణులకు జీవనోపాధిని గల్పించుట యనుపమకార్యము తనప్రభువగు కామదేవునకే యారోపించెను. ఒకవేళ, కామదేవుని పూర్వులే కాక, యితఁడును విప్రబృందమును మధ్యదేశమునుండి తీసికొనివచ్చి జీవనోపాధి కల్పించియుండవచ్చును.

2. కర్ణాటకకావ్యమంజరి- 6-7.

3. మొదటినుండియు నింతవఱకును, గవిరాజువృత్తాంతము కృష్ణమాచార్యులవారి 'సంస్కృతవాఙ్మయచరిత్ర'నుండి గైకొనఁబడినది.

4. Dr. R. G. Bhandarkar's 'Reports'- 1884-87, pp. 19 ff.
5. 'History of Sanskrit Literature.'
6. J. B. B. R. A. S. Vol. XXI-1 ff.
7. 'History of Sanskrit Literature', P. 137. (1928)
8. J. B. B. R. A. S. (New Series), Vol. III. pp. 134-47 (1927)

'శ్లో. ద్విసన్ధానే నిపుణతాం సతాం చక్రే ధనఞ్జయః
యయా జాతం ఫలం తస్య స తాం చక్రే ధనఞ్జయః.'

అని పొగడ్త నంది, లోకములో వాల్మీకి యవతరించుటతోడ 'కవి' యను నేకవచనశబ్దమును, వ్యాసునిపుట్టుకతో 'కవీ' అనుద్వివచనమును, దండిజననముతో 'కవయః' అను బహువచనమును బుట్టి, 'కవులు, కవులు' అను బహువచనము ధనంజయుఁ డవతరించుటతోడనే యాతనియందే రూఢమై యేకవచనముగా మాఱినదను నిట్టిప్రశంస[1]కు నిశ్చయముగా నర్హుఁడనఁదగు ధనంజయుఁడే తనకంటెఁ బూర్వుఁడైనచోఁ గవిరాజు, సుబంధుబాణభట్టులను వక్రోక్తిమార్గనిపుణులనుగాఁ బేర్కొనినపుడు[2] ధనంజయు నేల పేర్కొనఁడు? అనుశంకకుఁ దగిన సమాధానము లభించుటలేదు. మఱియు ధనంజయుఁడు కవిరాజుకంటెఁ బ్రాచీనుఁడే యగుచో బాణసుబంధుకవిరాజులును, దానును వక్రోక్తిదక్షు లగుకవీశ్వరు లనియు, జగతియం దిఁక వక్రోక్తిమార్గనిపుణులు లేరనియు నేల విద్యామాధవకవి నొక్కి వక్కాణించియుండును?[3]

'రాఘవపాండవీయము'న 13 సర్గములును, 668 శ్లోకములును గలవు. ఈకావ్యముంగూర్చిన మావిపులసమాలోచనము కొంతకాలముక్రిందట నీపత్రికలోనే ముద్రింపఁబడినది.[4] కావున దాని నటఁ జూడఁదగును. ఈకావ్యమున కెనిమిదివ్యాఖ్యానములు గలవు:—1. లక్ష్మణపండితుఁడు. 2. రామభద్రుఁడు. 3. శశధరుఁడు.[5] 4 ప్రేమచంద్రతర్కవాగీశుఁడు.[6] 5.చారిత్రవర్ధనుఁడు. 6. పద్మనంది. 7. పుష్పదంతుఁడు. 8. విశ్వనాథుఁడు- అనువారు రచించిరి.

కవిరాజు ప్రారంభకవితలోనిది కావలయుఁ, 'పారిజాతహరణము'[7] అను

---

1. 'జాతే జగతి వాల్మీకౌ శబ్దః కవి రితి స్మృతః
కవీ ఇతి తతో వ్యాసే కవయ శ్చేతి దణ్డిని
కవయః కవయ శ్చేతి బహుత్వం దూరమాగతమ్
వినివృత్తం చిరా దేత త్కలౌ జాతే ధనఞ్జయే'—ధనంజయనిఘంటువు. II స. 49-50
2. రాఘవపాండవీయము. I స. 41 శ్లో.
3. పార్వతీరుక్మిణీయమునఁ గృత్యాదియందలి 'బాణః సుబన్ధుః' అనుపూర్వోద్ధృతశ్లోకము.
4. ఆం. సా. ప. ప. XVII సం. 2, 3. సంచికలు.
5. నిర్ణయసాగరప్రచురణమున (కావ్యమాల) ముద్రితము.
6. కలకత్తానగరమున- సంస్కృతముద్రాలయమున ముద్రితము.
7. 'A Trienniel Catalogue of MSS.' 1919-'22-Vol.IV- part i-Sanskrit,A. Page 4295; R. No. 2961. Also 'Tanjore Catalogue'—Vol. IV. 4295.

10 సర్గముల యుత్తమకావ్య మొకటి లభించుచున్నది. ఇది తనజనకుఁ డగు కీర్తినారాయణుని ప్రీతికై రచింపఁబడినది. నందనోద్యానమునుండి శ్రీకృష్ణుఁడు పారిజాతమును దీసికొనివచ్చుటయను భాగవతప్రసిద్ధ మగుకథయే యీకావ్యమునందలి యితివృత్తము. శ్లేషాదిక్లిష్టనియమములు లేకపోవుటంజేసి కవిరాజుకవిత యిందత్యంతరమణీయముగా నున్నది. ఈకావ్యమును భోజుఁడు 'శృంగారప్రకాశము'న నుదాహరించుకొనియున్నట్లు మాడభూషి కృష్ణమాచార్యులువారిసంస్కృతవాఙ్మయచరితమువలనఁ దెలియుచున్నది. ప్రస్తుతము బెల్గాము అనఁబడు వనవాసిలో క్రీ. శ. 1120 సంవత్సర ప్రాంతముల రాజ్యముచేసిన కాదంబవంశీయుఁ డగుకీర్తినారాయణునిప్రేరణచే నిది రచింపఁబడె నని చెన్నపురిప్రాచ్యలిఖితగ్రంథవివరణపట్టికలోనున్నది. ఈకీర్తినారాయణుఁడు కాదంబవంశీయప్రభువా ? లేక మసకవిజనకుఁడా? అనుసందేహములు పొడముచున్నవి. మఱియుఁ గవిరాజకృతములుగా—1. కవిరాజస్తుతి[1] (శ్రీకృష్ణస్తవము). 2.మృగయాచంపువు[2]: [గంజాముమండలములోనిదేమో] కేలతి(Kelati)పురమును బాలించిన విచిత్రవిక్రముఁ డనురాజుయొక్క వేఁట యిందు వర్ణింపఁబడినది. ఈకవిరాజు మసకవిరాజుకంటె భిన్నుఁడా, కాఁడా యనువిషయ మీకావ్యములు సమగ్రముగాఁ బరిశోధించినఁగాని తేలనివిషయము.

VIII. రామచరితము[3]—సంధ్యాకరనంది.

క్రీ. శ. 11 వ శతాబ్దమున వంగదేశమున రాజ్యపాలన మొనరించిన రామపాలునిచరిత్రను, శ్రీరామునిచరిత్రమును సంధానముచేసి యీకావ్యము రచింపఁబడెను. రాఘవపాండవీయమును జూచియే యీకవి రామచరితమును రచించియుండె నని యీకావ్యమును సంపాదించి ప్రకటించిన మహామహోపాధ్యాయ, ఆచార్య-హరప్రసాదశాస్త్రిచరణులు వ్రాసియున్నారు. కవియే తనకావ్యమునకు వ్యాఖ్యను రచించియున్నాఁడు. ఈవ్యాఖ్య చారిత్రికదృష్టిని మిక్కిలి యుపయోగమైనది. రామపాలుని రాజ్యపాలనసమయమునందలి యైతిహాసికప్రధానము లగు ననేకవిషయము లిందుఁ గ్రోడీకరింపఁబడి యున్నవి.

IX. హరిశ్చంద్రోదయము[4]—అనంతసూరి.

ఇందు 20 సర్గములు కలవు. కవికాశ్రయుఁ డగుహరిశ్చంద్రుఁ డనురాజుచరి

1. A Tr. Cata. of MSS.- Vol. IV- part i- Sanskrit, A- Page 4815- R. No. 3241.

2. *Ibid.* P. 4783, R. No. 3218.

3- 'Memoirs of the Asiatic Society of Bengal'—Vol, III. pp 1-56.

4. Cata. of Skt. M S S. in Mysore & Coorg. 261.

త్రయము, బురాణప్రసిద్ధి గలసత్యహరిశ్చంద్రునికథయునీకావ్యమున జోడింపఁబడినవి.

X. ద్వ్యర్థినాటకము[1]—కవినామము గాని, యిందలియితివృత్తము గాని తెలియుటలేదు. నాటకనామముగూడఁ దెలియవచ్చుట లేదు.

—: త్ర్యర్థికావ్యములు. :—

XI. అబోధాకరము[2]—ఘనశ్యాముఁడు.[3]

ఇందు శ్రీకృష్ణ, నల, హరిశ్చంద్రులకథలు ముప్పిరిగొని యున్నవి. దీనికి వ్యాఖ్యకలదు. కవి బహుగ్రంథకర్త; అనేకగ్రంథములకు వ్యాఖ్య రచించినవాఁడు. ఇతఁడు మహారాష్ట్రబ్రాహ్మణుఁడు; చాండో [Chaundo or Chande ?] అని యాతనియుపనామము; మానభార్గవగోత్రము; బాలాజీకిఁ బౌత్త్రుఁడు; తల్లి కాశీదేవి, తండ్రి మహాదేవుఁడు; సుందరి, కమల, యని ఘనశ్యామున కిరువురు భార్యలు; వీ రిరువురును విద్యావతులు, గ్రంథరచనమున భర్తకుఁ దోడ్పడుచుండెడివారు. ఈతఁడు 64 గ్రంథములు రచించెనఁట! శాకుంతలము, విద్ధసాలభంజిక, భోజచంపువు, భారతచంపువుల కీతఁడు రచించినవ్యాఖ్య లీతనియుత్తరరామచరితవ్యాఖ్యలోఁ బేర్కొనఁబడియున్నవి; ఛందోఽలఙ్కారములంగూర్చి యాతఁడనేకకృతులను రచించినట్లును, అందు 'ప్రచండరాహూదయదీపిక' యొకటి యనియు—ఉత్తరరామచరితవ్యాఖ్యాపీఠికవలనఁ దెలియుచున్నది. ఇతఁడు పరమశైవుఁడు; క్రీ. శ. 1828-35 వఱకు, తంజావూరులో రాజ్యముచేసిన తుక్కోజీమహారాజునొద్ద సమాత్యుఁడుగా నుండెను.

XII. యాదవరాఘవపాండవీయము—అనంతాచార్యకవి.

ఇతఁడు మైసూరురాజ్యమునందలి యుదయేంద్రపురవాసి. పేరును బట్టియే యిందు భాగవత, రామాయణ, భారతములయందలి కథాసారము, ఒక్క కావ్యముగానే సంయోజింపఁబడినట్లు తెలియుచున్నది. ఇతనికిఁ ద్రివేణి యనుపుత్త్రిక యుండెడిది. ఈమె సంస్కృతమున నెన్నియో కావ్యములను రచించిన విదుషీమణియఁట!

XIII. రాఘవపాండవయాదవీయము[4]—చిదంబరసుమతి.

ఇతఁడు కౌశికగోత్రజుఁడు; సూర్యనారాయణపౌత్త్రుఁడు; తల్లి వేంక

---

1. Scherman's 'Orientalische Bibliographie'—Vol. IX. 1896, (P, 258; No. 4605).
2. Haraprasada Sastri's 'Reports'—Vol. III. x and 66.
3. చూ. పాండురంగవామనకాణేపండితునిపీఠిక- 31 పు. ఘనశ్యామునివ్యాఖ్యతో నుత్తరరామచరితము.
4. D. C. S. MSS. Vol. XX. 7829.

టాంబ; తండ్రి అనంతనారాయణుఁడు; శ్రీనివాసుఁ డీతనిసోదరుఁడు. విజయనగరమున రాజ్యముచేసిన మొదటివేంకటప్రభువు [క్రీ. శ. 1586-1614]న కాశ్రితుఁడై ముల్లాండ్రము గ్రామమున (Mullandrum) నివసించినట్లు తెలియుచున్నది. కవిజనకుఁ డగుననంతనారాయణపండితుఁడే యీకావ్యమునకు 'అర్థపదీపిక' యను వ్యాఖ్య వ్రాసియున్నాఁడు. ప్రతిశ్లోకమునకు మూఁడుకథలకు సరిపడు నట్లుగా సువిపులమైన వ్యాఖ్య వ్రాయఁబడియున్నది.

ఇందు 3 సర్గములును, 155 శ్లోకములును గలవు. మహాకావ్యమునను౦డు వర్ణనము లన్నియు నిట్టిబహుళార్థక కావ్యములయం దుండవు; వీనియందు కేవలము ప్రధానకథాసంగ్రహమునకే ప్రాముఖ్య మొసంగఁబడును. ఇందలి యన్ని కథలకు సాధారణము లగుకొన్ని వర్ణనము లెడనెడ నుండును. ఈతనియితర కృతులు 1. భాగవతచంపువు:—పేరునుబట్టియే యిందు భాగవతకథ వర్ణింపఁబడినట్లు తెలియుచున్నది. 2. పంచకళ్యాణచంపువు:-ఇందు రామ, కృష్ణ, విష్ణు, శివ, సుబ్రహ్మణ్యుల వివాహములు వర్ణింపఁబడియున్నవి. దీనికిఁ గవియే యొకవ్యాఖ్యను రచించియున్నాఁడు.

XIV. రాఘవయాదవపాండవీయము—రాజచూడామణి.

[క్రీ. శ. 17 వ శతాబ్ది] విశ్వామిత్రగోత్రజుఁ డగునీరాజచూడామణి దీక్షితులు రత్నఖేటశ్రీనివాసదీక్షితునికిని గామాక్షికిని బుత్త్రుఁడు; అర్ధనారీశ్వర దీక్షితునికిశిష్యుఁడు,అనుజుఁడును. ఉపనయనమునకుఁ బూర్వమే యీతఁడు కావ్యనాటకాలంకారసాహిత్యముల దృఢవ్యుత్పత్తినంది, మనోహరకావ్యనిర్మాణదక్షుఁడాయెను. ఈతనిగ్రంథములు 24. తన్నిర్మితకావ్యదర్పణము నంతమునఁ జేర్కొనఁబడినవి. అందుముఖ్యములు:—1. శృంగారసర్వస్వభాణము. 2. భోజచంపూపూరకమగు యుద్ధకాండము. 3. భారతచంపువు. 4. రత్నఖేటవిజయము. 5. మంజుభాషిణి యనురామకథ. 6. కంసవధ. 7. రుక్మిణీపరిణయము. 8. కమలినీకలహంసనాటిక. 9. ఆనందరాఘవనాటకము. 10. అలంకారచూడామణి. 11. చిత్రమంజరి. 12. రాఘవయాదవపాండవీయము. మఱియు 13. రఘునాథభూపవిజయము- 14. కాంతిమతీపరిణయము. 15. సాహిత్యసామ్రాజ్యము, అనునవి కూడ నీతని కృతు లని బాలయజ్ఞవేదేశ్వరుఁడు తనరుక్మిణీపరిణయవ్యాఖ్యారంభమునఁ జేర్కొనియున్నాఁడు. త్ర్యర్థకములును, మంజులములు నగుపదములతో నీతఁడు రామకృష్ణపాండవులకథను మనోహరముగారచియించినట్లు పండిత శ్రీ టి. యస్. కుప్పు

స్వామిశాస్త్రిగారు 'కమలినీకలహంసము'నకు వ్రాసినపీఠికలో నుడివియున్నారు.

—: బహుళార్థకకావ్యములు. :—

XV. నలయాదవపాండవరాఘవీయము—కవి ?

ఈగ్రంథమును గూర్చినవివరములు అపర్టుపండితుఁడు (G. Oppert) ప్రచురించిన తాళపత్త్రగ్రంథవివరణపట్టిక (6595)లో నున్న వని గైక్వార్ ప్రాచ్యగ్రంథమాలలోఁ బ్రకటింపఁబడిన రామచంద్రసూరి 'నలవిలాస'నాటకముయొక్కపీఠికలోఁ గలదు.

XVI. పంచకల్యాణచంపువు[1]—చిదంబరసుమతి.

ఈకావ్యమునుగుఱించి, తన్నిర్మాతనుగుఱించియు XIII పేరాలోఁ జూడఁదగును. ఇందు 2 స్తబకములు గలవు; కవియే 'శబ్దశాణోపల'మను వ్యాఖ్యను రచించెను.

XVII. సప్తసంధానమహాకావ్యము[2]— మేఘవిజయగణి [క్రీ. శ.17వ శతాబ్ది]

ఇతఁడు జైనసన్న్యాసి, కృపావిజయుని శిష్యుఁడు, జైనగురుపరంపరలో హీరవిజయునికంటె నైదుతరములు నవీనుఁడు. ఇతనికిఁ గావ్యవ్యాకరణ న్యాయ జ్యోతిషములలో నత్యద్భుతపాండిత్యము గలదు. ఈశాఖలలో నీతఁడు రచించిన గ్రంథరాజము లనేకములు పండితామోదమును బడయుచున్నవి. ఇతని 'హైమకౌముది' యే భట్టోజీదీక్షితుని 'సిద్ధాంతకౌముది' కాదర్శగ్రంథ మని కొందఱు పండితులతలంపు. ఈ 'హైమకౌముది' క్రీ. శ. 1669లో రచియింపఁబడినది. ఇతని 'సప్తసంధానకావ్య' మీతఁడెంతటిమహాకవియో తెలుపఁగలదు. అతిసరళ మగు భాషలో నిం దేడుకథలు సంధానింపఁబడి యున్నవి. ఇందు వృషభనాథుఁడు, శాంతినాథుఁడు, పార్శ్వనాథుఁడు, నేమినాథుఁడు, మహావీరుఁడు ననుజైనతీర్థంకరులయొక్కయు, శ్రీకృష్ణ, బలదేవు(బలరాము)ల కథయు వర్ణింపఁబడినది. తొమ్మిదిసర్గములు గల యీకావ్యమున నేకథ లేడును మంజులపదగుంఫనముతో ధారావాహికముగా రచింపఁబడినవి. దీనినిబట్టి సంస్కృతభాషయొక్క యంతస్సారము విశద మగుచున్నది. హేమచంద్రుఁడు 'సప్తసంధాన'మను నొక కావ్యము రచించినట్లును, అది యుత్సన్న మైనట్లును జనశ్రుతి గలదు; ఆలోటును మేఘవిజయగణి పూరించెను. ఇతని యితరకృతులు:—i. దేవనందాభ్యుదయము-[3] 7 సర్గములు.

---

1. Tanjore Catalogue. IV. 4257-8.
2 బొంబాయిలో హరగోవిందదాసు- దీనిని టీకతోఁ బ్రకటించెను.
Vide also 'Indian Antiquary'—VIII. 55.
3. 'యశోవిజయజైనగ్రంథమాల'లోఁ గొంతవఱకు ముద్రితము- భావానగరము.

క్రీ.శ. 1671సం॥న రచింపఁబడెను. ఇందు విజయదేవసూరిచరిత్ర వర్ణితము. ii. శాంతినాథచరితము: ఈరెండుకావ్యములయందును 'శిశుపాలవధ, నైషధీయచరితము' లలోని పాదములను సమస్యగాఁ గైకొని తనకవితానైపుణ్యమునువిశదీకరించెను. iii. దిగ్విజయమహాకావ్యము: 13 సర్గములలో విజయప్రభసూరిజీవితము వర్ణింపఁబడెను. iv. యుక్తిప్రబోధము: పరమతసిద్ధాంతఖండనాత్మక మగు నాధ్యాత్మిక నాటకము. (Allegorical drama) v. మేఘదూతసమస్యాలేఖ: ఇందుఁ గవి తనమతాచార్యుఁడగు విజయప్రభసూరియొద్దకు మేఘుని దూతగాఁ బంపుట వర్ణితము. ఇది క్రీ. శ. 1671 సం॥లోఁ బూర్తికావింపఁబడెను. ఇది విజయదేవగురుస్తోత్రాత్మకము. కాళిదాసునిమేఘదూతయందలి నాల్గవపాదములను సమస్యగాఁ గొని యీకావ్యము రచింపఁబడెను. ఈచమత్కారము జినసేనుని పార్శ్వాభ్యుదయములోను, చేతోదూత, నేమిదూత, శీలదూతలయందును గానవచ్చుచున్నది.

XVIII. శతార్థకావ్యము[1]: సోమప్రభాచార్యుఁడు. [క్రీ. శ. 12 వ శతాబ్ది]. బహుళార్థకకావ్యరచనమున నితఁడు మిన్నందెను. ఈకావ్యమున నొక్క శ్లోకమే నూఱువిధములుగా నన్వయింపఁబడినది. ఇందువలన నీతనికి 'శతార్థిక' కవి యని బిరుదు వచ్చెను. ఇది క్రీ. శ. 1177 సంవత్సరప్రాంతముల రచింపఁబడెను. వ్యాఖ్యానారంభమునఁ గవియే యీశ్లోకమునకుఁగలనూఱర్థములకు సూచికనైదుశ్లోకములలో నొసంగెను. మొదట 24 గురు జైనతీర్థంకరుల వృత్తాంత మొసఁగఁబడెను. పిమ్మట బ్రహ్మ, విష్ణు, నారద ప్రభృతి వైదికదేవతల పరముగా నన్వయింపఁబడెను; తరువాతఁ గవి తనకు సమకాలికులగు వాదిదేవసూరి, హేమచంద్రాచార్యుఁడు, జైనమతాచార్యులు, జయసింహదేవుఁడు, కుమారపాలుఁడు, అజయదేవుఁడు, మూలరాజు, గుజరాత్ దేశమున రాజ్యముచేసిన నలుగురుచాళుక్యరాజులు, సిద్ధపాలకవి, నాఁటినాగరకాగ్రణి యొకఁడు, తనకు గురువులగు అనితదేవ, విజయసింహులు-వీరిపరముగా నీశ్లోకమన్వయింపఁబడెను. తుదకు స్వపరముగాఁ గూడ నీశ్లోకమును గవి యన్వయించుకొనెను. తన్ను గుఱించి యొకానొకశిష్యుఁడు రచించిన యయిదుశ్లోకముల ప్రశస్తిని గావ్యాంతమునఁ జేర్చెను. 'శృంగారవైరాగ్యతరంగిణి'[2]యను నీతిబోధక మగుకావ్యమును గూడ నీతఁడు రచించెను.

1. 'కుమారపాలప్రతిబోధము'- పీఠిక. (గైక్వాడ్ప్రాచ్యగ్రంథావళి.)
2. కావ్యమాల, బొంబాయి.

మిచ్చితి తోడి మానికము లేగతిఁ జిక్కిన వన్న[1] నాభటుం
డిచ్చఁ దలంకియుం దలఁక కిట్లనియెం గరము ల్మోగుడ్చుచున్. ౯౩

గీ. మొదల సెట్టిచేతఁ బదిరత్నములుఁ గొని, మగిడి వచ్చుచోఁ గ్రమక్రమమునఁ
బార్థివేంద్ర నాకు భాగ్య మింకినభంగిఁ, బెద్దయడవిలోనఁ బ్రొద్దుగ్రుంకె. ౯౪

వ. అక్కడ మఱియు నొక్క చిక్కుగలిగె. ౯౫

సీ. ధూళిపర్వఁగ వడిఁ దూర్పువాఱెడుగాడ్పు సారతురంగప్రసార మనఁగ
సంపూర్ణజలమదశ్యామలాకృతు లైన యంబుదంబులు కుంజరంబు లనఁగ
భూరిగర్జితములు భేరీరవములన మెఱపు లాయుధముల మెఱుఁగు లనఁగఁ
గేకినాదములు మహాకాహళము లనఁ జాతకంబులు భృత్యసంఘ మనఁగ
శక్రచాపము[2] విజయధ్వజం బనంగ, నొప్పి భూతవిహిత[3] జీవనోదయమున
నవనినాయక నీదువాహ్యాళిధాటి, ననుకరించుచుఁ దోఁచె వర్షాగమంబు. ౯౬

సీ. తొలితొలి సన్నంపుఁదుంపురు లొలుకఁగా వెసఁ దిమితిమి యని[4] ముసురువట్టె
బిసబిస యని గాలి బెట్టుగాఁ బెటపెట గటికలంతంతలు చినుకు లురిలెఁ
బిడుగు పెళిల్లునఁ బడియెనో యనఁగను గడిఁదియుర్ములు బెడబెడ యనంగఁ
గ్రొక్కారుమెఱుఁగు తళుక్కని మెఱయఁగాఁ బాసియుఁ జీఁకు చూపఱఁ బెనంగ
నించి కడవలు వడిఁ గ్రుమ్మరించినట్లు, పాము వ్రేలాడఁగట్టినభంగి దోఁప
వాన బోరునఁ గురియంగ వఱదనుండి, మిట్టుఁ బల్లంబు నొక్కటై మేరమీఱె.

ఉ. దండడి దండశూకసమధారలు తోరము లై పడంగ మ
ధ్యందినవేళ యైన నభ మంతయుఁ జీకొని చీఁకుపర్వ న
క్రందినచిహ్నముల్లఱవఁగా నటు బోరన వాన వట్టి దై
నందినకల్పమో యిది యనన్ జలపూరము నిండె ధారుణిన్. ౯౮

వ. అట్టి వర్షోత్కర్షంబున మార్గంబు జలదుర్గమం బైన- ౯౯

క. తత్కాలమ్మున నిలువక, యుత్కోచము చేసి తప్పియును భవదాజ్ఞా
సత్కారముఁ దలఁపుచుఁ[5] జని, యుత్కాలజలాఢ్య[6] మైన యొకనదిఁ గంటిన్.

గీ. అచట నిలుచునంత నవ్వాన వెలియఁగ, నొకఁడు వచ్చె వాని యొద్ది కేగి
దైన్యమొంది యేఱు దాఁటించు మని వేఁడు,కొనిన నాతఁ డీయుకొనక పలికె.

క. వినుము మహానది దాఁటుట,యును గురుఁ బ్రార్థనిందయును ధర్మసభా
జనవైరము దైవతలం,ఘనమును బఁకింప హానికార్యములు సుమీ. ౧౦౨

1. మతితెమ్మిఁక నైదునుగాక నాకు నైదిచ్చితి—ఐదునునాకు నిప్పుడీవిచ్చితి- 2. చక్రవాకము, 3. నొప్పు-భూగోళహితజీవ- 4. వెసనిడిమిటియని 5. నలుపుచు 6. ఉత్కల్లోలాఢ్య.

క. నారీహృదయంబును వ్యవ,హారనిజంబును నదీజలాపూరంబుం
జోరుని ధర్మస్థితియును, వైరుల చెలిమియును నమ్మవల దెవ్వరికిన్.[1] ౧౦౩

క. అనలముఁ బన్నగమును దు,ర్జనుఁ డుదకముఁ గపియు[2]బ్రహ్మచారియు వారాం
గనయును నృపుఁ డగసాలెయుఁ, దనవా రని నమ్మవలదు తత్త్వజ్ఞనకున్. ౧౦౪

క. అనవుడు నివి నీతులు గా, వన వచ్చునె విభునితోడ నాడినపంతం
బున నీపదిరత్నంబులు, గొని చని దర్శించి రాజుఁ గొలువఁగవలయున్.

క. తలకొను మని ప్రార్థించిన, వలనుగ నాకార్యగౌరవ మ్మెఱిఁగి యతం
డలయక యిది సం దనుచును,వలనొప్పఁగఁ బుంటిచేయి పట్టినభంగిన్. ౧౦౬

గీ. అవనిపాలుఁ గొల్వ నవసరం బైనచోఁ, జాలు నింతవడి విచార మేల
మైకమానికంబు లందు నా కిచ్చిన, సిట్టెయవలిదరిని బెట్టువాఁడ. ౧౦౭

వ. అనిన. ౧౦౮

సీ. అడిగిన రత్నంబు లన్నియు నిచ్చితి నేని రాజద్రవ్యహాని పుట్టు
నీఁజెల్ల దని యున్న నీదినం బిచ్చోటఁ దప్పెనా రాజాజ్ఞ దప్పఁ గలుగు
నిలలోని ధనికుల యిండ్ల హయంబులు ధనధాన్యములును గాంచనముమణులు
మృదులాంబరంబులు మృగమదకర్పూరచందనంబులుఁ బరిచారగణము
దానధర్మములు సమాన మై యుండును, వానికంటె భూమివరుని కలిమి
యెక్కుడగుచుఁ జెల్లు నొక్కరాజ్యంబున, రాజ్యమనఁగ నాజ్ఞ పూజ్య మగుట.[4]

వ. అని విచారించు నెడలఁ దొల్లింటి నీతి తలంపునం బడియె. ౧౧౦

క. ధనమునకు దానమును దప, మున కాచారమును రాజ్యమున కాజ్ఞయు జీ
వనమునకు యశము విద్యకు, వినయంబును నీతులకు వివేకము ఫలముల్[5].

క. ధరఁ దగువారలకుఁ దిర, స్కారణంబును సతుల కొండు శయ్యయు నుర్వీ
వరులకు నాజ్ఞాభంగము, నరి నివి యాయుధము లేని చావులు గావే. ౧౧౨

మ. అని చింతించి ధరాతలేంద్ర భవదీయాజ్ఞాసముల్లంఘనం
బున కే నోర్వక యేనుమానికము లాపూర్ణాపగాతోయలం
ఘనపణ్యంబుగ నిచ్చినం గొని లతాగ్రగ్రంథిచే నన్ను నే
పున బంధించి రయంబుతో నతఁడు తత్పూరంబు దాఁటించినన్. ౧౧౩

---

1. నారుల, వ్యవహారుల, చోరుల, వైరుల యని చిన్నయసూరిగారి పాఠము. 2. బాధికలు ను దుర్జనుండును గన్యకయు-దుర్జనుఁడు జలంబులును. 3. సిట్టె యవలిదరిని- చిన్నయసూరి. సిట్టె= ప్రవాహము. 4. యెక్కుడై చెలంగుచెల్ల దేశంబుల, రాజునాజ్ఞ చాలఁ బూజ్యగుటు. 5. బల ముల్-చిన్నయసూరి.

గీ. అరుగుదెంచి నీపదాంబుజంబులు గనుఁ,గొంటి నాజ్ఞఁ నడప[1] గంటి నేఁడు
రాజుసెలవు[2] లేక రత్నంబు లిచ్చిన,తప్పునకును శిక్ష దలఁపు నాకు. ౧౧౪

క. అనవుడు నృపుఁ డుత్తమమణి,ధన మిచ్చియు విఘ్నమైన తఱి నాజ్ఞాలం
ఘన మొనరింపక వచ్చితి, వని మెచ్చుగఁ జేతి మణులు వానికి నిచ్చెన్. ౧౧౫

ఉ. కావున విక్రమార్కు సరిగావు నృపాలక చాలు నింటికిం[3]
బోవుట మేలు నాఁగ విని భోజుఁడు భిన్నముఖారవిందుఁడై[4]
భావములోన నాతని ప్రభావము నీఁగియు మెచ్చుచున్ సుహృ
ద్భావరయుక్తుఁడై మగిడి పోయెను నెంతయు వింతచొప్పునన్[5]. ౧౧౬

వ. ఇట్లు పంచమద్వారంబున నుండి మగిడి మఱియు నుత్సుకుం డై. ౧౧౭

—: ఆఱవబొమ్మ కథ :—

క. లక్ష్మీనాయకసాయకుఁ, బక్ష్మలనయనాంకవామభాగుని ఘనునిన్
లక్ష్మాహిమకరధరు రజ,తక్ష్మాధరసదను మదనదమనుం గొలుతున్. ౧౧౮

గీ. అనుచుఁ గడఁగి భోజుఁ డట గొన్నిదినములు, చనిన విబుధవందిజనులఁగూడి
యింద్రభద్రపీఠ మెక్కు లగ్నంబులోఁ, బొంతఁ జేరునంత బొమ్మ పలికె. ౧౧౯

క. నిలు నిలువు విక్రమార్కుని, కొలఁదిని నిర్వ్యాజదానగుణ మటు నీకుం
గలుగక యెక్కం బూనుట, చెలఁగి నపుంసకుఁడు బోటిఁ జేరుట సుమ్మీ. ౧౨౦

క. నావుడు భోజనృపాలుఁడు, భావంబున సిగ్గు గదురఁ, బాంచాలిక ! నీ
వావిక్రమార్కువితరణ, మే వెరవున నొదవెఁ జెప్పు మేర్పడ నాకున్. ౧౨౧

క. అనవుడు నాపుత్త్రిక యి, ట్లనియెం జిఱునవ్వుతోడ నవనీనాథా
విను మొప్పుగఁ జెప్పెద నా, జననాయకు దానగుణము సామాన్యంబే. ౧౨౨

క. సమరస్థలిఁ గపికేతుఁడు, విమలపుకోస్థాలనమున వృషకేతుఁడు మా
నమున నహికేతుఁ డాకృతి, సమతను ఝషకేతుఁ డనఁగ జగతిం బరఁగెన్.

ఉ. అట్టి గుణంబులుం గల ధరాధిపుఁ డందఱఁ దండ్రి భంగిఁ జే
పట్టి విని ద్రబుద్ధిఁ బరిపాలన చేయుచు నుండఁగాఁ బ్రజల్
దట్టము లైనసంపదలఁ దారు కుబేరుని పెంపు మీఱి యే
పట్టున దానధర్మములుఁ బాడియుఁ దప్పక యొప్పి రప్పురిన్. ౧౨౪

వ. ఇట్లు రాజ్యం బఖిలజనమనోరంజకం బగుచుండ. ౧౨౫

---

1. దిరుగ. 2. రాచసెలవు 3 విక్రమార్కునికిఁ గల్గు గుణంబులు చాల వింటికిం- 4 భిన్న
ముఖాబ్జతేజుఁడై. 5. భోజుఁడు పోయెను వొంటి చొప్పునన్.

సీ. కనికని మానినీజనమనోధనములు తొలితొలి గెలుచువాఁడు దొడ్డకాఁడు
పువ్వురెమ్మలకు లేమవ్వ మెక్కించుచు నంగజుతో నాఁడు సంగడీఁడు
రాచిల్కగములకు వాచవిఁ జుబ్బనచూఱగా[1] నొనరించు సొంపుకాఁడు
కోకిలంబుల కెల్ల మూకభావంబులు విడిపింప నడరెడు వెజ్జుతేఁడు
తేఁటికదుపులకును దేనెతోఁ బుప్పొడి, మేపి మరపనేర్పు తీపులాఁడు
ప్రాఁకులకు ముదంబుఁ బ్రాయంబు వాటిల్ల,వింతఁ దోఁచె భువి వసంతుఁ డంత.
వ. అప్పు డామలయాచలంబు నుండి. ౧౨౮
క. వే చని చని ఫణిసతులకు, వాచవి పుట్టించి [2]రత్నవతి యనునదిలో
వీచికలఁ దోఁగి[3] మెల్లన, వీచెం దెమ్మెరలు మరునివీచోపు లనన్. ౧౨౯
క. మరుఁ డరుదేరఁగ ముందఱఁ, దిరువీథులు దుడుచుకరణిఁ దిరుగుచుఁ బవనుం
డిరవుచెడ వీవ జడియఁగఁ, దరువులఁ గారాకు ధరణిఁ దఱచై రాలెన్. ౧౩౦
క. బలిమియుఁ గలిమియుఁ జెలిమియు, నలవడ వచ్చిన వసంతుఁ డనుచుట్టముతోఁ
గలసిన నెలకొను పులకల, మొలకల క్రియఁ దరుల మొత్తముగఁ జిగురొత్తెన్.
క. చెలరేఁగి మరుఁడు విరహులు, దలఁకంగా దండుగదలు తఱి నతనికి మా
వులు మొదలుగఁ దలకొనుబహు, దళములనువసంతుఁ డపుడుదగ మొనదీర్చెన్.
క. దీపంబుల క్రియఁ బువ్వులు, దీపింపఁగ మోదుఁగులు మది న్విరహులకుం
దాపంబు లినుమడింపఁగ, రూపించిన మన్మథాగ్నిరూపము దాల్చెన్. ౧౩౨
క. శ్రీరమణీయవసంతో,దారవ్యాకోచకుసుమతతి వనలక్ష్మీ
భూరివిభూషణభాండా,గారంబులకరణిఁ గర్ణికారము లొప్పెన్. ౧౩౩
క. బహుకిసలయఫలసుమనో,విహితోత్సవపికశుకాళివిహరణసౌఖ్యా
వహమహనీయగృహశ్రీ, సహజము లై చూడ నొప్పె సహకారంబుల్.
సీ. ఫలరసంబులఁ గూడి యలుఁగులు వాఱెడి పూఁదేనియలు వారిపూర మనఁగ
సాంధ్రమధూళికాస్యందమందానిలస్ఫురణంబు తరగల పొం దనంగ
శుకతుండ సదృశకింశుకముకుళంబుల కాంతులు విద్రుమౌఘంబు లనఁగ
మవ్వ మెక్కిన వెలిగొజ్జఁగ లెల్లను శంఖమౌక్తికఫేనసంఘ మనఁగఁ
దత్పరాగధూసరోత్పతద్భ్రమరాళి, శీకరంబు లనఁగఁ జెలువు మీఱి
యుదధిభంగిఁ దత్పురోద్యానవనభూమి, మాధవాశ్రయమగుమహిమఁ దాల్చె.
ఉ. గంధవహుండు వేగరి పికంబులు గాయకపంక్తి మత్తపు
ష్పంధయము ల్బలంబు శుకసంఘము మంగళపాఠకుల్ మహో

1. గుబ్బనచూఱ- చిన్నయసూరి. 2. రత్నవతి యనునదిలో. 3. దూఁగి.

బంధురకార్యవాది నిజబంధుఁడు చంద్రుఁడు మంత్రిగాఁగ గ
ర్వాంధుఁడు మన్మథుండు దనయాజ్ఞ దలంబుగ నేలెఁ దత్పురిన్. ౧౩౮
క. తత్సమయంబున భూవరుఁ, డుత్సాహము రాజ్యవృద్ధియును మెఱయ వసం
తోత్సవ మొనరింపుద మని, యుత్సుకుఁ డై కదలె వైభవోద్రేకమునన్.[1]
వ. తదనంతరంబున. ౧౩౯
సీ. మంజులమంజీరశింజారవంబులు పీనుల కందంద విందు లొసఁగఁ
గాంచన కాంచీప్రకాశవిలాసముల్ వలపుల పసిఁడి వన్నియ నిగుడ్పఁ
దారహారోజ్జ్వలస్తనకుంభదీప్తులు ముఖచంద్రకళలతో ముచ్చటాడఁ
దాటంకరోచులం దఱిమిన కన్నోఁగ మెలఁకువ లిరుదెస మెఱుఁగులీన
జల్లిముత్తియములు మొల్లపూదండలు, దల్లితోడుభంగిఁ దడఁబడంగ
వలయరత్నరుచులు కెలఁకులఁ బొలయుంగఁ, దలిరుఁబోఁడు లెదుర నిలిచి రిట్లు.
వ. మఱియుం దదనురూప సఖీజనంబులును, భవ్యసుగంధద్రవ్యహస్తంబు లగు పరిచారికాగణంబులును, విట నట పీఠమర్ద విదూషక వైతాళిక వందిబృందంబులును, భూషావిశేషభూషితదేహంబు లగు నుత్సవసందర్శనాగతోత్సుక సందోహంబులును జేరి యక్కడక్కడ నిరుపక్కియల నిలుచునప్పుడు. ౧౪౦
క. ఒనరించినసీలని నడగని, బొల్లనిఁ, గత్తలాని, గైరని, సారం
గని, జారని, జన్నని, నిమ,వని మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁ డెకూరన్.?
క. అక్కడ నొయ్యనఁ బచ్చల, పక్కెరతురగంబు నెక్కి పతి గదలుచు సాం
పెక్కెఁ దనచిలుకవారువ, మెక్కి వసంతునకు మారుఁ డెదురేగు క్రియన్.
శా. రాజశ్రేష్ఠుఁడు వాగె సన్నల గతుల్ ప్రాజిల్ల రేవంతు న
ట్లాజాడం బురికొల్పునట్టి గతితో నమ్మేరగా మెల్పఁ దా
నాజాడం బురికొంచు నట్టి వడితో నామేరఁ దానిల్చుచున్
వాజీంద్రంబు మనోజవం బనఁగ నిర్వ్యాజోద్ధతిం దేలఁగన్. ౧౪౩
క. విద్యుల్లతలకు నెనయగు, హృద్యాకృతులైన వనిత లేతేర మహా
వాద్యంబులు మ్రోయఁగ నృపుఁ, డుద్యానవనాంతభూమి కొయ్యనఁజనియెన్.
మ. చని యచ్చోట విభుండు చేరె సుమనోజాలప్రవాళావళీ[2]
జనితానేకసకామపంచశరచంచచ్చాపవల్లీగుణ
ధ్వనిశంకావహఝంకృతిప్రవిలసత్సంగీతభృంగాంగనా
ఘనసంతోషవిశేషకల్పలతికాకందంబు మాకందమున్. ౧౪౫

1. వైభవోత్సేకము. 2. జాలాప్తలీలావనీ.

వ. తత్ప్రదేశంబున శంబరభేదివేదికాకృత్యంబులు నివర్తించునంతకుం గృతవాహ
నారోహుండై యంకురిత కోరకిత ఫలిత ఫలినంబుల నవలోకించుచున్నయెడ
విదూషకుం డొక్క చోఁ జోద్యభేద్యంబుగాఁ బద్యంబు చెప్పి మామిడి సిరి
వడయ వ్రాసితిఁ బత్రిక యందుకొన నసక యవధరింపు మిది తగు ననుచు
నాశ్రయించినవారికి మామిడి కామునిగెలుపుంగలిమికి దుంప యగుననునర్థం
బుగలుగ నొకయాకున వ్రాసి చేతి కిచ్చె నది యెట్లనిన:— ౧౪౬
క. మాకంద మలరవ్రాసితి, మాకంద మనాక చూడు మాకందమిటన్
మాకంద మనుచుఁ జేరిన, మాకందము మదను జయరమాకంద మగున్.
వ. ఇట్లున్న నది చదివి చిఱునవ్వుతో నవ్విభుండు జాణ వవుదు వని పరిణమిం
చిన నతండు చందనాశ్రితవృక్షసౌరభంబుగతి మాకు నిది నీప్రభావంబున న
య్యె నని కొనియాడి మఱియును. ౧౪౮
క. నీ కెన యగు నాశ్రితర,క్షాకుశలత్వమునఁ దన్నుఁ గలసినపుణ్యా
శ్లోకపికమధుకరముల న,శోకంబులఁజేయు నిది యశోకంబు చుమీ. ౧౪౯
క. వికలంబుగ నీవాసన, సకలంబును బువ్వులందు సంపూర్ణముగా
వకుళంబులందు రోలం,బకులం బిది దీనిఁ జూడు పార్థివముఖ్యా. ౧౫౦
క. భిన్నాగమ బలశంబర,భిన్నాగ మనంగ మిగులఁ బెంపొందిన యీ
పున్నాగ మవధరింపుము, పున్నాగమనోజ్ఞకీర్తి పుణ్యాగణ్యా. ౧౫౧
క. కంబూపమహంసలనిల,యం బూర్జితమూలబంధ మంభోనిధిగా
జంబూవృక్షముఁ జూచితె, జంబూద్వీపంబుసరి నిజం బూహింపన్. ౧౫౨
క. సంచితపింఛసమంచిత, పంచాయుధమరకతాతపత్రం బన ని
శ్చంచలశాఖాంచిత మగు, చించావృక్షంబుఁ జూడు చిత్తజరూపా. ౧౫౩
వ. దీనిప్రభావం బే మని వర్ణింపంబోలు. ౧౫౪
క. చింత మది లేక మనుజులు, చింతించినకోలఁదిఁ జవులు చేకూర్చుచు ని
శ్చింతులఁగా నొనరించెడు, చింతకు సరి గలదె లోకచింతామణికిన్. ౧౫౫
క. ఈచింతపంటిసరిగా, నోచెల యమృతంబుఁ జెప్ప నొప్పునె దానిన్
వాచవి గొని తమజిహ్వల, నేచవులును లేక చెడరె యింద్రాది సురల్.
క. భ్రాంతి వడి కల్పవృక్ష,ప్రాంతంబునఁ గూడుఁ గూర్చుఁ బట్టక సురల
శ్రాంతంబు దీనికై మదిఁ, జింతించుటఁ జేసి పరఁగెఁ జింత యనంగన్. ౧౫౭
క. మును జిగురుచఁ బువ్వన నో,మనగాయుల దోరపండ్ల మఱి యీరఁగఁబం

డినపండ్ల నెల్లకాలముఁ, దనియఁగఁ జవు లొసఁగ నొండు తరువులు గలవే.[1]
క. ఉడుపతి తనలో నమృతము, గడలుకొనియుఁ బెక్కు చవులు గానక కృశుఁ డై
విడిచినకళ లన్నియు నీ, గొడిసెల రూపమునఁ జింత గొలువఁగఁ బోలున్.
క. వెస నిర్మించిన బ్రహ్మకు, రసికుఁడు మ్రొక్కుచు ఫలము రంజిల్లఁగ ష[2]
డ్రసములలో నిది సమలేదు, దెసఁ గని నోరూరు నాదిదేవునికై నన్. ౧౬౦
గీ. గరిత లేని యిల్లు దొర లేని తగవును, జింతపండు లేని వింత చవియుఁ
జనవు లేనికొలువు శశి లేని రాత్రియు, ముక్కు లేనిమొగము నొక్కరూపు.
మ. అని యిబ్బంగి విదూషకుండు చనవున్ హాస్యోచితం బైన చొ
ప్పునఁ దద్జ్ఞత్వము నేర్పడం బలుకుచు న్నాభర్తకు న్వాగ్వినో
దనసౌఖ్యంబులఁ బ్రొద్దుపుచ్చునెడ నుత్సాహంబుతోఁ గామిను
ల్వనసౌందర్యవిలోకలోలమతులై వర్తించి రయ్యెడన్. ౧౬౨
క. అడుగులఁ గెందలిరాకులఁ, దొడవులఁ గ్రొవ్విరులఁ గురులఁ దుమ్మెదగుములం
దడఁబడఁ బడఁతులు బెడఁగడ, రెడు నడగలతీవెలనఁ జరించిరి కడఁకన్. ౧౬౩
సీ. ఎలమావిజొంపంబు లివె సూడుమనుచు నొండొరులకుఁ జూపుచుఁ దిరుగువారుఁ
గరములఁ బల్లవోత్కరములఁ దడఁబడ డాయుచుఁ బువ్వులు గోయువారుఁ
బొలుపారఁ దనువులు పుష్పవల్లులతోడఁ గూడ డాఁగురుమూఁత లాడువారుఁ
దిన్నని యోలలఁ దీపులు రెట్టింపఁ దీఁగె యుయ్యేల లెక్కి తూఁగువారుఁ
బువ్వుఁదేనియఁ గురియంగఁ బొన్న లెక్కి, మెఱపులట్లుం బువిరులకు మెలఁగువారు
నగుచు బాలికలు వనవిహారలీల, లెనయఁ జెలఁగిరి వనలక్ష్ము లనఁగ నచట.
ఉ. వెన్నలి వ్రేలఁగాఁ బిఱిఁది వ్రేఁకట మొయ్యనఁ గ్రింది కీడ్వఁగాఁ
జన్నులమీఁదఁ గ్రిక్కిఱిసి సందెటిదండలు పొంతనిక్కఁగా
సన్నపుఁగౌనుదీఁగఁ గడుసన్నముగా మునివ్రేళ్ల నిల్పి తాఁ
బొన్నలు గోసెఁ జేతులను బుప్పొడి యొప్పెడుకొమ్మ కొమ్మలన్. ౧౬౪
ఉ. అత్తఱి సత్తలోదరుల కందఱు కందుల కందరాని పూ
గుత్తులఁ జూపి చేకొలఁదిఁ గోయుఁడు మీ రని గ్రుచ్చి వానికై
యెత్తుచుఁ జేయి దప్పె నని యించుక జాఱఁగ నిచ్చి యక్కులన్
హత్తుచు నంగసంగసుఖ మందిరి కొందఱు ప్రేమఁ గాముకుల్. ౧౬౫

1. జవు లొసఁగుచుండుతరువులు గలవే-నిట్టితరువులుఁ గలవే. 2. రసికుఁడు "హాణ్ణికి మన్నకె, నొసవిరాయనుచుఁ గన్నఁడీఁడు నుడువఁడె.

ఉ. దేహము లాకుఁదీఁగెలకుఁ దేఁకువ సూప నవీనగుచ్ఛక
గ్రాహక లైనకాంతలకు ఘర్మజలం బుదయించుచుం బ్రియ
స్నేహరసాకృతిం జెలువు చేకొనఁగా మకరందబిందు సం
దోహనమావృతంబు లనఁ దోఁచెఁ దదీయముఖారవిందముల్. ౧౬౭

ఉ. కాంతుఁడు వోలె సోలి యలకంబులుఁ బయ్యెద లొత్తుచు న్వన
శ్రాంతులు దీర్చుచు న్నిగులఁ జల్లనివాసన నావనస్థలో
పాంతనిదాఘవారికణహారివిహారి యనంగ నింతుల
న్సంతస మందఁ జేయుచు వసంతసమీరుఁడు వీచె నయ్యెడన్. ౧౬౮

గీ. పువ్వుఁబోఁడు లంతఁ బుష్పాపచయకేళి, చాలు ననుచు నాత్మసఖులఁ గూడి
భూతలేంద్రుఁ డొక్క చూతతరుచ్ఛాయ, నుంట దెలిసి వేడ్క నొయ్య మగిడి.

గీ. మనసిజునకుఁ బొడసూపెడు, వనదేవత లనఁగ వచ్చి వనజానన లా
జననాయకునిం బువ్వులు, కనుకనిఁ గానుకలు చేసి కనుఁగొని రచటన్.

క. క్రొక్కారు మెఱపుగములను, లెక్కింపను సోయగముల లీలలుగల యా
చక్కనివనితలలోఁ బతి, చుక్కలలోఁ జంద్రు భంగిఁ జూడఁగ నొప్పెన్. ౧౭౧

వ. ఇట్లు తరుణీగణ పరివృతుం డై యచ్చటువాసి చని పురోభాగంబున రంభాస్తం
భశోభితంబును మృగనాభిలిప్తంబును ఘనసారరంగవల్లీతరంగితంబును బూర్ణ
కలశాలంకృతంబును మరువకావృతపర్యంతంబును నగు వేదీమధ్యంబున నరపతి
రతిరాజానువర్తి యైన ఋతుచక్రవర్తి నర్ఘ్యపాద్యధూపదీపాదిషోడశోప చారం
బుల నారాధించి పంచమహావాద్యప్రపంచంబుల నృత్తగీతాది మహోత్సవం
బులు మెఱయఁ గస్తూరాదిసుగంధద్రవ్యంబులతో నింతులతో వసంతఖేలనం
బొనర్చె. ౧౭౨

క. వ్యక్తంబుగ సతిపై న్వ్యస్తం బగు కప్పురంబుముద్దర లల్పా
సక్తం బై యలకలపై, ముక్తాజాలకముచందమునఁ జెన్నొందెన్. ౧౭౩

క. చెలఁగుచుఁ బతి చల్లినఁ దొ,య్యలులముఖాబ్జములఁ గొంత యంటి సుగంధం
బలవడియె మెఱుఁగుటద్దం,బుల నంటిన మెఱుఁగుటాలిపొడియును బోలెన్.

క. సురభిలహరిదంతరనవ,పరిమళసంకీర్ణపూర్ణపరిమళమునఁ ద
త్తరుణులముఖమకురంబులు, సరజస్సరసీరుహములచందము నొందెన్.

క. సుందరులఁ గూడి వైభవ,బృందారకపతి వసంతపీతాంబరుఁ డై
బృందావనమున గోపీ,బృందాన్వితుఁ డైనకృష్ణువిధమున నొప్పెన్. ౧౭౬

మత్తకోకిల. కుంభినీనికరంబుతో నొనగూడి యాడుమహాటవీ
కుంభిచందము దోఁపగా నతిగుంభితప్రమదంబునన్
గుంభినీపతి మందయానలఁ గూడి వేడుకతో మతర్క
జృంభితాంబర మా నకోవరసీమఁ జేరెఁ గ్రమంబునన్. ౧౭౭
మత్తకోకిల. అంతఁ జొచ్చి చెలంగి సుందరు లందఱు న్ముదమందుచున్
గ్రందుకొంచుఁ బరస్పరం బుదకంబు మోములఁ జల్లుచు
న్ముందటం దను ముట్టుకొమ్మని మున్గి దప్పులఁ దేలుచుం
జందనంబు గరంగ లీలలు సల్పి రోలలు వాడుచున్. ౧౭౮
సీ. వదనదర్పణములు వారిరుహంబులు నలకజాలకములు నలికులములు
లోలనేత్రంబులు నీలోత్పలంబులుఁ గుచకుంభయుగములుఁ గోకములును
బాహువులును బిసప్రకరంబులును లోఁతుగలనాభిమండలములును సుళ్లుఁ
దమలోన సరి యనఁ దారతమ్యము చూడ నిన్నియు నొక్కచో నితఁడు గూర్చె
ననఁగనంగనాసహితుఁడై యవనివిభుఁడు,యమునఁ గ్రీడించుగోపికారమణుకరణి
దివ్యనదిలోన నప్సరఃస్త్రీసమేతుఁ, డైన వజ్రినాఁ జెలఁగెఁ బద్మాకరమున.
క. వెలికిలఁబడి యీఁదెడునెడ, జలసంవృతగాత్రి యైనసతివదనముతో
నలవడఁగఁ జన్ను లొప్పెను, జలజాతము పొంతనున్న జక్కవ లనఁగన్.
క. ఓలోల యనఁగ నెచ్చెలి, యాలోఁ దను ముట్టవచ్చు టది గని పెలుచన్
లోలాక్షి మునిఁగి యీఁదెను,మీలకడనునయనరుచులు మెఱయించు క్రియన్.
క. కామినులు చేరి మెలఁగం,గా మును నిర్మలము నధికగంభీరము నా
నామడుఁగు గలఁగె ననఁగాఁ, గాముకచిత్తములు దానఁ గలఁగుట యరుదే.
క. పొలఁతులతనువుల జాఱిన, మలయజమును విరులు నెరయ మడుఁగొప్పె సము
జ్జ్వల మగువెన్నెలఁ జుక్కలు, గలయంగొని నిండియున్న గగనము భంగిన్.
వ. అంత జలకేళి చాలించి. ౧౮౪
ఉ. కన్నులఁ గెంపు దోఁప నలికంబుల మౌక్తికజాలకాకృతిన్
సన్నపుబిందువు ల్మెఱయ జాఱిన కేశభరంబు లొప్పఁగాఁ
జన్నులనంటి పయ్యెదలు చందనపంకముచంద మందఁగా
నన్నరనాథుతో వెడలి రంబురుహాకర మంబుజాననల్. ౧౮౫
వ. అంతం దదీయతటప్రదేశంబున ముక్తసిక్తవసనుం డగుచు వసుంధరారమణుండు
మెత్తనిపొత్తులం దనమేని తడియొత్తిన యనంతరంబ- ౧౮౬

గీ. మలయజంబు సలంది మౌక్తికహారంబు, లమర నుజ్జ్వలాంబరములు గట్టి
యమృతవీచి మిశ్రమై విశ్రమించిన, మందరాద్రిఁ బోలె మనుజవిభుఁడు. ౧౮౭

వ. అట్టిచందంబున నాచందనగంధులును జాదనకావులును బట్టెడకావులును జెంగావులును గదంబకావులును గరకంచులును బొమ్మంచులును ముడుగుబొమ్మంచులును ముయ్యంచులును జిలుకచాళ్లును వేటచాళ్లును నిండువన్నెలును నుఱుతచాఱల వన్నెలును గంటకివన్నెలును బుప్పొడి వన్నెలును రుద్రాక్షవన్నెలును నాగబంధంబులును బూజాబంధంబులును జలపంజరంబులును గామవరంబులును సూరవరంబులును దారామండలంబులును హంసావళులును హరిణావళులును మరగావళులును గజావళులును సింహావళులును ద్రౌపదీస్వయంవరంబులును లక్ష్మీవిలాసంబులును మదనవిలాసంబులును వసంత విలాసంబులును రత్నకీలితంబులును రాయశృంగారంబులును గనకదంతెలును గచ్చిలంబులును గర్పూరగంధులును బారువంపుగంధులును శ్రీతోఁపులును శ్రీరామతోఁపులును శ్రీకృష్ణవిలాసంబులును జీబులును సుగిపట్టంబులును సన్నవలిపంబులును వెలిపట్టులును హొంబట్టును బులిగోరుపట్టును నుదయరాగపట్టును నేత్రపట్టును వజ్రపట్టును ననుపేళ్లు గలపుట్టంబులు గట్టుకొని పాదముద్రికలును మంజీరంబులును హంసకంబులును మణిరశనాగుణంబులును ముక్తాఫలావళులును బదకంబులును నంగదంబులును నంగుళీయకంబులును గ్రైవేయకంబులును రత్నతాటంకంబులును భ్రమరకంబులును లాలాటికంబులును మౌక్తికజాలకంబులును శేఖరంబులును నాదిగాఁ గల యలంకరణంబులు ధరియించి యగరు చందన హరిచందన ఘనసారోదయభాస్వరమృగమద ప్రముఖనిఖిల వాసనల నాశావకాశంబులు వాసించుచు నృపరత్నంబుం జేరునంత. ౧౮౮

క. అంగీకృతశృంగారకు,రంగీనయనాంతరంగరంజకరంగ
ద్భృంగీరవహృదయంగమ,భంగీసంగీతుఁ డగుచుఁ బవనుఁడు వీచెన్. ౧౮౯

వ. అట్టి యుల్లాససమయంబున. ౧౯౦

క. రూపముగల యానందము, రూపించిన మన్మథుండు రుచిరాకృతితో
దీపించెను శృంగారము, భూపతి యని కొలిచి కెలమిఁ బొలఁతుక లెల్లన్.

క. ఆవేళ భూమివల్లభుఁ, డావెలఁదులు గొలువ నొప్పె యతుసవధూబృం
దావృతుఁ డగు ధనద నిగతి, దేవస్త్రీసహితుఁ డైన దేవేంద్రుక్రియన్. ౧౯౨

వ. ఇట్లనల్పకాలంబు విశ్రమించుచున్న యెడల ననతిదూర మాకందవనంబునుండి

యొక్క భూసురుండు చనుదెంచి తన్మహోత్సవం బవలోకించుచు భూలోకస్వర్గ
లోకం బిది గదా యితఁడు గదా మహాభాగ్యవంతుం డని కొనియాడుచు
మున్ను దా నధిక దారిద్ర్య పీడితుం డగుటం జేసి తన్ను నిందించికొనుచుఁ
దనలోన. ౯౩

క. ధాత్రి దరిద్రుఁడు సభల న,పాత్రుఁడు కడు ముచ్చు మిత్ర బాంధవులయెడం
బుత్ర కళత్రంబులయెడ, శత్రుం డట వాని బ్రదుకు చాకొఁ గాదే. ౯౪

క. ఇలలో నెవ్వని కర్థము, గల దాతఁడు మాన్యుఁ డుచితకార్యజ్ఞుఁడు ని
ర్మలుఁడు బలవంతుఁ డార్యుఁడు, కులతిలకుఁడు సభ్యుఁ డధికగుణగణ్యుండున్.

మ. అని చింతించి మహీసురుం డొకయుపాయం బాత్మనూహించి ము
న్నొనరం జేసిన చండికాచరణపాదోపాస్తి చాలించి యా
జనపాలాగ్రణిపాలికిం జని మహాసంపత్తి యర్థించి కై
కొన నిం దొప్పు నటంచు వచ్చె మదిఁ గోర్కుల్ తీఁగ లై సాఁగఁగన్. ౯౬

వ. అతనిం జూచి యి ట్లని దీవించె. ౯౭

క. "భూయాత్తే సంప ద్దీర్ఘాయు ర్భవతే" యటంచు నాశీర్వాదో
పాయనములతో నృపుఁ గని, డాయం జని నేర్పు చొప్పడరఁగాఁ బలికెన్.

ఉ. అంబుజబంధుతేజ మధురామ్రవణంబున నుండి సర్వలో
కాంబిక యైనచండికఁ బ్రియంబునఁ గొల్వఁగ నాకు నూఱువ
ర్షంబులు పోయె నంతటఁ బ్రసన్నత దేవత నిన్ను నర్థరా
త్రంబున దంతపంక్తి విశదద్యుతిచంద్రిక పర్వ ని ట్లనెన్. ౯౯

క. నీచేసినతపమునకు య,థోచితముగ విక్రమార్కుఁ డొసఁగెడు నతనిన్
వే చని వేఁడుము నావుడు, నీచక్కటి నిన్నుఁ గొల్వ నేఁ బనివింటిన్. ౧౦౦

వ. అని విన్నవించిన నవ్వసుంధరాపురందరుండు చండికయే యి ట్లాన తిచ్చెనో కా
క యీవిప్రుండే నెపంబున న న్నుబ్బించి ధనంబు వడయం జూచెనో యెట్లైన న
న్నంతటివానింగాఁ దలంచి వచ్చుటం జేసి యీతని యాశాపరిపూర్తి చేసెద నని
నిశ్చయించి. ౧౦౧

గీ. దేవిమాట కల్ల గావింపఁగా రాదు, నిన్ను రిత్త పంప నీతి గాదు
నీతపోమహత్త్వనియతికిఁ దగునంత,యనఘ యిష్ట మెద్ది యడుగు మనిన.

క. మాకందవనములో ని,చ్ఛాకీర్తులు వెలయునట్లు చండిక పేరన్
నాకొకనగరము వలయును, జేకొని నిర్మింపు రాజశేఖర యనినన్. ౧౦౩

సీ. సంతోషమున మహీకాంతుఁ డప్పటి కేగి సర్వసామగ్రియుఁ జాలఁ గూర్చి
మహనీయగృహములు మండపంబులు సోమసూర్యవీథులుఁ గోటమట్టుపరిఖ
లనువొందఁ జాడికాయతనంబు నాపురిఁ గట్టించి కాఁపులఁ బట్టు కొలిపి
నియుతసంఖ్యములుగ హయముల బంట్లను నాఱునూటేన్గుల నతని కిచ్చి
రాజుఁ జేసి పిదప రాజుకట్నంబున, కనుచు మూఁడుకోట్లు లర్థ మొసఁగి
పటహపటునినాదభంగి దిక్కులఁ గీర్తి, పిచ్చలింప మగిడి వచ్చెఁ బురికి. ౨౦౪

క. కావున నాతని సరిగా, నీ వీగతి భూమి కీర్తి నెఱపిన నెక్కం
గావచ్చు నిట్టి వితరణ, మే వెరవున దొరకదేని నింటికిఁ జనుమా. ౨౦౫

వ. అని పల్కుటయు. ౨౦౬

క. ఉల్లంబున భోజమహీ, వల్లభుఁ డాశ్చర్య మంది వదనాబ్జమున
న్వెల్లఁదనము వాటిల్లఁగ, నల్లనఁ దాఁ దిరిగి చనియె నత్కపురికిన్. ౨౦౭

శా. చక్రిభ్రూతకఠోరశార్ఙ్గవితతజ్యావల్లరీముక్తబా
ణక్రూరోగ్రసమానసంస్ఫురణతీక్ష్ణజ్వాలపుంజీభవ
చ్చక్రాస్రద్యుతిమాత్రనిర్దళితరక్షఃపక్షపాతద్విష
చ్చక్రాటోపతమఃప్రసారుని మహాచక్రేశపర్యంకునిన్. ౨౦౮

శా. ఆలోలాలకజాలభృంగయుతవక్త్రాంభోరుహాంజభ్రూక్షిత
ప్రాలేయాద్రితనూభవాకృతిమతిప్రాప్తాంధకచ్ఛేదనో
త్తాలాభీలకరాళశూలధరణత్రాతామరవ్రాతపూ
జాలక్ష్మీయుతపాదపద్మయుగళుం జంద్రార్ధచూడామణిన్. ౨౦౯

మాలిని. ఉరగనికరవేషీ యోగనిద్రాభిలాషీ
గిరిధరవరదాయీ క్షీరవారాశిశాయీ
పురవిదళనదక్షా పుండరీకాయతాక్షా
స్మరహరహరిరూపా సత్యనిత్యస్వరూపా. ౨౧౦

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోటవిభాళాది బిరుద ప్రకటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్ర మహారాష్ట్రభూపాలమానమాపురసుందర చరణారవింద సనదప్రోలి పురవరాధీశ్వర వెలనాటి పృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీ కొఱవి వెన్నయామాత్యపుత్ర హరితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజ విరచితం బైన సింహాసనద్వాత్రింశిక యను కావ్యంబునందు విక్రమార్క కృతజ్ఞత్వ దాతృత్వప్రశంసనం బన్నది తృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

చతుర్థాశ్వాసము.

—: పదవబొమ్మ కథ :—

క. శ్రీస్తనకుంకుమసదృశగ, భస్తినరుహాహ్వప్రశస్తిపరిదీపితవ
క్షఃస్థలకటుతేజోమయు, కౌస్తుభకమనీయవేషిఁ గంసద్వేషిన్. ౧

చ. తలఁపున నిల్పి పెద్దల హితజ్ఞులఁ దద్‌జ్ఞులఁ గూర్చి భోజముం
డలవిభుఁ డిష్టలగ్నమున డాసి మహాసన మెక్కఁ బూనఁగాఁ
బలికెఁ దదీయపుత్రిక నృపాలక నిల్వుము విక్రమార్కభూ
తలపతిఁ బోలు తెంపు బలదర్పము లేకిట నెక్కవచ్చునే. ౨

క. అనవుఁడు నాతనిసాహస, మును సత్త్వము నెట్టిచందమునఁ బెంపొదవె
న్వినిపింపు మనిన నుల్లస, మున నేడవబొమ్మ పలికె భోజునితోడన్. 3

శా. సత్యాలంకృతభాషణాభరణుఁ డుత్సాహప్రశస్తోదయుం
డత్యాసన్నహితోపభోగ్యవిభవాయత్తాధికప్రాభవ
ప్రత్యాదిష్టసురేశ్వరుండు నయసంపన్నిత్యుఁ డా విక్రమా
దిత్యుం డుజ్జయినీపురిం బరఁగె నాదిత్యప్రభావుం డనన్. ౪

వ. ఇట్టి విధంబున నతండు వ్యసనరాగద్వేష కామక్రోధలోభమోహ మదమత్సర
విరహిత సుజనప్రాజ్యం బగు రాజ్యంబు సేయు న్విద్యయందు వ్యసనంబును, కీర్తి
సంపాదనంబునందు రాగంబును, పాపంబునెడ ద్వేషంబును, సంతతిసమృద్ధుల
యెడఁ గామంబును, ధర్మవిరోధుల యెడఁ గ్రోధంబును, దుర్విషయంబులకడ
లోభంబును, శిశువులకడ మోహంబును, పరోపకారంబులయెడ మదంబును,
దానంబులయెడఁ బరస్పరమత్సరంబును బ్రవర్తిల్లఁ బ్రజలెల్ల నుల్లంబుల నుల్ల
సిల్లుచు భూవల్లభుగుణంబులం బెల్లు గొనియాడుచుండ. ౫

ఉ. అన్నరనాథుపీట ధనదాఖ్యుఁడు సద్గుణుఁ డర్థసంపదం
గిన్నరనాథసన్నిభుఁడు కీర్తివిశాలుఁడు దానధర్మసం
పన్నుఁడు నీతిమంతుఁడు కృపాపరిపూర్ణుఁ డుదారబుద్ధి వి
ద్వన్నుతశాలి వైశ్యకులవర్ధనుఁ డుండుఁ బ్రజానుకూలుఁడై. ౬

గీ. అతఁ డనుదినంబు నవనిసురులఁగూడి, ధర్మశాస్త్రగోష్ఠి దగిలియుండి
యైహికంబు దక్కదని పరం బెఱుఁగుచు, విహితసకలదానమహిమ నెగడె.

క. హింసాతరంగితం బగు, సంసారపయోధిలోన జనులకు నెల్లం
గంసారిపాదపంకజ,సంసేవయ నావ యని ప్రశంసింపంగన్. ౮

క. ఈక్రమమును విని ధనదుం, డస్రారప్రియుని ద్వారకాధీశ్వరునిం
జక్రధరుని దర్శింప ను,పక్రమమునఁ బలికిఁ జెప్పి పయనం బయ్యెన్. ౯

గీ. ఆప్తవర్గసహితుఁ డై యేగి దుర్గంబు, లూళ్లు నదులుఁ గడచి యొక్కనాఁడు
వృక్షరమ్య మగుచు వెలయు నుపద్వీప, మందు[1] విడిసి విశ్రమార్థ మరిగి.

క. స్ఫాటికసోపానంబుల, హాటకమయభైరవాలయముముందట మి
న్నేటిగతి శుద్ధజలరుచిఁ, బాటిల్లఁగఁ గనియె నొక్క పద్మాకరమున్. ౧౧

వ. అందుఁ గృతస్నానుండై యొంటిఁ బసిండిగుడిం బ్రవేశించి. ౧౨

శా. ఆలోనం గనియె న్నృజాష్టక విభూషాకీర్ణరత్నప్రభా
జాలోన్మిశ్రితరక్తచందనపయస్సంధ్యాభ్రసంకాశదే
హాలంకారు మహోరగప్రకరజిహ్వాసన్నిభోగ్రానల
జ్వాలాకారకరాళకేశముఖదంష్ట్రాభైరవున్ భైరవున్. ౧౩

క. అట్టిమహాభైరవునకు, దట్టం బగు భక్తితోడ దండాకృతిగాఁ
గట్టెదుర మ్రొక్కి లేచుచుఁ, బట్టికపై నున్న యొక్క పద్యముఁ గనియెన్.

గీ. ఎవ్వఁడైన నిచటి కేతెంచి తనతలఁ, దానె త్రెంచికొనినఁ దక్షణంబ
మొండెములును దలలు రెండునంటికొనంగఁ, బతియుఁ బడఁతుకయును బ్రదుకఁ గలరు.

వ. అనునట్టి పద్యార్థంబునకుఁ గలంగి తత్పార్శ్వం బవలోకించుచు. ౧౬

క. చంపుకుగుడి[2] యిది యని యా,దంపతులకళేబరములుఁ దలలుం గని త
త్సంపాదితభయరౌద్రా, కంపితుఁడై సెట్టి బెగడి కన్నులు మూసెన్. ౧౭

క. తదనంతరంబ చెదరిన, హృదయముఁ దనలోన నెట్టకేలకు[3] నిలువం
బొదపెట్టి వెడలి యొక బ్యారి దోలఁగ నని విడిదలకుఁ దిరిగి చనుదెంచెన్.

[క]. ఆరే యచటం బుద్ధి వి,కారవిహీనాత్ముఁ డగుచుఁ గలమునఁ బారా
వారము నడిమికిఁ జని యా, ద్వారావతిపురము సొచ్చి తత్సౌధములోన్. ౧౯

స్రగ్ధర. కనియె న్నాభపుత్రజిష్ణున్ ఘనదురితమహాఖండనావిర్భవిష్ణున్
వనమాలాలంకరిష్ణున్ వ్రజవనవిహారద్వల్లవీకేలితృష్ణున్
దనుజేంద్రైకాసహిష్ణుం దరళమణిమయద్వారకాబద్ధధృష్ణున్
వినకృత్యన్యావరిష్ణున్ ద్విజపతిగతివర్ధిష్ణు గోపాలకృష్ణున్. ౨౦

1. అఖిలవృక్షరమ్యంబగునుపద్వీపము నందు. 2. చంపెడుగుడి. 3. సెట్టికేనియు.

క. కనుఁగొని యాదేవునకుం, గనకంబులు మణులుఁ బూజ గావించి ప్రియం
బెనయఁ బ్రణమిల్లి నిటలం,బునఁ జేతులు మొగిచి వినయమున వినుతించెన్.

సీ. ఇరుజోడు మొగముల యెఱ్ఱని కొమరుంకు నేర్పునఁ బనులెల్లఁ దీర్పుచుండఁ
దప్పనిమోజుతోఁ దనపిన్న పాపల నాడింపఁ దెల్లని కోడ లుండఁ
గలిమియూ నిల్లాలు కలిమిసేనకుఁజూడ్కిఁ బెంపుకుబిడ్డలఁ బెంచుచుండఁ
గమ్మని యమ్ములు గల్గు ముద్దులపట్టి చిల్లంగి చేతలు చేయుచుండఁ
గాలిప్రేలఁ గన్నగారాబుఁగూఁతురు, మొకలివేల్పుఁ గూడి మురియుచుండ
నల్లపాలవెల్లి యిల్లుగాఁ గాఁపుర, మెఱిఁగి చేయు మేటి దొరవు నీవ.

సీ. పాదతీర్థం బతిపావనం బగుటకు శిరమున నిడుకొన్న శివుఁడు సాక్షి
కలఁడన్న నెందైనఁ గలుగుట కుర్విలోఁ బంచిన యుక్కుఁగంబంబు సాక్షి
తలఁచిన యంతనె తలఁగక యర్థుల రక్షించుటకుఁ గరిరాజు సాక్షి
యాచంద్రతారార్కమగు దానశక్తికి ధ్రువపదంబున నుండు ధ్రువుఁడు సాక్షి
తాలిమికిఁ గాలఁ దన్నిన తపసి సాక్షి, భాగ్యమున కాదిలక్ష్మి చేపట్టు సాక్షి
త్రిభువనగురుండ వగుట విరించి సాక్షి, నిన్ను వర్ణింప నలవియె నీరజాక్ష.

నిరోష్ఠ్యదండకము:—జయకృష్ణ! జయకృష్ణ! కృష్ణ! స్థిరాస్యందనస్థాననానా దినధ్యాననానాసితానేకసేనారజోనీకరథ్యాతిరథ్యాళిసన్నాహసన్నద్ధరాజన్య జన్యాగతానన్యసాదృశ్యదృశ్యాంగహృద్యజ్జరాసంధసంధానయంత్రాదియత్న క్షయాదాయి! నీతిశ్రితాసారసారాంతరజ్ఞానదాసాహితధ్యాన సన్నద్ధతేజః కళాసంచితానంద! నందాంతరంగాంతరంగన్నిజానందినీరాకరాకారరాకానిశా ధీశ! ధీశస్తసంచారసంచేయ! సత్త్రీత్రినారీలసన్నారదారాధితాచార! ధీరాం గనానాయకాద్యంతరాజాతశాస్త్రార్థసారాశయాగణ్య! గణ్యాకృతిచ్ఛాయ! రాధానిరంతస్తనాద్రిస్థలక్రీడనాయత్తచిత్తస్థిరాసక్తిలీలానటీరంగరంగస్థలీసాధనా హృష్ట! దుష్టాహితాభేదనాకాలసంజాతరాగాఢ్యనేత్రాంతకంసారిహింసాకళాద క్ష! దక్షక్రియానాశనాకారకాశాకరేశాదిగర్జద్గణాధీశశస్త్రీసహస్రీ జయశ్రీర ణాసార నిస్సారితాశాతనీరంధ్రతేజోలసచ్చక్ర! చక్రాకృతిశ్లాఘనీయాంతశార్ ఙ్గాత తజ్జ్వాలతానిర్గతాఖండకాండాగ్రఖండీకృతారాతిసంఘాత! ఘాతస్థలత్ర్యాళి యాహీంద్ర శేషాళిరంగక్షితిక్రీడనాహర్షణాశ్చర్యకార్యాంగహారాయతిజ్ఞానస క్త్యక్షణాసక్తచిత్తాదితేయాదిసిద్ధాంగనాకిన్నరీయక్షసంకీర్తితానంతకీర్తిస్రగాధార! ధారాళధారాధరాకాశనీలాంజనేందిందిరానీలసచ్ఛీకర గ్రాహకాళిందిహేలాక

రాళాగ్రహస్తాదివిశ్రాంతిసాంగత్యశాంతాది సంతత్యహంకార! కారాగతారాతి నారీకనత్కంచరాణ్యత్న నిశ్శేషణీశాతనా కేళిఖేలజ్జగజ్జాల! జాలాంతగాఢాంధకారచ్ఛిదానందకృత్యాకరాదిత్య! నిత్యాహితస్నేహసంరక్షితాశేష! రక్షస్సతీసంఘదృక్కజ్జలక్షాళనాశీలధారాజలాధారఖడ్గాగ్రలగ్నాహితానీకరక్తాధరవ్యస్తనాళాంతరాసంగి సంగీతసంతుష్టసారంగరంగత్తరంగాదిగంగానదీకారణాంఘ్రి! స్థిరానంద సంక్రందనాగ్నినైర్ఋజాతాదితేయాంసిరాధినాథానిలాస్థేశ గంగాధరాద్యష్ట దిగ్రక్షకశ్రేణికాశేఖరానర్ఘ్యరత్నాళిసీరాజనారాజితాకార! కాంతిచ్ఛటాకాంత సంధానితాలీల! లీలాలసచ్చారిణీగీతనిరేజసంచారిణీరాజరాజాగ్రణీ. ౨౬

మ. అనుచుం బెక్కువిధంబులం బొగడి సాష్టాంగంబుగా మ్రొక్కి ధ
న్యునిగాఁ దన్నుఁ దలంచికొంచు జనమాన్యుం డౌచు నుజ్జేని క
ల్లన నేతెంచి మహీతలేంద్రు నధికాహ్లాదంబుతోఁ గానుకు
ల్గొని దర్శించిన నావణిక్పతివరు సద్గోష్ఠిం బ్రియం బందుచున్. ౨౭

గీ. వైశ్యచంద్ర నీవు ద్వారకానాయకు, చరణసేవ కేగి తెరువు నందుఁ
గ్రొత్త యేమి గంటి వర్తిలం గెఱిఁగింపు, మనిన ధనదుఁ డిట్టు లనియెఁ బతికి.

క. ద్వారవతి కేగు తెరువునఁ, బారావారంబులో నుపద్వీపమునన్
భైరవుగుడిలోపల నతి, భైరవభావార్థమైన పద్యముఁ గంటిన్. ౨౮

వ. అది యెట్టిదనిన. ౨౯

గీ. ఎవ్వఁడైన నిచటికేతెంచి తనతలఁ, దానె త్రెంచుకొనినఁ దత్క్షణంబ
[1] మొండెములునుదలలు రెండునంటుకొనంగఁ, బతియుఁబడఁతుకయునుబ్రదుకఁగలరు

క. కథ గాదిది ముందట నా,మిషునను మొండెములుఁ దలలు మేదినిఁ బడవే
వ్యథహేతువులైనవి త,త్కథనంబున నామనంబు తలఁకెను నిపుడున్. ౩౦

ఉ. నావుడు విక్రమార్కుఁడు మనంబున నుత్సుకుఁడై వణిక్పతీ
నీ వటు రమ్ము పోద మని నిర్గలఖడ్గసహాయుఁ డౌచు నా
త్రోవన యేగి యచ్చటి సరోవరతీర్థము లాడి రక్తపూ
జావృతుఁడైన భైరవుని సద్మము డగ్గఱి సెట్టి మాన్పఁగన్. ౩౧

శా. తద్ద్వారంబున సెట్టినుంచి చని యంతర్వేదిపై భుక్తిము
క్తిద్వారం బగు కాళినాథునకు భక్తిన్ మ్రొక్కి సంతుష్టుఁడై

1. రుండములకుఁ దలలు రెండునంటుకొనంగ?-రుండములకుఁ దలలు రెండు- చిన్నయ్యసూరి.

శేఖరనై శాఖశిఖరసఖిశిఖిశిఖిశిఖండకశతమఖము లనఁగ
ఖాదిరాఖేటకఖర్జూఖసూచిప్రముఖఖచితఖలపూనఖరము లన
తో నింక వర్గచతుర్థఘకారము లై తగు నీపయి నాహ్వాయనులు
ఘంటాఘనాఘనఘ్రాణఘాతుకఘనఘీంకారఘృణిఘోరఘృష్టు లనఁగ
నోఘాఘుఘర్మనిదాఘలంఘనమాఘలఘిమజంఘాలార్ఘ విఘటిక లన
నిర్ఘాతసంఘాతదీర్ఘ జంఘామోఘసరఘామఘవమఘీపరిఘము లన
ద్రాఘిష్ఠఘూర్ణితశ్లాఘాప్రఘోషౌఘజఘనప్రఘణమేఘజాంఘిక లన
రాఘవఘస్మరలాఘవానఘపరిఘా *మాఘ్య ఘోణీశఘాసము లన
అర్ఘ్యనిరాఘాటదైర్ఘ్యదార్వాఘాటఘటనాఘటాసంఘుఘటము లనఁగ
ఘోటకఘంటికాఘోణాఘుమంఘుమోద్ఘాటనరఘుఘుణాంఘుణ లనంగఁ
దెలియంగ వర్గద్వితీయథకారము లై రహిఁబొల్చుఁ బై పేరు లింకఁ
బార్థివమన్మథపార్థివావితథార్థి పృథురాట్ప్రమాథిసత్ప్రథ లనంగఁ
దైర్థికాతిథ్యర్థపార్థపృథుప్రథామంథానమంథరగ్రంథము లనఁ
బ్రీథప్రథమనాథగాథావ్యథాకుథాశ్వత్థామ మిథునకపిత్థము లన
గథ్యామనోరథగ్రంథిచైత్రరథోత్థపాథఃప్రథనరథప్రోథము లనఁ
మిథ్యాపథికతథ్యపథ్యపాంథసమర్థతీర్థనిశీథచతుర్థ లనఁగఁ
బ్రార్థనాసర్వథాపార్థయథాతథాతిథివికత్థననిశీథిను లనఁగ
యూథకంథాక్రోథివీథీవమథుయూథిపథివరూథిమథప్రమథు లనంగ
నశ్వత్థపృథివికాయస్థావయస్థసుస్థసమిదిత్థంభూతసార్థము లన
నస్థిరస్థేమస్థితిస్థగితస్థలస్థకిసుస్థవిరాతిథికము లనఁ
బ్రస్థానసంస్థావ్యవస్థామహాస్థాకరస్థసిక్థమిథిలాప్రస్థము లన
వరుసగా నింక మీఁద వర్గచతుర్థధకారము ల్దనరును గోరువగను
గంధబంధురసింధుసైంధవసింధురరాధామధురిపువిరాధు లనఁగఁ
గంధరాంధదివాంధగంధబాంధవబంధుసంధానుసంధానసంధు లనఁగ
నంధకపరిపంధిదంధనాద్ధావిధాధూసరశ్రద్ధాతిధూర్తు లనఁగ
యుద్ధసన్నద్ధనిరుద్ధబద్ధాసిద్ధవిద్ధానిరుద్ధప్రసిద్ధు లనఁగఁ
బద్ధతిగోధానసముద్ధతాయుధసుధావివధాయోధనవిధము లనఁగ
బుద్ధసమిద్ధసమృద్ధకదధ్వాధ్వధైనుకాబధ్నత్పిధానము లన

* పరిఖ యని కవర్గద్వితీయముగా నుండవలయును.

1. సమిత్ = కాష్ఠము. ఇది తవర్గ ద్వితీయాంతము కాదు.

ద్ధైర్యాభిధానమాధుర్యధూర్ధీధూతధృతిపిధానధ్వస్తధృతము లనఁగ
ముగ్ధదుగ్ధస్నిగ్ధదిగ్ధసమాధిధురంధరాంధోధ్వాంతకంధు లనఁగ
విధువిధుధ్వాంతఘాతివిధివిధురవ్యాధియోద్ధైధమాననిరోధము లన
బంధూకసంబంధగంధకసంధ్యవధిప్రతిషేధకధిషణు లనఁగ
వింధ్యాద్రిసౌగంధ్యసంధ్యావర్ధిరత్నసంధ్యకసంధ్యాత్యవంధ్యము లన
నిర్ధారణార్ధాంగదుర్ధరదుర్ధ్రవార్ధకస్పర్ధాళుగీర్ధవు లన
వార్ధక్యగీతార్ధమార్ధవ్యవర్ధకివర్ధితాయోధ్యారివర్ధకు లన
వార్ధశ్రవోవార్ధిమార్ధగోవర్ధనహార్ధుషికాంతర్ధినిర్ధను లన
ధ్రువధునివ్యాధోవిధుంతుదాంతర్ధానశోధనధృతిధూపసౌధము లన
దోగ్ధృధాయ్యాస్నిగ్ధదోగ్ధ్రీవధూధవశ్రద్ధాప్రబుద్ధప్రవృద్ధు లనఁగ
స్తబ్ధకోమవిలబ్ధలుబ్ధకప్రారబ్ధలబ్ధాభిలబ్ధిసంలుబ్ధు లనఁగ
గృధ్రమహీధ్రారిలోధ్రనధ్రీచీనరంధ్రనీరంధ్రపురంధ్రు లనఁగ
నింధనసింధుజలంధరసంబాధవధ్రిసైరంధ్రాశ్రాంధ్రవంధ్య లనఁగ
బుధ్నవద్గ్రధ్నుధీబ్రధ్నబుధ్నమధురాదధిశతధాసీధునిధు లనంగ
ధూమధావనసాధుధామధర్మధిషణామాధవాభిధమధుమాధవు లన
బోధమేధోపాధిసాధారణవిధాతృమధురమధూళికామధుపు లనఁగ
నాధ్మాతవేధోధిసిధ్మలభూధరదేధ్మీయమానసుధేధ్మ లనఁగ
మేధ్యమధ్యధ్యానసాధ్యవధ్యారాధ్యమధ్యమాధ్యాహార బాధ్యము లన
ధారణాధోరణధోరణీధారాళధారాధురీణధూర్ధీరు లనఁగ
నధరాధరాధోక్షబుధవధూధానుష్కధూర్వహాధ్వారేయ ధుర్య లనఁగ
సాధకనిషధప్రసాధనదుగ్ధనుర్ధారణీవారిధిధరణు లనఁగ
నిధువనధ్వజినీపరిధిబధిరీధ్వజారాధనద్వైధశరధు లనంగ
మాగధసాన్నిధ్యగాధప్రణిధిసముత్సేధావరోధనిషేధము లన
గాధేయవిధిపరివ్యాధమహాపధశపధ[1] రాధేయవిశ్లధము లనఁగ
ధన్యధూర్జటివిరోధకృదనురాధాకబాధానుబంధిప్రబంధము లనఁ
బరిధావిసిద్ధార్ధి బహుధాన్యసుసుధిరోద్గారిసాధారణధాతువు లనఁ
గ విరోధినిధనధాతువసుధాధ్యైతవ్యధర్మధర్మాధానధర లన నిఁక
సౌవిదల్లుఁ డనంగ దౌవారికుఁ డనంగ సౌవిరనృపతినా యావన మన

1. శపధ=ద్వితీయాంతము.

వెలయు సంస్కృతమున ద్విత్వంబు లేని మధ్యవకారనామంబు లవని నింకఁ
గనఁ దెనుంగునను వకారములకు ద్విత్వములు గల్గి కొన్ని పేరులు చెలంగు
అవ్వ కవ్వము చివ్వ క్రొవ్వు బువ్వము గవ్వ నివ్వటి ల్మవ్వము గువ్వ లనఁగ
బువ్వ జువ్వలు నవ్వు నెవ్వగ నువ్విళ్లు లవ్వ జువ్వలు మువ్వ లనఁగ నింకఁ
గ్రయ్యసాన్నాయ్యనికాయ్యధాయ్యాతుయ్యజయ్యసాహాయ్యసంచాయ్యపాయ్య
శయ్యాదిశబ్దాలఁ గియ్యవళ్లు దనర్చు నీకియవళ్లు రా కెనఁగునట్టి
పదములు తగు నింక వైయాసికాత్మీయహైయంగవీననైయాయికు లన
వైయాత్యమనఁగను వైయాకరణులు నైయగ్రోధములు ద్వితీయలు నన రమ
ణీయతదీయత్వదీయమదీయాస్మదీయులు నా యుష్మదీయు లనఁగఁ
గమనీయతపనీయగణనీయవంధ్యఘటీయు లనఁగ భవదీయు లనఁగ
నింకమీఁద మకారసంకలితహాకారములు కొన్ని దనరారుఁ దెలివిడిగను
గనుఁడు జిహ్మజిహ్మగబ్రహ్మజిహ్మగబ్రాహ్మణు లనఁ బరబ్రహ్మ మనఁగ
నింక రంహాంహప్రబృంహణసంహితాసంహతిసంహారసింహాసంహ
సనము లన్శబ్దముల్ కనఁగ ననుస్వారయుతహాకారమ్ములై యొప్పు నిటులు
నింకమీఁద హాకారసంకలితవకారము లగుచుఁ గొన్ని రాజిలుచు నుండుఁ
బ్రహ్వగహ్వరకహ్వవిహ్వలాహ్వనాహ్వబహ్వశిబహ్విష్ఠజిహ్వ లనఁగ
గుహ్యసముహ్యదండహ్యమాన గ్రాహ్యకైతిహ్య లనఁగ వాహ్యాళి యనఁగ
సహ్యజాబాహ్యపవాహ్యగుహ్యకసహ్యవాహ్య లేహ్యము లన వఱలుపదము
లన్నియు నిర్బంధములై కియ్యవళ్లతోఁ గూడుకయుండు నీజాడ నింక
నిర్ణయస్వర్ణదీకుక్షిలిగీర్ణాఘులనుశబ్దములముందుఁ ద్రినయన మను
శబ్దమునందు నెసఁగు ద్వితీయనకారములకు ణకారము గలుగ దటుల
నల్లయాచార్యాని యనుశబ్దమునకు లే కర్ణవర్ణాదుల్ ణకారము లేక
ద్రుహిణద్రుతధ్రువద్రుపదత్రుటీద్రుమభ్రూభ్రుకుంసశ్రుతిస్రుక్స్రవములు
క్రూరవిశ్రుతశతద్రుక్రుద్ధశత్రుకద్రుభ్రూణములు కొమ్ముతోడి క్రార
లింక వట్రువసుడి పొంకమౌ శబ్దాల పేరులు తగుఁ గొన్ని భృంగశృంగ
కృపకృపీకృతిభృతినృపస్పృశిపృథువృత్తిధృతిమృడదృఢభృగువృషులవృజిన
విసృమరాసృక్స్మృతిఘుసృణమసృణగృహాకృత్తిప్రసృతిదృప్తవృద్ధితృప్త
వృక్షావృషభపరివృఢకృత్స్నమృత్స్నతగృధ్నుకృంతనబృసీతృణసృగాల
దృగ్దృష్టిఘృణిఘృష్టికృకవాకుమృగవృష్టితృష్ణాదృషత్సృమత్తృష్ణ లనఁగ

నీకమీఁదఁ దెనుఁగునఁ బృథివి యన్పేరొందుఁ గాక కడమ కొమ్ముక్రార లగును
గాన నీద్వివిధముల్ కవులు ప్రాసస్థలుల్ తెలిసి పద్యంబుల నిలుప మిగుల
నిటుల వెలయుచునుండునో నెల్లకృతులఁ, జగతినాచంద్రతారార్కమగుచునిదియు
వ్రాయఁ జదివిన వినిన నెవ్వారి కైన, విభవములు గల్గు నీకృప వేంకటేశ.

పంచచామరము. ఘనాఘనాతికాంతికాంతకాంచనాక్షశాసనా
జనాసశాక్షనాచనాక్షశాసనాజపాలకా
ఘనాఘనావనాఘనాఘకాలపాకనాశనా
ఘనాఘనాశనాకపారిఖండనారమాధవా.

—: ఇది త్రిశూలబంధము :—

ఘ   తి   లకా, ఘనాఘనావ
నా   తి   కాం   చనాక్షశాసనా, జపా   రిఖండనారమాధవా.
ఘ   త   కనాశనా, ఘనా

ఈపద్యమునకర్థము:—ఘనాఘనాతికాంతికాంత- ఘనాఘన=మేఘుని యొక్క, అతికాంతి=అతిశయమైన కాంతివంటి కాంతిచేతను, కాంతా=ఒప్పెడివాఁడా! కాంచనాక్షశాసనా-కాంచనాక్ష=హిరణ్యాక్షునికి, శాసనా=శిక్షకుఁ డైనవాఁడా! జనాసశాక్ష- జన=జనులవిషయమై, అ=అంతటను, సశ=కాంతితోఁ గూడినటువంటి, అక్ష=కన్నులుగలవాఁడా! నాచనాక్షశాసనాజపాలకా- నా=జ్ఞానప్రధానమైనటువంటి, చ=చంద్రునికిని, న=వినాయకునికిని, అక్షశాసన=జితేంద్రియులకును, అజ=బ్రహ్మకును, పాలకా=పాలకుఁడైనవాఁడా! ఘనాఘనావనా=గజరక్షకుఁడా; ఘనాఘకాల- ఘన=ఘనమైన, అఘ=పాపమునకు, కాల=అంతకుఁడా! పాకనాశనాఘనాఘనాశ- పాక=చిన్నవాండ్రను, నాశనా=కొట్టుటకు, అ=హేతువైన, ఘనాఘన=ఘాతుకులను, అశ=హరించువాఁడా! నాకపారిఖండనా- నాకపారి=రాక్షసులను, ఖండనా=ఖండించెడివాఁడా! రమాధవా=ఓలక్ష్మీధవుఁడా!

ఇంకఁలకు నానార్థరత్నమాలికానిఘంటుప్రయోగములు.
సః పుంస్యమాసుతే వాయూ దేహే కాంతే తు సాస్త్రియామ్.
చ స్తుత్యాక్షే స్వరేచాపే[1] చకోరే చంద్రమస్యపి.

1. చాపే- అనుటకు చోరే అని కలదు.

శాస్త్రీయాం దేవపూజాయాం శక్తౌ శోభావరేణ్యయోః కంపేవిత్తే భారే యుగాగ్రయోః.

హేరంబే నః పుమాఀ నాస్త్రీ నాభా(సం)సుజ్ఞానవాద్యయోః.

అకారో బ్రహ్మవిష్ణ్వీశకమఠేష్వంగణేరణే
గౌరవేన్తఃపురే హేతౌ భూమణేంఘ్రావుమేబ్జయోః.

శక్రఘాతుకమత్తేభవర్షుకాబ్దఘనాఘనాః. (ఘనాఘనస్త్రివన్దే), వర్షుకమే ఘేంఘాతుకమత్తేభే) అని ముద్రితప్రతి.

గద్యము. ఇది శ్రీమత్పెరుంబూదూరియతిరాజాచార్యవర్యకరుణాకటాక్షసంప్రాప్తాంధ్రకవితాసామ్రాజ్యధురంధర నీతియుగంధర నందవరకులకలశజలధిపూర్ణిమాచంద్ర సత్యహరిశ్చంద్ర వాసిష్ఠగోత్ర ప్రశస్తాశ్వలాయనసూత్ర కార్యఖడ్గప్రవీణ కామినీజనపంచబాణ కర్ణాటతుండీర చోళపాండ్యమండలప్రముఖాఖిలమహీమండలాఖండలదత్తమత్తసింధురసైంధవాందోళికాచి రత్నరత్నకాంచనాంబరాదివస్తుప్రశస్తమందిర నిరంతరవసదిందిర సకలకళావిచక్షణ నిఖిలశుభలక్షణలక్షణకవి వేంకటపత్యమాత్యాభిధానాస్మద్వరవిరచితంబును మంగమాంబాసమేతగణపవరాప్పయమంత్రిమణివిఖ్యాతమజ్జనకరూపాలమేల్మంగానాథతిరువేంగళనాథాంకితంబును నగు సర్వలక్షణశిరోమణి యను మహాకావ్యంబునందలియాంధ్రకౌముదియందు నాంధ్రోద్భవకారణంబును బంచవిధాంధ్రభాషాస్వరూపంబును సంజ్ఞాప్రకరణంబును నజంతసంధినిరూపణంబును హలంతసంధిప్రచారంబును విభక్తినిర్ణయంబును నవ్యయపద్ధతియును స్త్రీప్రత్యయకథనంబును కారకగ్రథనంబును సమాసభేదంబును తద్ధితపదనిష్పత్తియు సుప్తిజంతవాచకవిన్యాసంబును గృదంతప్రత్యయరీతిభావార్థప్రతిపాదనంబును వికల్పజశ్త్వాదేశవిధంబును సామాన్యవిశేషసూచకంబును శకారసకారభేదనిశ్చయంబును ఖఘథధవర్ణసరణియును వకారయకారద్విత్వశబ్దమార్గంబును సంయుక్తహాకారశబ్దభేదప్రకటనంబును రేఫఱకారవివరణంబును గలయది తృతీయోల్లాసము.

గ్రంథప్రశంస.

ఈగణపవరపు వేంకటపతికవి, నందవర బ్రాహ్మణశాఖకుఁ జేరినవాఁడు. వసిష్ఠగోత్రజుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు- ఈతని తండ్రి అప్పయార్యుఁడు, తల్లి మంగమ్మ. నివాసము గణపవరము. ఇది కాటపలీముఖ్య మని వేంకటేశ్వర విజయవిలాసములో వ్రాసికొన్నాఁడు. ఏమండలములోనిదో- ఈతఁడు రచియించిన గ్రంథములు:—

సీ. శ్రీకరంబుగఁ బదిరెండవయేఁటఁ దారావళు ల్రచియించి ప్రౌఢిఁగన్న
మునిమునివిహాసంబు మొనయు నేఁట యమకశతకంబొనర్చి కౌశలముగన్న
యిరువదియవయేఁట శృంగారమంజరియు నుదాహరణఁ జేసి ఘనతగన్న
యిరువదే నగునేఁటఁ గృష్ణమల్లకథఁ జతుర్భద్రఁ జెప్పి సంతుష్టిగన్న
మఱియును బాలరామాయణ ద్విపదఁ బొసంగించి బహువిధ చాటుకవిత
నతిముదముగన్న నాదు జిహ్వాంచలంబు, తనివినొందదు కులదేవతావతంస
వేంకటేశ్వరచరణారవిందమహిమ, నవనవోన్మేషపేశవర్ణ నలఁగాక.

సీ. అమరమునకుబదు[1]లభినవాంధ్రనిఘంటు కౌముది[2]కెనయాంధ్రకౌముదియును
గణయతిప్రాసలక్షణ సీసమాలిక[3] యాంధ్రప్రయోగరత్నాకరంబు
నిఖిలరేఫఱకారనిర్ణయపద్ధతి[4] షట్ప్రత్యయముల ప్రస్తారసరణి[5]
తగునిర్వదాఱుఛందములకువచనంబు[6]సమధికాలంకారసారమనుమ
హాకృతులు సేయు మాపేర సీకెచెల్లుఁ, గాక పెఱకవులకు నెట్లు కలుగనేర్చు
నారసీశక్తి యొక్కడనైనఁ గలదె, గణపవర యప్పనార్య వేంకట కవీంద్ర.

సర్వలక్షణశిరోమణి, ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము నిందుఁ జేరలేదు.

ఇందు మొదటిపద్యములోని వృత్తాంత మింతవఱకుఁ దెలియదు గాని రెండవదానిలో నుదాహరింపఁబడిన 1. వేంకటేశాంధ్ర మను నామాంతరము గలది సర్వలక్షణశిరోమణిలోని ద్వితీయోల్లాసము. రెండవది తృతీయోల్లాసము. 3 ది ప్రథమోల్లాసములోని యొక ప్రకరణము. 4 ది ఐదవయుల్లాసము మొదటనున్నది. 5-6లు దీని నాల్గవయుల్లాసములోని భాగములు. ఇదిగాక, కవితాలక్షణము, నాయికానాయకలక్షణములు, కావ్యలక్షణము, రసప్రకరణము, కావ్యదోషప్రకరణము మున్నగునవియనేకప్రకరణము లీయుల్లాసములలో నిమిడియు

న్నవి. రెండవపద్యమున సంకములచే నిరూపింపఁబడినవి యీఱును నామమాత్రా వశిష్టము లని కవులచరిత్రయు, ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసపీఠికయుఁజె ప్పుచున్నవి. ఇందలి యింకొకపద్యమునుబట్టి యీకవి వసంతతిలకభాణమును దె నిఁగించినట్లు కనఁబడుచున్నవి. మొదటిపద్యమున నుదాహరింపఁబడిన తారావళు లెన్ని గలవో కాని యిందు రేఫఱకారనిర్ణయమును దారావళిగాఁ జెప్పెదనని కవి ప్రతినచేసినట్లు కన్పట్టుచున్నది. ఇట్లు బహువిషయములను దెల్పు బహుగ్రంథ ములు రచియించిన యీతనికృతులలోఁ గొన్ని పోయిన వేమో గాని సర్వలక్ష ణశిరోమణి బహువిధముల లోకమున కుపకరించు గ్రంథమని మాత్రము వచింప వచ్చును.

కవికాలమును, గవులచరిత్రమును ప్రబంధరాజవేంకటేశ్వరవిలాసపీఠిక యును సరిగ నిర్ధారణచేయ లేదు. ఇతఁడు ప్రబంధరాజవేంకటేశ్వర విలాసములో విన్నకోట పెద్దనార్యాదుల కావ్యాలంకార చూడామణ్యాదులను బేర్కొనుచు "సర్వలక్షణ సారసంగ్రహ, సరస్వతీవిలాస, సాత్యచింతామణి......లక్షణం బులకు లక్ష్యంబును" అని వ్రాసికొనియెను. ఇందుఁ బేర్కొనఁబడిన సర్వలక్షణ సారసంగ్రహము చిత్రకవి పెద్దనార్యుఁడు రచియించినదే కాని కూచిమంచి తిమ్మకవిది కాదని తలఁపవచ్చును. ఏమనఁగా- కవి తన గ్రంథముల యవతారికల యందే కాక యీసర్వలక్షణశిరోమణి యుల్లాసముల తుది గద్యములయందుఁ గూడ..."కర్ణాటతుండీరచోళపాండ్యమండల ప్రముఖాఖిల మండలాఖండల దత్త మత్తసింధుర...రత్నాంబరాదివస్తు...నిఖిలశుభలక్షణ లక్షణకవి వేంకటపతికవి" యని వ్రాసికొన్న దానింబట్టిచూడఁగాఁ బాండ్యమండల ప్రభువులలోనాంధ్రకవుల నాదరించుటచేఁ బ్రశస్తికెక్కిన—"మండలేశ, పాండ్యమండలేశ, పాండ్యభూవిభు" మొదలుగాఁ గల విశేషణములచే వ్యవహరింపఁబడినవాఁడు విజయరంగచొక్క నాథఁభూపాలుఁడే యని పెక్కండ్రు దాక్షిణాత్యకవుల వ్రాఁతలవలనవిశ్వసింపఁదగి యుండుటచే నిక్కవి యతనికాలమందే, యనఁగా క్రీ. శ. 18 శతాబ్దము మొదట నుండినవాఁడై కూచిమంచి తిమ్మకవికి సమకాలికుఁడై యుండునని తోఁచును.

ఈగ్రంథములు నందందు "ప్రబంధరాజవేంకటేశ్వరవిలాసములో సరి చూచునది" యని యుండుటచేతను ఆగ్రంథము నవతారికలో నీగ్రంథములోని వేలువేలుభాగములు వేలువేలు కృతులుగాఁ బేర్కొనఁబడియుండుటచేతను నేది ముందురచియించెనో నిశ్చయించుట కవకాశము లేదు గాని కవికాలక్షణము వేం

కటేశాంధ్రము (ఆంధ్రనిఘంటువు) ఆంధ్రకౌముది, నిఖిలరేఫఱకారనిర్ణయము, షడ్వింశతిచ్ఛందోలక్షణము మొదలుగాఁ గల లక్షణములను ముందుగా రచియించి వానికి లక్ష్యముగాఁ బ్రబంధరాజవేంకటేశ్వరవిలాసమును రచియించి యందుఁ దాను బూర్వము రచియించిన యాయాలక్షణములను వేఱువేఱు కృతులుగాఁ జేర్చిన తరువాత మఱికొన్నిలక్షణములనుగూడఁ జేర్చి యాపూర్వోక్తలక్షణము లన్నింటికిఁ గలిపి సర్వలక్షణశిరోమణి యను పేరుపెట్టి యుండు నని యూహింపఁ దగియున్నది.

గీ. వేంకటేశాంకితమ్ముగ వేంకటపతి, రచిత సర్వలక్షణశిరోరత్నకృతిని
యూషిగఁ దలిర్చు నాంధ్రద్విరూపకోశ,మన వెలయు దశమోల్లాసమసమలీల.

అను పద్యముచుబట్టి యిది పది యుల్లాసములకుఁ దక్కువకాని గ్రంథ మని యాంధ్రద్విరూపకోశముతోపాటు మిగిలిన గ్రంథములుగూడ మిగిలిన యుల్లాసములలో నిమిడియుండు ననియుఁ దెలియుచున్నది.

ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసమును ముద్రించిన యముద్రితగ్రంథచింతామణి పత్రికాధికారులకును లక్షణశిరోమణి తెలియరాలేదు, కావుననే "యి క్కవి కృతులలో నొక్క వేంకటేశ్వరనిఘంటువు తప్పఁ దక్కిన గ్రంథములు నామమాత్రావశిష్టములై యున్నవి." అని చెప్పియున్నారు. ప్రబంధరాజము నెఱింగిన కవులచరిత్రమును లక్షణశిరోమణి నెఱుఁగదు. కావుననే "రెండు మూఁడు కృతులు దక్క శేషించిన వన్నియు నామమాత్రావశిష్టము లయినవి" అని వ్రాసెను.

ఇంకను వేంకటపతికవింగూర్చి తెలిసికొనఁ బరిషత్పత్రిక 4 వ సంపుటములలోఁ జూచునది. పైవిషయమును దానికి సంగ్రహమే.

ఇది వేయిచరణములుగల సీసమాలిక. సర్వలక్షణశిరోమణి పూర్తిగఁ బరిషత్కార్యాలయమునలేదు. అందుఁ గౌముదిగల తాళపత్రసంపుటములు రెండున్నవి. అందొకటి యసంపూర్ణము, రెండవది పూర్ణమే గాని వ్రాఁతతప్పులు మెండు. ఈ రెంటినిబట్టి, వ్రాయించి దీనిని బ్రకటింపవలయు నని వెనుక పరిషత్కార్యాలయము చెన్నపురిలో నున్నపుడే సభ్యులు తలంచిరి. మాతృకనుండి నేనే యొక్కప్రతికను వ్రాసితిని. దానిని కొ. వేం. లక్ష్మణరావుపంతులుగారు నితరులును, సంస్కరించుటకు-దండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారి కిచ్చియుండిరి. దానిని వారు సంస్కరింపకుండఁగనే కీర్తిశేషులైరి. వారియొద్దినుండి వ్రాఁతపుస్తకము మరలదొరకినదికాదు. అంతటితో నాయుద్యమ మప్పుడు తగ్గినది. అప్పు డప్పుడు శ్రీయుత గునుపాటి

యేనాదిరెడ్డిగారు మున్నగువారు తలంపుఁకుఁ దెచ్చుచుండుటచే నిటీవల దీనికి మరలనొక పుత్రికను వ్రాసితిని. దానిని శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు కార్యాలయ నిర్వాహకులు బ్ర॥ శ్రీ చర్ల నారాయణశాస్త్రిగారు పరిష్కరించిరి. అదియే యిది.

దీనివిశేషము లిదియే చెప్పుకొనునుగాన నీ చిన్నిపొత్తమునకు విశేషించి విమర్శనము వ్రాయలేదు.

ఈసంపూర్ణ తాళపత్రపుస్తకము పరిషత్పుస్తకభాండాగారములో 16 వ సంఖ్యగలది. చివర-"౮౦౦ గ్రంథము. సిద్ధార్థినామసంవత్సరము ఆవణినెల ౧౫ తేది రాచవేల్పు కృష్ణమరాజు స్వహస్తలిఖిత"మని కలదు. ఇది పుదుకోటలో సంపాదింపఁబడినది. ఈ సంపుటములో దీనితోపాటు శబ్దమంజరి, ఆంధ్రనామసంగ్రహము, అకారాదిదేశి తెనుఁగునిఘంటువు, వేంకటేశాంధ్రము, ఆంధ్రశబ్దచింతామణి యుం గలవు.

క్రొత్తపల్లి సూర్యరావు.

విషయసూచిక.

ప్రకటన.

ఆ 1935 సంవత్సరము ఆగష్టు నెల ది 24-25 తేదీలు శనివార ఆదివారములలో ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభ గోదావరీమండలములోని అమలాపురములో జరుగును. దయతో భాషాభిమానులెల్లరు విచ్చేయ గోరుచున్నారము.

కార్యదర్శులు.

కాకినాడ హోమోపతి పత్రిక.

హోమోపతీ మరియు బయోకెమిక్ చికిత్సలను గూర్చియు, ఆరోగ్యాది విషయములను గూర్చియు అనుభవశాలురగు వైద్యులచే వ్రాయబడిన వ్యాసములు, క్లినికల్ కేసు రిపోర్టులు, మొదలగువానితో తెలుగునను యింగ్లీషునను వెలువడునట్టి ఆంధ్రహోమోపతీ మాసపత్రిక. ఇది ప్రతిగృహస్థునకును వైద్యునకునుగూడ నెక్కువ యుపయుక్తముగానుండును.

సంవత్సర చందా రు 1-4-0 మాత్రమే. విడిపత్రిక రు 0-2-0. ప్రకటనలు అతిసరసము.

వలయువారు:—

డాక్టరు: వై. గణపతిరావు,

సంపాదకుడు.

కాకినాడహోమోపతీపత్రిక, కాకినాడ.

అని వ్రాయవలెను.

58. అన్తఃప్రశ్నం బహిఃప్రశ్న ముభయప్రశ్నమేవ చ
పృష్టప్రశ్నోత్తర ప్రశ్నే జాతిప్రశ్నం చ తత్త్రిమాః.

ప్రహేళిక. 59. ప్రశ్నం ప్రహేళికా మాహు ర్యత్ర నోత్తరభాషణమ్
కిన్తు వాక్యార్థ ఏవాసౌ దుర్బో[ధో బో]ధ్యతే బుధైః.

ప్రహేళిక, ఆఱు విధములు. 60. పరివర్తిత-విన్యస్త-లుప్త-వ్యుత్క్రమ-బిందుకైః
వర్ణైః సా పఞ్చధా ప్రోక్తా భవే దర్థప్రహేళికా.

యమకము, ఏడు తరగతులు. 61. ****త్తు భిన్నార్థా యావృత్తిః శబ్దసన్తతేః
కవివ్యుత్పత్తినికషం యమకం నామ తద్విదుః.

62. అవ్యపేతం వ్యపేతాఖ్య మవ్యపే***తకమ్
నియతానియతస్థానభేదా త్త్రేధా తదుచ్యతే.

63. ద్విరభ్యాస త్రిరభ్యాస చతురభ్యాసపాదజమ్
**భ్యాసభవం చాన్య త్సప్తమం స్యా త్సముద్గకమ్.

64. ఏతేషాం తు న కార్త్స్న్యేన ప్రభేదా వక్తు మీప్సితాః
లక్ష్యలక్షణ[బోధా]ర్థం దిఙ్మాత్రం తు ప్రదర్శ్యతే.

గూఢోక్తి, అయిదు విధములు. 65. లుప్తరూపః పదన్యాసో గూఢోక్తిః పఞ్చధా భవేత్
క్రియాకారకసమ్బన్ధ పదాభిప్రాయ[భేదతః].

ఔచిత్యమును, రసమునుబట్టి, పద్య గద్యములయందు సందర్భశోభకై శబ్దాలంకారముల నుపయోగింపఁ దగును.

66. అమీ చ శబ్దాలఙ్కారాః పద్యే గద్యే చ కోవిదైః
కార్యా సన్దర్భశోభాయై యథౌచిత్యం యథారసమ్.

67. ఇహ శిష్టానుశిష్టానాం శిష్టానా మపి సర్వదా
వాచా మేవ ప్రసాదేన లోకయాత్రా ప్రవర్తతే.

68. ఇద మన్ధంతమః కృత్స్నం జాయేత భువనత్రయమ్
యది శబ్దాహ్వయజ్యోతి రాసంసారా న్న దీప్యతే.

సరస్వతికి జాతిశరీరము; రీతులు సౌన్దర్యము; వృత్తులు లావణ్యము.

69. జాతి స్తత్ర వాగ్దేవ్యా మూర్తి స్తద్జ్ఞై రుదీరితా
రీతయ స్త్వఙ్గసౌన్దర్యం లావణ్య మథ వృత్తయః.

70. అలఙ్కారతయా హ్యాసాం కామచారో****
వక్తవ్యః కామచారశ్చే ద్విశేషాపేక్షయా భవేత్.

రచనాఘటనలుకుండలములు; ముద్ర దయాముద్ర; ఛాయ మాల్యము; యుక్తి హారావలి; భణితి యొడ్డాణము; శ్రవ్యత మురుగులు; శ్లేష చిత్రములందెలు; ఔచిత్యము లీలాకమలము; ప్రశ్నోత్తరము వస్త్రము; ప్రహేళిక ఘదకము. అనుప్రాస కంచుకము.

71. రచనా ఘటనే దేవ్యాః కుణ్డలే పరికీర్తితే
దయాముద్రా తు ముద్రైవ ఛ్ఛాయా మాల్య ముదాహృతమ్.

72. యుక్తిం హారావలీః ప్రాహు ర్భణితిం మేఖలాం పునః
శ్రవ్యతాం కఙ్కణశ్రేణిం శ్లేషచిత్రే తు నూపురా.

73. లీలాకమల మౌచిత్యం, వాసః ప్రశ్నోత్తరం పరమ్
ప్రహేళికాం తు ఘదక, మనుప్రాసం తు కఞ్చుకమ్.

యమకము క్రీడాశకుంతము; గూఢోక్తి యాకుకొనుబాలి.

74. క్రీడాశకున్తం యమకం, గూఢోక్తిం కేళికన్దుకమ్
విజాతే ర్గౌరవం ప్రాయః క్వాపి[కావ్యేన] దృశ్యతే.

75. రీతిస్తు వేశలో మార్గ స్సచే న్నాస్తి కిమస్తి తత్
రచనా నామ చాతుర్యం తం వినా కః కవే ర్గుణః.

76. వినా[ఘటనయా కావ్యం] దుర్ఘటం న విరాజతే
సముద్రత్వం తు నామ్నాపి గాంభీర్యగుణదాయకమ్.

77. విచ్ఛాయం యత్తు కిం తస్య వార్తయాపి మనీషి[ణః]
[నిర్]యుక్తికంతు యద్వాక్యంతస్య కాఽన్యావిగర్హణా.

78. భణితి ర్వక్రతా సాతు విదగ్ధజనవల్లభా
అవక్రభణితే ర్దోషః [సు] న్దర్యోఽపి కులాఙ్గనాః.

79. న భవన్తి విదగ్ధానాం ప్రకామానన్దహేతవః
అశ్రవ్య మితి చే దుక్తం శ్రూయతే***పునః.

శ్లేషచిత్రముల ప్రాధాన్యము.

80. చిత్తసంశ్లేషణః శ్లేష శ్చిత్రం చిత్రైకకారణమ్
వినయేన వినా కా శ్రీః కా నిశా శశినా వినా .

81. వినా చ శ్లేషచిత్రాభ్యాం కీదృశీ వాగ్విదగ్ధతా
అసౌచిత్యాత్తి మన్యోఽస్తి తిరస్కారః సచేతసామ్.

82. ప్రశ్నోత్తరనామ్నా [?]
క్రీడాగోష్ఠీ వినోదేషు తద్జ్ఞై రాకీర్ణ మన్త్రిణే
పరవ్యామోహనే చాపి సోపయోగాః ప్రహేళికాః.

అనుప్రాసప్రాముఖ్య 83. లవణేన వినా భోజ్యం త్యాగేన రహితం ధనమ్
ము. అనుప్రాసవిహీనం తు కావ్యం కోవాఽభిన[న్దతి].

అక్లిష్టయమకము. 84. న తథా వల్లభా శ్లేషో న పీయూషరసప్లుతి
యథా భవతి మోదార్థ మక్లిష్టయమకం వచః.

85. గూఢాగూఢచతుర్థాది వా [క్యం కన్దర్]పశాన్తయే
యదివా వల్లభా కేళీగోష్ఠీ భ్రమరసావహమ్.

86. యథామతి యథాశక్తి యథౌచిత్యం యథారుచి
కవేః కావ్యస్య చైతాసాం ప్రయోగ ఉపపద్యతే.

బాణునకు గద్యరచ 87. యాదృ గ్గద్యవిధౌ బాణః పద్యబన్ధే న తాదృశః
నమునం దున్ననే ప్రతిమార్గ మిమా[న్ భేదః స]చిత్రాహి సరస్వతీ.
ర్పు పద్యరచనమున
లేదు.

సంస్కృతప్రాకృతాది 88. సంస్కృతేనైవ కోఽప్యర్థః ప్రాకృతేనైవ చాపరః
భాషావిచారము. శక్యో [రచయితుం] ద్వాభ్యాం కశ్చిత్తు పథిభిస్త్రిభిః.

89. సంస్కృతేనైవ కేఽప్యాహుః ప్రాకృతేనైవ చాపరే
సాధారణాదిభిః కేచిత్ కేచన మ్లేచ్ఛభాషయా.

90. న మ్లేచ్ఛితవ్యం యజ్ఞాదౌ స్త్రీషు నా ప్రాకృతం వదేత్
సఙ్కీర్ణం నా**తేషు నా ప్రబుద్ధేషు సంస్కృతమ్.

91. వదన్తి సంస్కృతం దేవాః ప్రాకృతం కిన్నరాదయః
పైశాచాద్యం పిశాచాద్యాః మాగధం హీనజాతయః.

ఆఢ్యరాజ, శ్రీసాహ 92. కేఽభూ[వన్నాఢ్య]రాజస్య కాలే ప్రాకృతవేదినః
సాంకప్రభువులకా కాలే శ్రీసాహసాఙ్కస్య కే న సంస్కృతభాషిణః.
లమునందలిభాష.

93. నాత్యన్తం సంస్కృతేనైవ నాత్యన్తం దేశభాషయా
కథాగోష్ఠీషు కథయన్ లోకే బహుమతో భవేత్.

94. శృణ్వన్తి లటహం లాటాః ప్రాకృతం సంస్కృతద్విషః
అపభ్రంశేన తుష్యన్తి స్వేన***గూర్జరాః.

95. బ్రహ్మన్ విజ్ఞాపయామి త్వాం స్వాధికారజిహాసయా
గౌడః పఠతు వా గాథాం***స్తు సరస్వతీ.

96. విభానైనం ప్రయత్నేన శబ్దాలఙ్కారజాతయః
యథాయోగోపయోగాయ [విజ్ఞేయా] కవిపుఙ్గవైః.

మంచిపుష్పములనంచి మాలనుగూర్చు మాలాకారుని వలెఁ గవికావ్యశోభాస్పదము లగువిషయము లనుగ్రహించికావ్య నిర్మాణముం జేయఁదగును.

97. ఏత ద్గ్రాహ్యసురభికుసుమం మాల్య మే తన్ని ధేయమ్
ధత్తే శోభా మిద మిహ పున ర్నై***తి సమ్యక్.
మాలాకారో రచయతి యథాసాధువిజ్ఞాయ మాలామ్
యోజ్యం కావ్యేఽప్యవహితధియా త***భిధానమ్.

ఇతి శ్రీప్రకాశవర్షకృతౌ రసార్ణవాలఙ్కారే
శబ్దాలఙ్కారప్రకాశం నామ
తృతీయః పరిచ్ఛేదః.